జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం, 28 జూన్ 2025 | సంపుటి: 18 | సంచిక: 112 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆషాఢ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:55 AM , సూర్యాస్తమయం : 06:50 PM. దిన ఆనందాది యోగము : మిత్ర యోగము, ఫలితము: మిత్రుల వలన లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## 2029 పోలీస్ క్రీడల ఆతిథ్య దేశంగా భారత్

- అహ్మదాబాద్ వేదికగా క్రీడా పోటీల నిర్వహణ
- వివరాలు వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ,జూన్27(ప్రజాజ్యోతి): ప్రపంచ పోలీసు క్రీడల ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైంది. ప్రతిష్టాత్మకమైన 2029 ప్రపంచ పోలీస్, అగ్నిమాపక క్రీడలకు

మిగతా1 2లో..

## పివి సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

**జయంతి సందర్భంగా స్మరించుకున్న సిఎం రేవంత్**

హైదరాబాద్,జూన్27(ప్రజాజ్యోతి): మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను

మిగతా 2లో..



# లక్షలాది మంది చిన్నారులు ప్రాణాలకు ముప్పు

**ప్రపంచ ఆరోగ్య నిధుల కోతతో ప్రమాదం అమెరికా ప్రభుత్వానికి బిల్ గేట్స్ హెచ్చరిక!**

న్యూఢిల్లీ,జూన్27(ప్రజాజ్యోతి): మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, ప్రపంచ కుబేరుల్లో ఒకరైన బిల్ గేట్స్ అమెరికా ప్రభుత్వాన్ని ఉద్దేశించి తీవ్రమైన హెచ్చరికలు చేశారు. ప్రపంచ ఆరోగ్య కార్యక్రమాలకు అమెరికా ప్రభుత్వం నిధులలో కోత విధించడంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వల్ల భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన 25 ఏళ్ల ప్రపంచ ఆరోగ్య రంగ అనుభవంతో ఈ వాస్తవాలను వివరిస్తున్నానని స్పష్టం చేశారు. ప్రపంచ ఆరోగ్య కార్యక్రమాలకు అమెరికా సహాయాన్ని తగ్గించడం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రఖ్యాత వైద్య పత్రిక 'లాన్సెట్' ప్రచురించిన ఒక అధ్యయనాన్ని బిల్ గేట్స్ ఉటంకించారు. ఈ నిధుల కోత ఇలాగే కొనసాగితే, 2040 నాటికి అదనంగా 80 లక్షల మంది చిన్నారులు

మిగతా 2 లో..

# ఆలస్యం రాజ్యాంగ ఉల్లంఘనే

- ఎన్నికలు ఎందుకు నిర్వహించట్లేదు?
- పురపాలక ఎన్నికలపై హైకోర్టు ఆగ్రహం
- తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జరీ
- విచారణ వచ్చే నెల 11కి వాయిదా



హైదరాబాద్,జూన్27(ప్రజాజ్యోతి): పురపాలక ఎన్నికలపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. నిర్మల్ పురపాలక సంఘం పాలకవర్గానికి గడువు ముగిసినప్పటికీ ఎన్నిక నిర్వహించలేదని ఎస్.రాజేందర్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బి.విజయ్‌సేన్ రెడ్డి విచారణ చేపట్టారు.మార్చి 25వ తేదీతో నిర్మల్ పురపాలక సంఘం గడువు ముగిసిందని, అయినా ఎన్నికలు నిర్వహించలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది నరేష్ రెడ్డి వాదించారు. పురపాలకానికి గడువు ముగిసే సమయానికి ఆర్నెల్ల ముందే ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాల్సి ఉన్నా ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం మాత్రం ఎలాంటి చర్యలు

మిగతా 2 లో..

## భూ కేటాయింపు రద్దు

**తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు ఐఏఎంసీకు కేటాయించిన భూమి జీవో రద్దు**

హైదరాబాద్,జూన్27(ప్రజాజ్యోతి): తెలంగాణ హైకోర్టు ంచలన నిర్ణయం ప్రకటించింది. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్ ఐఏఎంసీకు చేసిన భూ కేటాయింపులను హైకోర్టు రద్దు చేసింది. ఐఏఎంసీ భూకేటాయింపుతో పాటు, ప్రస్తుత భవనం నిర్వహణ కోసం జారీ చేసిన జీఓలను కూడా హైకోర్టు కొట్టేసింది. హైదరాబాద్ రాయదుర్గంలోని సర్వే నెంబరు 83/1లో 3.5 ఎకరాలకు పైగా భూమిని కేటాయిస్తూ జారీ చేసిన జీఓను హైకోర్టు కొట్టేసింది. ఐఏఎంసీకి భూమిని కేటాయించడాన్ని సవాల్ చేస్తూ రెండు వేర్వేరు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. న్యాయవాది కె.రఘునాథ్‌రావు, వెంకటరామ్‌రెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యాలపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ కె.సుజనలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ పిటిషన్లపై జనవరిలో వాదనలు ముగిశాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ సంస్థకు భూకేయింపు చేశారని న్యాయవాది రఘునాథ్ రావు కోర్టుకు

మిగతా 2 లో..

## ఫోన్ ట్యాపింగ్‌లో డైలీ సీరియల్

**అనవసర నేతలను విచారిస్తున్న సిట్**

- ఫిర్యాదు చేసిన తనను మాత్రం దూరం పెట్టారు
- దుబ్బాక నుంచే ట్యాప్ అయినట్లు పలుమార్లు ఫిర్యాదు
- బీజేపీ ఎంపీ రఘునందన్ రావు వెల్లడి



హైదరాబాద్,జూన్27(ప్రజాజ్యోతి): దుబ్బాక ఉప ఎన్నికలతోనే ఫోన్ ట్యాపింగ్ ప్రారంభమైందని.. మొట్ట మొదటిసారిగా తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని డీజీపీకి అనేక సార్లు ఫిర్యాదు చేశానని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధంలేని కాంగ్రెస్ నాయకులను సిట్ పిలుస్తోందని.. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ అయ్యింది తనదన్నారు.

మిగతా 2 లో..

## తెలంగాణ ఈఏపీసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

- నేటినుండి జులై 7 వరకు స్లాట్ బుకింగ్‌కు అవకాశం
- జులై 18 నాటికి తొలి దశ సీట్ల కేటాయింపు పూర్తి
- జులై 25 నుంచి రెండో విడత కౌన్సెలింగ్ మొదలు



హైదరాబాద్,జూన్27(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోరుకుంటున్న విద్యార్థుల కోసం ఒక ముఖ్యమైన ప్రకటన వెలువడింది. తెలంగాణ ఈఏపీసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల

మిగతా 2 లో..



## జీవితకాలం ముగిసిన వాహనాలకు షాక్

న్యూఢిల్లీ,జూన్27(ప్రజాజ్యోతి): జీవితకాలం ముగిసిన వాహనాలకు ఢిల్లీ ప్రభుత్వం షాక్ ఇవ్వనుంది. ఆ వాహనాలకు జూలై 1, 2025 నుండి ఆయిల్ పంపుల వద్ద ఇంధనాన్ని నిషేధించేందుకు ఢిల్లీ ప్రభుత్వం రెడీ అయ్యింది. అలాంటి వాహనాలకు ఇంధనాన్ని నింపకుండా ఉండేందుకు.. ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఆ÷ఎఆఅ) ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరా సిస్టమ్‌ల సహాయంతో

మిగతా 2 లో..

## ఏనుగుల బీభత్సం

**జగన్నాథ రథయాత్రలో అపశ్రుతి స్వల్ప తొపులాట.. ఒకరికి గాయాలు**

న్యూఢిల్లీ,జూన్27(ప్రజాజ్యోతి): దేశ వ్యాప్తంగా జగన్నాథుడి రథయాత్రకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గుజరాత్ లోని అహ్మదాబాద్‌లో 148వ జగన్నాథ రథయాత్ర వేడుకలు మొదలయ్యాయి. కానీ జగన్నాథుడి రథయాత్రలో అపశృతి చోటుచేసుకుంది. డ్రమ్స్, వాయిద్యాల

మిగతా 12 లో..

## అభివృద్ధికి కేంద్రమంత్రి సహకారం అందించాలి

- ప్రజాప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందని వెల్లడి
- ఒకేరోజు కార్యక్రమంలో నలుగురు మంత్రుల హాజరు
- హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం



హుస్నాబాద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని.. ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. అక్కన్నపేట నుంచి జనగాం వరకు నాలుగు లైన్‌ల రోడ్డు త్వరలోనే వస్తుందని మంత్రి పొన్నం అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హుస్నాబాద్ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఎల్లమ్మ చెరువు అభివృద్ధి , ఇంజనీరింగ్ కాలేజ్, టూరిజ్ ప్రాజెక్ట్‌లు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు.

12 లో

## సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకం

- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఈ దుస్థితి
- 142 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు
- వీరి సమస్యలపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



హైదరాబాద్,జూన్27(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ప్రతిపాదిత ప్రాజెక్టుల నిర్మాణ పనులు ముందుకు పోక, ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ లేక, కొత్త ప్రాజెక్టుల ఆలోచన రాక తెలంగాణ సాగునీటి రంగం సంక్షోభంలోకి వెళు న్నది అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ నీటి రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చి, సాగును బాగు చేసిన ఘనత కేసీఆర్‌ది అయితే, ప్రాజెక్టులను పడావు పెట్టి, నిర్వహణ గాలికి వదిలి ఏపీకి నీళ్లు వదులుతున్న ఘనత రేవంత్ రెడ్డిది అని ధ్వజమెత్తారు. బనకచర్లపై పీపీటీ పేరుతో

మిగతా 2 లో..

## మంజీరా డ్యామ్‌కు పగుళ్లు..!

**వాస్తవం లేదని స్పష్టం చేసిన ఇరిగేషన్ శాఖ బ్యారేజీని పరిశీలించిన ముఖ్య కార్యదర్శి చిన్నపాటి మరమ్మతులేనని వివరణ**

హైదరాబాద్,జూన్27(ప్రజాజ్యోతి): మంజీరా డ్యామ్‌కు పగుళ్లు వచ్చాయంటూ కొద్ది రోజులుగా జరుగుతోన్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా స్పష్టం చేశారు. ఈ వార్తలు పూర్తిగా నిరాధారమైనవని,

మిగతా 12 లో..

## అన్నపూర్ణ పేరు మార్చడం దుర్మార్గం



హైదరాబాద్,జూన్27(ప్రజాజ్యోతి): రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో అన్నపూర్ణ క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ' ఎక్స్' వేదికగా ఫైర్ అయ్యారు. తెలంగాణలో మార్పు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ 18 నెలల్లో కేవలం పేర్లను మాత్రమే మార్చిందని ఎద్దేవా చేశారు. విశ్వవిద్యాలయాలు, ఆసుపత్రులు, అవార్డుల పేర్లు, నీటిపారుదల ప్రాజెక్టులు, ఫ్లై ఓవర్ల పేర్లు, గృహ నిర్మాణ పథకం, వ్యవసాయ రుణ ప్రోత్సాహకాలు, హరితహారం, అధికారిక నివాసం, తెలంగాణ తల్లి విగ్రహాలను మార్చారని మండిపడ్డారు. ప్రస్తుతం కాంగ్రెస్ నేతలు సిగ్గు లేకుండా దేవతామూర్తి అయిన అన్నపూర్ణ పేరును తొలగించి ఇందిరా క్యాంటీన్ అని పేరు మార్చడం హిందూ విశ్వాసాలను అవమానించడమే అని బండి సంజయ్ పేర్కొన్నారు.

# సంపాదకీయం

## ప్రజల ఎజెండాను విస్మరిస్తున్న పాలకులు!

ప్రజల ఆకాంక్షలకోసం పోరాడుతాం...ప్రజల సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేస్తామని ఏర్పడ్డ ప్రాంతీయ పార్టీలు లక్ష్యాలను విస్మరించాయి. అధికారం రాకముందు ఒకలా, వచ్చిన తరవాత మరోలా వ్యవహరించి ప్రజలకు గుదిబండగా మారాయి. అధికారాన్ని కుటుంబ వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీతంగా అవినీతికి పాల్పడ్డాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్ వైపో, బీజేపీ వైపో మళ్లుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల అవినీతి వ్యవహారాలే అని చెప్పు కోవాల్సిందే. ఈ క్రమంలో బిజెపి తన విధానాలు మార్చుకుంటే తప్ప మరింతగా నిలబడలేదు. ప్రజల్లో ఆందరణ పొందలేదు. ఉమ్మడి ఎపిలో బిఆర్ఎస్, వైకాపాలు ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపాయి. కానీ అప్పులు చేసి రాష్ట్రాలను కుప్ప చేసి వెళ్లాయి. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ కూడా అప్పులపైనే కాలం వెళ్లదీస్తోంది. అప్పులు చేయకుండా ముందుకు అడుగు వేయలేని దుస్థితిలో రాష్ట్రాలు ఉన్నాయి. ఉచిత పథకాలు, పందేరాలతో రోజురోజుకు ఆర్థిక వ్యవస్థ క్షీణిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఇదే పాలనగా, ఇదే అభివృద్ధిగా చూపుతున్నారు. మోడీ అవినీతి పాలన అంటూ బిజెపి ప్రచారం చేసుకుంటున్నా...ప్రజలకు ఒనగూరుతున్న ప్రయోజనాలు కానరావడం లేదు. నిత్యావసర ధరలు, నిరుద్యోగంపై చర్చించే దమ్ము లేదు. ఎన్‌డిఎ భాగస్వామ్య పార్టీలు ఇప్పుడు బలపడ్డా వారు కూడా మోడీ భజనలో తరించిపోతున్నారు. చంద్రబాబు, నితీశ్ కుమార్ ఈ కోవలోకి చెందినవారుగా చూడాలి. ఇకపోతే మోడీ తీసుకున్న కాంగ్రెస్ ముక్త భారత్ నినాదాం పేలవంగా మారింది. ప్రజలు మోడీ పిలుపునకు పెద్దగా స్పందించడం లేదు. ఎమర్జెన్సీ గురించి ఇంకా మాట్లాడాల్సిన అవసరం లేదు. అయితే ఆనాటి చీకటి రోజులు అంటూ ఉపన్యాసాలు గుప్పిస్తున్నారు. అందుకే మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ వైపు కొందరు మొగ్గు చూపారు. దీంతో ఆ పార్టీ బలమైన విపక్షంగా ఎదగింది. పథకాలు, ప్రజల ప్రయోజనాలు పట్టించుకుంటే కాంగ్రెస్ ఎదిగే అవకాశం లేకుండా పోయేది. కేవలం మోడీ హామీలు నినాదాలుగా మారుతున్నాయి. విధానాలు అటకెక్కుతున్నాయి. బిజెపి కన్నా కాంగ్రెస్ మేలన్న వాదన మెల్లగా బలోపేతం కావడానికి పరిస్తితులే కారణమని గుర్తించాలి. ఎన్‌డిఎ మిత్రపక్షాల అండతో మోడీ గద్దెనెక్కారు. అయినా మోడీ తన విధానాలు మార్చుకోవడం లేదు. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలు తేడా వస్తే మోడీని గద్దె దింపడానికి వెనకాడరని గుర్తించాలి. చంద్రబాబు గతంలో అలిగి కాంగ్రెస్ జెండా పట్టుకున్నారు. ఇలాంటి ఉదాహరణలు చాలా ఉన్నాయి. అందువల్ల మోడీ క్షేత్రస్థాయి సమస్యలపై దృష్టి సారించాలి. ఉదాహరణకు హైదరాబాద్ మెట్రో విస్తరణ, కంటోన్మెంట్‌లో రోడ్ల విస్తరణ వంటి విషయాల్లో ప్రజల అవసరాలను చూడాలి. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని ప్రజల సమస్యలను విస్మరిస్తే బిజెపికి కీడు జరగగలదు. స్థాని క బిజెపి నేతలు కూడా అభివృద్ధికి సంబంధించి పనుల విషయంలో కీలకంగా ఉండాలి. కేవలం డబుల్ ఇంజిన్ సర్కారే శరణ్యమని కబుర్లు చెప్పడం మానుకోవాలి. మరోవైపు ప్రాంతీయ పార్టీలకు దర్యాప్తు సంస్థల పనితీరు దేశంలో జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. కేజ్రీవాల్ తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్న వేళ గుజరాత్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ఓ స్థానం గెలవడం ఆశ్చర్యం కలిగించక మానదు. ప్రస్తు పరిస్థితుల్లో ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం. లేదా ప్రాంతీయ పార్టీలన్నీ కాంగ్రెస్ గొడుగు కిందకు చేరి బలంగా మారుతాయి. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్ లో టిడిపి, జనసేన కారణంగగా బిజెపి నిలదొక్కుకో గలిగింది. సొంతంగా ఇప్పుడు పోటీ చేసినా ఆ పార్టీకి ఒక్కసీటు కూడా రాదు. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. నిజానికి కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారే మోనని ఒకరకంగా అనిపిస్తోంది. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్‌ను దెబ్బతీసారు. ఈ క్రమంలో ప్రజలకు మేలు చేసే విధంగా పాలనా తీరు మారాల్సి ఉంది. ప్రంతీయ పార్టీలకయినా, కాంగ్రెస్, బిజెపిలకయినా ఇదే వర్తిస్తుంది. ఇది గమనించని రోజు ఏ పార్టీ అయినా ప్రజాగ్రహానికి గురికాక తప్పదు.

# ఆలస్యం రాజ్యాంగ ఉల్లంఘనే

మొదటిపేజీ తరువాయి..

చేపట్టలేదన్నారు. ఇది రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందని నరేష్ రెడ్డి వాదించారు.సంబంధిత అధికారుల నుంచి తగిన వివరాలు తీసుకుంటామని ప్రభుత్వం తరపు న్యాయవాది, రాష్ట్ర ఎన్నికల సంఘం తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. సకాలంలో ఎన్నికలు ఎందుకు నిర్వహించడం లేదో కారణం తెలపాలన్న హైకోర్టు ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జులై 11వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు తెలంగాణ హైకోర్టులో స్థానిక సంస్థల ఎన్నికలపై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన తుది తీర్పును ఈ నెల 25న న్యాయస్థానం వెలువరించింది. గ్రామ పంచాయతీ ఎన్నికలను 3 నెలల్లో నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. వీలైనంత త్వరగా 30 రోజుల్లో వార్డుల విభజన పూర్తిచేసి, ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘానికి సూచించిన విషయం తెలిసిందే.

## తెలంగాణ ఈఏపీసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి..

చేసింది. ఈ సంవత్సరం ప్రవేశ ప్రక్రియను మూడు విడతలుగా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మొదటి విడత కౌన్సెలింగ్‌లో భాగంగా, స్లాట్ బుకింగ్ ప్రక్రియ శనివారం (జూన్ 28) ప్రారంభమై జులై 7వ తేదీ వరకు కొనసాగుతుంది. విద్యార్థులు తమకు అనువైన స్లాట్‌ను బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆ తరువాత, జులై 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. విద్యార్థులు ఎంచుకున్న ఆప్షన్ల ఆధారంగా, జులై 14, 15 తేదీల్లో మాక్ సీట్ల కేటాయింపు ఉంటుంది. జులై 18వ తేదీలోపు మొదటి విడత సీట్లను కేటాయించి ప్రవేశ ప్రక్రియను పూర్తి చేస్తారు. మొదటి విడత కౌన్సెలింగ్ ముగిసిన తర్వాత, రెండవ విడత ప్రక్రియను జులై 25 నుంచి ప్రారంభించనున్నారు. రెండవ విడతలో భాగంగా జులై 26న ధృవపత్రాల పరిశీలన ఉంటుంది. అదేవిధంగా, జులై 26, 27 తేదీల్లో వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునేందుకు విద్యార్థులకు అవకాశం ఇస్తారు. ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, జులై 30వ తేదీలోపు రెండవ విడత సీట్ల కేటాయింపును పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. విద్యార్థులు ఈ తేదీలను జాగ్రత్తగా గమనించి, నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకం



మొదటిపేజీ తరువాయి..

సీఎం రేవంత్ రెడ్డి కాలయాపన చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. డైవర్షన్ కోసమే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు సీఎం రేవంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారని మండిపడ్డారు. 2016 ఎజెండా మినిట్స్‌పై రేవంత్ రెడ్డితో చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. ఇరు రాష్ట్రా కూర్చుని ప్రణాళికలు సిద్ధం చేసుకుందామని మాత్రమే కేసీఆర్ అన్నారని.. తెలంగాణకు ఆమోదయోగ్యం లేకుంటే ఒప్పుకునేది లేదని 2016 మీటింగ్‌లో ఆయన చెప్పారని గుర్తుచేశారు. బనకచర్లపై కేంద్ర జలశక్తి మీటింగ్‌లో ప్రభుత్వం తెలంగాణ వాదనను గట్టిగా వినిపించాలని డిమాండ్ చేశారు. విషయం లేకనే.. సీఎం రేవంత్ రెడ్డి బూతులు ఎత్తుకున్నారని వ్యాఖ్యలు చేశారు. బేసిన్‌కు బాసిన్‌కు తేడా తెలియని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఒత్తిడితోనే ఎంపీల మీటింగ్ ఏర్పాటు చేశారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బనకచర్ల కార్పోరేషన్ ఏర్పడలేదని, టెండర్లు పిలవలేదని చెప్పుకొచ్చారు.చేతులు కాలినాక.. ఆకులు పట్టుకున్న చందంగా బీజేపీ తీరుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు నష్టం జరగకముందే బనకచర్లను ఆపేలా.. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బనకచర్లపై రైతులతో కలిసి సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.
మంజీర డ్యాం ఆప్రాన్ వరద దాటికి కొట్టుకుపోగా, పియ్యర్స్‌లో పగులు వచ్చాయి. పాలన వైఫల్యం, కాంగ్రెస్ చేతగాని తనం వల్లే ఇన్ని ప్రమాదాలు జరిగాయి. ఇవేవి ఎన్డీఎస్ఏకు కనిపించవు, వినిపించవు. మేడిగడ్డ కుంగిన వెంటనే ఎన్డీఎస్ఏకు లేఖ రాసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న ప్రాజెక్టుల ప్రమాదాలు ఎందుకు కనిపించడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. మేడిగడ్డలో 85 పియ్యర్స్ ఉంటే అందులో ఒక పియ్యర్ కుంగిపోతే మొత్తం ప్రాజెక్టే కుప్ప కూలిందని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి, ఏడాదిన్నరలో జరిగిన ఘటనలకు ఎవరు బాధ్యులు.. కాళేశ్వరంపై ఏడుస్తూ కాలం వెల్లదీయడం తప్ప, ఏడాదిన్నరగా మీరు చేసిందేం ఉంది రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు.
ఒక చెరువు తవ్వింది లేదు, ఒక్క చెక్ డ్యాం కట్టింది లేదు, ఒక్క ఎకరాలకు కొత్తగా నీరు ఇచ్చింది లేదు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే కొత్తగా ఆరు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందిస్తామని చెప్పి, ఆరు వేల ఎకరాలకు కూడా ఇవ్వలేదు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో సాధించిన తెలంగాణలో మళ్లా నీళ్ల కోసం, నిధుల కోసం, నియామకాల కోసం కొట్లాడాల్సిన పరిస్థితి తెచ్చావు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి! ఇప్పటికైనా కళ్లు తెరువు. తెలంగాణకు ప్రాణాధారం అయిన సాగునీటి రంగాన్ని నీ రాజకీయ అజెండాలకు బలి చేయకు. మేడిగడ్డపై దుష్ప్రచారం ఆపేసి, ఇకనైనా ప్రాజెక్టుల నిర్వహణపై దృష్టి పెట్టు. తెలంగాణ ప్రజలు నీ రోత మాటలతో పాటు, నీ చేతగాని తనాన్ని గమనిస్తున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.
ఆటో కార్మికుల కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. పటాన్‌చెరువు ఆటో డ్రైవర్ల సంఘం ప్రతినిధులు శుక్రవారం హరీష్‌రావును కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ జీవితాలు దయనీయంగా మారాయని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి తమను మోసం చేశారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ముందుండి పోరాడాలని వారు కోరారు. సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల వ్యవధిలో 142 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. అవి ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలేనని మండపడ్డారు. ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12,000 భృతి ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని, ఇప్పుడు ఆటో కార్మికుల గురించి ఒక్క మాట కూడా మాట్లాడటం లేదని విమర్శించారు.ఆటో కార్మికులు తమ ఆటోలు నడవక, బ్యాంకుల కిస్తీలు చెల్లించలేక ఆర్థికంగా కుదేలవుతున్నారని హరీష్‌రావు అన్నారు.
అయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆటో కార్మికులు తమ కుటుంబాల పోషణ భారంగా మారి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ వేదికగా కూడా ఆటో కార్మికుల పక్షాన బీఆర్ఎస్ మాట్లాడిందని గుర్తుచేశారు. కార్మికుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, ఆటో కార్మికులకు కేసీఆర్ అండగా ఉంటారని హరీష్‌రావు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేసి, ఆటో కార్మికులకు భద్రత కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల ఆర్థిక సాయం చేయాలని సూచించారు.అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏడాది రూ.12 వేల చొప్పున రెండేళ్లుగా ఒక్కో ఆటో కార్మికుడికి బాకీపడిన రూ.24 వేలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## పివి సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్మరించుకున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంలోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పీవీ నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నాడు పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారని, నవోదయ విద్యాలయాలు పీవీ హయాంలోనే ఏర్పాటు చేశారని గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ÷ఖవీ స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు, ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించిందని వ్యాఖ్యానించారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## 2029 పోలీస్ క్రీడల ఆతిథ్య దేశంగా భారత్

మొదటిపేజీ తరువాయి..

అహ్మదాబాద్ వేదిక కానుంది. ఈ క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైనట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా ఈ క్రీడలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ అవకాశం దక్కడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. 'పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకొంది. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది. 1985 నుంచి రెండేళ్లకు ఒకసారి ప్రపంచ పోలీసు, అగ్నిమాపక కీడ్రలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 20 సార్లు ఈ పోటీలు జరిగాయి. అమెరికా 8, కెనడా 5, యూరప్ 4, బ్రిటన్ 2, చైనా ఒకసారి ఈ క్రీడలు నిర్వహించాయి. 2007 నుంచి 2023 వరకు భారత పోలీసు సిబ్బంది 1400 పతకాలు గెలుచుకున్నారు' అని అమిత్ షా వివరించారు. ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికవడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా వివరాలు వెల్లడించారు. ప్రతి భారత పౌరుడికి ఇది గొప్ప గర్వకారణమని అమిత్ షా పేర్కొన్నారు. పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకుందని అమిత్ షా తెలిపారు. 2023 కెనడాలో జరిగిన 20 పోలీసు క్రీడల్లో 343 పథకాలను 133 మంది పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు. వీటిలో 224 బంగారు, 82 వెండి, 37 కాంస్య పథకాలు ఉన్నాయి. 2007 నుంచి 2023 వరకు 1400 పథకాలను భారత పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు.

## భూ కేటాయింపు రద్దు

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. ఐటీ కారిడార్‌లో రూ.350 కోట్ల విలువ చేసే భూమిని సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా కేటాయించారని వాదించారు. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే పలు అంతర్జాతీయ సంస్థల మధ్య వివాదాల పరిష్కారానికి దోహదపడుతుందని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. వివాదాలు కేవలం న్యాయస్థానాల్లో నే కాకుండా.. బయట కూడా పరిష్కరించుకోవచ్చని న్యాయస్థానాలే చెబుతున్నా యన్నారు. ఐఏఎంసీ వల్ల వివాదాలు పరిష్కారమైతే కోర్టులపై కూడా భారం తగ్గుతుందన్నారు. ఇరువైపులా వాదనలు ముగియడంతో జనవరిలో తీర్పును రిజర్వు చేసిన హైకోర్టు శుక్రవారం వెలువరించింది. ఈ పిటిషన్లపై జనవరిలోనే వాదనలు ముగిశాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ సంస్థకు భూకేయింపు చేశారని న్యాయవాది రఘునాథ్ రావు కోర్టుకు తెలిపారు. ఐటీ కారిడార్‌లో రూ.350 కోట్ల విలువ చేసే భూమిని సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా కేటాయించారని వాదించారు. ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే పలు అంతర్జాతీయ సంస్థల మధ్య వివాదాల పరిష్కారానికి దోహదపడుతుందని అడ్వకేట్ జనరల్ కోర్టుకు వివరించారు. ఇలాంటి వివాదాలు కేవలం న్యాయస్థానాల్లోనే కాకుండా బయట కూడా చేసుకోవచ్చని న్యాయస్థానాలే చెబుతున్నాయని ఐఏఎంసీ వల్ల వివాదాలు పరిష్కారమైతే కోర్టులపై కూడా భారం తగ్గుతుందన్నారు. ఇరువైపుల వాదనలు ముగియడంతో జనవరిలో తీర్పును

## ఫోన్ ట్యాపింగ్‌లో డైలీ సీరియల్

మొదటిపేజీ తరువాయి..

మమ్మల్ని అడిగితే అన్ని వివరాలు ఇచ్చే వాళ్ళమన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో గాడిదగుడ్డు తప్ప చర్యలు ఉండవని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ మూలాఖత్ అయ్యాయని విమర్శించారు. ఫిర్యాదు చేసిన తమను సిట్ ఎందుకు పిలవడం లేదని ప్రశ్నించారు. రోజుకు ఒక్కరిని మాత్రమే విచారణ చేయడానికి ఇదేమైనా డైలీ సీరియలా అని ప్రశ్నించారు. ఆధారాలు ఇచ్చే వాళ్లను పక్కన పెట్టి డైలీ సీరియల్ నడుపుతున్నారని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రచార ఆర్భాటాలు తప్ప మరొక్కటి లేదని దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. బెదిరింపు కాల్స్‌పై విచారణ జరుగుతుందని పోలీస్ ఉన్నతాధికారులు చెప్పారని తెలిపారు. నియోజకవర్గానికి వెళ్లినప్పుడు సమాచారం ఇస్తే ఎస్కార్ట్, ముగ్గురు సిబ్బందిని ఇస్తామన్నారన్నారు. కాంగ్రెస్ 18 మాసాల పాలనపై సమీక్షించు కోకుండా రోజుకొక కొత్త కథతో ముందుకు వస్తోందని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ మేయర్ ఐదు రూపాయల భోజనం పేరు మారుస్తున్నట్లు ప్రకటించారని.. అన్నపూర్ణ క్యాంటీన్ పేర్లను ఇందిరమ్మ పేరు పెట్టడం దౌర్భాగ్యమన్నారు. ఇందిరమ్మ పేరు చెబితే ఎమ్జ్గ÷న్సీ గుర్తుకు వస్తుందనే ఇంగిత జ్ఞానం లేకుండా ఇందిరమ్మ పేరు పెడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. మేయర్ దృష్టి పెట్టాల్సింది కుక్కల బెడద, సమస్యలపైన కానీ పేర్ల మార్పు మీద కాదు అంటూ హితవుపలికారు. పథకాల పేర్లు మార్చడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ కార్యకర్తలకు తప్పితే ఇళ్ళు లేని వాళ్లకు ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యే, ఎంపీలకు సవాల్ విసురుతున్న.. ఇళ్లులేని వాళ్లకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చారని నిరూపించాలన్నారు. రేవంత్ రెడ్డి నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామానికైనా వెళ్లి పరిశీలించాలన్నారు. 'కవిత ఎవ్వరూ.. కవిత బీసీనా. అధికారంలో ఉన్న పదేళ్లు ఎందుకు బీసీలు గుర్తుకురాలేదు. బీసీలకు అధ్యక్ష పదవి, ఎల్పీనేత పదవులు ఇవ్వకుండా బీసీ ఉద్యమం చేస్తామంటే ఎట్లా? మతపరమైన రిజర్వేషన్లు తొలగిస్తే.. రాజ్యాంగ సవరణ చేస్తాం' అని ఎంపీ రఘునందన్ రావు వెల్లడించారు.



## జీవితకాలం ముగిసిన వాహనాలకు షాక్

మొదటిపేజీ తరువాయి..


ఇంధన స్టేషన్‌లకు వచ్చే వాహనాలను పర్యవేక్షిస్తుంది. కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ ఆదేశం ప్రకారం, అన్ని జీవితకాలం ముగిసిన వాహనాలను వాటి రిజిస్ట్రేషన్ తో సంబంధం లేకుండా ఢిల్లీలో ఇంధనం నింపడంపై నిషేధం విధించనున్నారు. కాగా, నిబంధనల ప్రకారం, వాహన యజమానులు మొదటిసారి అఫిడవిట్ సమర్పించిన తర్వాత వారి కార్లను తీసుకెళ్లడానికి అనుమతించబడతారు. కానీ రెండవసారి.. అలాంటి వాహనాలను వెంటనే జప్తు చేస్తారు. ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో జీవితకాలం ముగిసిన వాహనాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. నివేదికల ప్రకారం, ఢిల్లీలో జీవితకాలం ముగిసిన బైకుల సంఖ్య 62 లక్షలు ఉండగా.. నాలుగు టైర్ల వాహనాల సంఖ్య 41 లక్షలు. ఇక, ఎన్‌సీఆర్ (నేషనల్ క్యాపిటల్ రీజియన్)ను పరిగణనలోకి తీసుకుంటే.. హర్యానాలో సుమారు 27.5 లక్షల వాహనాలు, ఉత్తరప్రదేశ్‌లో 12.4 లక్షలు, రాజస్థాన్‌లో 6.1 లక్షల వాహనాలు జీవితకాలం ముగిసిపోయాయి. 2018లో, సుప్రీంకోర్టు ఢిల్లీలో 10 సంవత్సరాల కంటే పాత డీజిల్ వాహనాలను, 15 సంవత్సరాల కంటే పాత పెట్రోల్ వాహనాలను నిషేధించింది.



## లక్షలాది మంది చిన్నారులు ప్రాణాలకు ముప్పు

మొదటిపేజీ తరువాయి..

ఐదేళ్లలోపే మరణించే ప్రమాదం ఉందని ఆ అధ్యయనం తేల్చిందని ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా తెలిపారు. "80 లక్షల సంఖ్య ఎంత పెద్దదో చెప్పాలంటే.. కాలిఫోర్నియా, టెక్సాస్, ఫ్లోరిడా, న్యూయార్క్, పెన్సిల్వేనియా, ఒహియో రాష్ట్రాల్లోని మొత్తం చిన్నారుల సంఖ్యతో ఇది సమానం" అని ఆయన పోల్చి చెప్పారు. ప్రపంచ ఆరోగ్య రంగంలో తాను గత 25 ఏళ్లుగా పనిచేస్తున్నానని, ఈ రంగంలో తనకు సాఫ్ట్‌వేర్ రంగంతో సమానమైన పరిజ్ఞానం ఉందని బిల్ గేట్స్ అన్నారు. "అమెరికా, ఇతర ప్రభుత్వాలు హఠాత్తుగా తమ సహాయ నిధులను నిలిపివేస్తే, మరింత మంది చిన్నారులు చనిపోతారనేది నాకు కచ్చితంగా తెలుసు. ప్రపంచ ఆరోగ్య సహాయం ఎన్నో ప్రాణాలను కాపాడుతుంది. ఎలాంటి ప్రణాళిక లేకుండా ఆ సహాయాన్ని ఉపసంహరించుకుంటే, ప్రాణనష్టం జరిగి తీరుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. తన గేట్స్ ఫౌండేషన్ ద్వారా ప్రపంచస్థాయి శాస్త్రవేత్తలు, ప్రజారోగ్య నిపుణులతో కలిసి పనిచేసిన అనుభవాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు.నిధుల కోత ప్రభావం ఇప్పటికే క్షేత్రస్థాయిలో కనిపిస్తోందని బిల్ గేట్స్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల తాను నైజీరియా, ఇథియోపియా దేశాల్లో పర్యటించానని, అక్కడ క్షయ (టీబీ) వ్యాధి నిర్ధారణ పరీక్షలు, మలేరియా నివారణ కార్యక్రమాలు మందగించడాన్ని స్వయంగా చూశానని తెలిపారు. ప్రాణాలను కాపాడే మందుల పంపిణీలో కూడా జాప్యం జరుగుతోందని ఆయన వివరించారు.అయితే, పరిస్థితిని చక్కదిద్దడానికి ఇంకా సమయం మించిపోలేదని బిల్ గేట్స్ ఆశాభావం వ్యక్తం చేశారు. "దిద్దుబాటు చర్యలు చేపట్టేందుకు ఇంకా అవకాశం ఉంది" అని పేర్కొన్నారు. ఎయిడ్స్ నివారణ కోసం ఉద్దేశించిన పెప్‌ఫార్ , గ్లోబల్ ఫండ్ వంటి కీలకమైన కార్యక్రమాలకు నిధులను పునరుద్ధరించాలని ఆయన అమెరికా కాంగ్రెస్‌కు విజ్ఞప్తి చేశారు.



**PUBLIC NOTICE**

Under the instructions of my client Sri Nidadavolu Venkata Durgarao S/o Ramajogeswara Rao, Age: 56 Years, Occ: Business, R/o H.No. 12-1-27/1, Market Road, Bhadrachalam Town & Mandal, Bhadradri Kothagudem District-507111 it is informed to all the public that, My client lost his original Document i.e. AGPA vide Doc No. 13136/2003 SRO Uppal, R.R. District on 13-06-2025 at Bhadrachalam.
Thereby it is informed to the public at large that, any kind of transactions undertaken by anyone using the above document does not carry any rights not biding upon my client.
Dt. 27-06-2025

**M.V. Prasada Rao**
Adocate
Bhadrachalam-507111
**Cell No. 9550272897**




# ఘనంగా బొజ్జతారకం జయంతి

**వాంకిడి, జూన్ 27(ప్రజాజ్యోతి) :** వాంకిడి మండలం మలివిడత దళిత ఉద్యమ నాయకుడు రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు బొజ్జతారకం 86వ జయంతిని వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మలివిడత దళిత ఉద్యమాన్ని దళిత ఉద్యమాన్ని తన భుజస్కందాలపై వేసుకొని నడిపిన నీలి ఉద్యమ వీరుడు దళిత ఉద్యమకర్త బొజ్జ తారకమని భారతీయ బౌద్ధమహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కార్ అన్నారు.

అప్పటి ఉమ్మడి రాజకుమారి రాష్ట్రంలో దళిత సమస్యల కోసం అలుపెరగనిరుగని పోరాటం చేసిన పోరాటయోధుడని ఆయన పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లాలోని కొండికుప్ప గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన బొజ్జతారకం అంచలు అంచలుగా ఎదుగుతూ హైకోర్టు లాయర్‌గా, ఉమ్మడి రాష్ట్రంలో దళిత ఉద్యమ నాయకుడిగా, ఆర్‌పిఐ పార్టీ జాతీయ అధ్యక్షులుగా కొనసాగాలని ఆయన అన్నారు.

బొజ్జ తారకం ఒక రచయితగా ఉమ్మడి రాష్ట్రాలకు సుపరి చితుడని, రాష్ట్రంలో జరిగిన దళితుల ఊచకోత చుండూరు కారంచేడు ఘటనలో ముందుండి దళితులకు న్యాయం జరిగే విధంగా పోరాటం సాగించాలని ఈ రెండు ఘటనల ద్వారా ఎస్సీ ఎస్సీ అట్రాసిటీ యాక్ట్ ను కేంద్ర ప్రభుత్వం అమలుకు తీసుకొచ్చే విధంగా కృషి చేశారని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధమహా సభ, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజీ, కార్యదర్శి విజయ్, ఉపాధ్యక్షులు దుర్గం శ్యామ్ రావు (దొండుజి), ఎస్ఎస్సి ఇంచార్జ్ దుర్గం సందీప్, బౌద్ధ సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్, మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షులు దుర్గం ప్రశాంత్,అంబేద్కర్ సంఘం నాయకులు రోషన్, ప్రతాప్, దుర్గం దీపక్, దుర్గ మనోజ్, అన్నారావు, మారుతి, సురేందర్, రమేష్, మనోజ్, నూతన్, వివేక్, కమలాకర్, స్వాగత్, తదితరులు పాల్గొన్నారు.

# దీక్ష భూమి కొత్తపల్లి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలి



**జైనూర్ జూన్ 27 (ప్రజా జ్యోతి) :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనుర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో లంబాడ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు జాదవ్ గణపతి నాయక్ జిల్లా నాయకులు రాందాస్ మండల్ లంబాడి ఐక్యవేదిక అధ్యక్షుడు ధర్మేందర్ పవర్ పితా నాయక్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా, నార్నూర్ మండలంలో ఉన్న ఒక ప్రముఖ బంజారా పుణ్యక్షేత్రం. సంత్ సేవలాల్ మహారాజ్ భక్తులకు ఎంతో ముఖ్యమైన ప్రదేశం. ఇక్కడ సంత్ దీక్షగురు శ్రీ ప్రేమ్ సింగ్ మహారాజ్ జగత్ జనని జగదాంబ దేవి భక్తుడుగా పూజలందుకుంటున్నారు. ప్రతి సంవత్సరం ఇక్కడ బంజారా భక్తులు పెద్ద సంఖ్యలో గుమిగూడి, వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారు దీక్ష భూమి కొత్తపల్లి బంజారా గురువు శ్రీ రామారావు మహారాజ్ పేరు పై ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు కేటాయించాలని లంబాడీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు జాదవ్ గణపతి నాయక్ జిల్లా నాయకులు రామదాస్ జైనూర్ లంబాడీ ఐక్యవేదిక అధ్యక్షుడు ధర్మేందర్ పవార్ పితా నాయక్ డిమాండ్ చేశారు శుక్రవారం ఆయన జైనూర్ విలేకరులతో మాట్లాడారు దీక్ష భూమి కొత్తపల్లి అభివృద్ధికి ప్రభుత్వం 10 కోట్లు మంజూరు చేయాలన్నారు జాతీ కేంద్రంగాఆఆయ బంజారా దీక్ష భూమి కొత్తపల్లి ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుల మత రాజకీయాలతో కాలయాపన

## సిపిఐ జిల్లా కార్యదర్శి సిర్రా దేవేందర్






**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 27, (ప్రజా జ్యోతి) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలు పక్కన పెట్టి కులు, మత రాజకీయాలతో కాలయా పన చేస్తున్నాయని సిపిఐజిల్లా కార్యదర్శి సిర్రా దేవేందర్ ఆరో పించారు. శుక్రవారం గుడి హ త్నూర్ మండల కార్యదర్శి ఎస్ కె ఉస్మాన్ అధ్యక్షతన సిపిఐ పార్టీ గుడిహత్నూర్ మండల 4వ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు ఆదిలాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ ముఖ్యతిథిగా పాల్గొ ని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను పట్టిం చు కోకుండా కుల, మత రాజ కీయాలు చేస్తున్నాయని మం డిపడ్డారు. దేశంలో, రాష్ట్ర%ళి%లో నిరుద్యోగం పెరిగి పోతున్నా మాకేం పట్టదన్నట్టు విభజించు పాలించు రాజకీయాలు చేస్తూ దేశ,రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపు తున్నా యన్నారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులను చూస్తుంటే జిల్లా అభివృద్ధి కోసం ఎక్కడ పనిచేసినట్టు కనబడటం లేద న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు వచ్చే 2026 సంవత్సరం లోపు గుడిహత్నూర్ మండలం అభివృద్ధి చేస్తూనే, జిల్లాలో మూత పడ్డ సిమెంట్ ఇండస్ట్రీ ని తెరిపించి జిల్లా లో ఎయిర్ పోర్ట్, టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేసి, ఆదిలాబాద్ నుండి అర్మూర్ వరకు రైల్వే లైన్ కనెక్టి విటీ ఇచ్చి, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ప్రకటించాలని, కేంద్ర ప్రభుత్వం దేశం లో తీసుకొచ్చిన 11 ఖా రీడార్ ఇండస్ట్రీని తీసుక రాక పోతే సిపిఐ మండల, జిల్లా మహాసభలు నిర్వహించుకొని జిల్లా ప్రజలందరిని ఏక తాటి పైకి తీసుకోచ్చి పెద్ద ఎత్తున ఉ ద్యమాలు చేపడుతామని కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వలను హెచ్చ రించారు.

**నూతన కార్యవర్గం :** సిపిఐ పార్టీ గుడిహత్నూర్ మండల నూతన కార్యవర్గం ను 11 మంది తో ఎన్నుకున్నా రు.మండల కార్యదర్శి గా ఎస్ కె ఉస్మాన్, సహాయ కార్యదర్శి గా ఎస్. నరేష్, 9 మంది కార్య వర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

# ఇసుక మాఫియాను అరికట్టండి

## డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం



**వాంకిడి, జూన్ 27 (ప్రజాజ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం రాంపూర్ గ్రామనికి సమీపాన ఉన్న మార్కెట్ యార్డ్ వద్ద ఇసుక రవాణా జరుగు తున్నా రెవెన్యూ భూగర్భ శాఖ పోలీస్ శాఖ పట్టించు కోవడంలేదని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం అన్నారు. ఇసుక అక్రమ రవాణా దారులు ప్రభుత్వానికి చలాన్ కట్టకుండా ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని ఆరోపించారు. ఇసుక దందా చేసేవారిని నిలువరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

# అక్రమ దేశిదారు పట్టివేత



**వాంకిడి, జూన్ 27 (ప్రజా జ్యోతి) :** మహారాష్ట్ర నుండి అక్రమంగా తరలిస్తున్న దేశీదారు మద్యాన్ని శుక్రవారం వాంకిడి పోలీసులు పట్టుకున్నారు. వాం కిడి ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. వాంకిడి బస్ స్టాండ్ వద్ద ఏఎస్సై పోశెట్టి పోలీస్ సిబ్బందితో కలసి వాహా నాలు తనిఖీలు చేస్తుండగా మహారాష్ట్ర వైపు నుండి వస్తున్న ఆర్టీసీ బస్సులో తనిఖీ చేయగా అందులో అక్రమంగా తరలిస్తున్న 250 దేశిదారు మద్యం(90 ఎంఎల్) సీసాలను గుర్తించి పట్టుకున్నారు. మార్కెట్లో దేశిదారు మద్యం బాటిల్స్ విలువ సుమారు రూ. 12,500 విలువ ఉంటుందని తెలిపారు.గడ్చిరోలి జిల్లా సిరోంచకు చెందిన మరగోని కృష్ణమూర్తి గౌడ్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# రెండవ రోజు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా ఇం చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన





- ఆదిలాబాద్ రిమ్స్‌లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి
- మావల పార్కుతో పాటు జిల్లా ను పర్యాటకంగా అభివృద్ధి చే స్తాం
- ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు
- మంత్రితో కలిసి పలు కార్యక్ర మాల్లో పాల్గొన్న బోరంచు శ్రీ కాంత్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 27, (ప్రజా జ్యోతి) :** ఉమ్మడి జిల్లాలోనే అతిపెద్ద ఆసుపత్రి అయిన రిమ్స్ లో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని తెలంగా ణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృ తిక ఎక్సైజ్ శాఖ, ఉమ్మడి ఆ దిలాబాద్ జిల్లా ఇన్చార్జి మం త్రి జూపల్లి కృష్ణారావు అన్నా రు. రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, ఆది లాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా పర్య టన రెండవ రోజు బిజీ బిజీగా సాగింది.

మంత్రి పర్యటనలో వారివెంట తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పా ల్గొన్నారు. ముందుగా జిల్లా కేం ద్రంలోని రిమ్స్ ఆసుపత్రిని మంత్రి సందర్శించారు. అక్కడ రోగులకు అందుతున్న వైద్య సే వలు, పారిశుధ్యం, డాక్టర్ల వివ రాలను, అందుతున్న సేవలపై రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ ను వివరాలను అడిగి తెలుసు కున్నారు. వచ్చే ప్రతీ రోగికి నా ణ్యమైన వైద్య సేవలు అందిం చాలని, వర్షాకాలం దృష్యా సీజనల్ వ్యాధులపై అప్రమ త్తంగా ఉండాలని సూచించా రు. అనంతరం జిల్లా కేంద్రంలో ని అంబేద్కర్ చౌరస్తాలో వీధి వ్యాపారుల సమస్యలని అడిగి తెలుసుకున్నారు. వెంటనే అ టు ట్రాఫిక్ కు ఇబ్బంది కలగ కుండా, ఇటు వీధివ్యాపారులు తమ జీవనోపాధి కోల్పోకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్మన్ రాజులను మంత్రి ఆదేశించారు.

అనంతరం మావల పార్కును సందర్శించి సహజసిద్ధమైన చెరువును అ భివృద్ధి చేసేలా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అడవుల జిల్లా ఆదిలాబాద్ జిల్లాలో టూరిజం కేంద్రాలని గుర్తించి వాటి అభివృద్ధికి ప్ర త్యేక నిధులు కేటాయించేలా కృషిచేస్తానని మంత్రి హామీ ఇ చ్చారు. జిల్లాలో పర్యాటకానికి సంబంధించి, జలపాతాలు, పార్కుల అభివృద్ధికి తగు నివే దిక తయారు చేయాలని ఆది లాబాద్ డి ఎఫ్ ఓ ప్రశాంత్ బా జీరావు పాటిల్ కు సూచించా రు. ఇక్కడి ప్రాంతం పర్యాట కంగా అభివృద్ధి చెందితే రా ష్ట్రం నుండే కాకుండా దేశ న లు మూలలనుండి పర్యాటకు లు ఇక్కడికి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. మంత్రి తో ఎమ్మెల్సీ దండే విట్టల్, ఎమ్మె ల్యే పాయల్ శంకర్, ఎంపీ గో దం నగేష్, డీఎస్పీ జీవన్ రెడ్డి, మాజీ మంత్రి వేణు గోపాలా చారి, ఆసిఫాబాద్, సిర్పూర్, ఆదిలాబాద్ ఇంచార్జ్ లు శ్యాం నాయక్, రావి శ్రీనివాస్, కంది శ్రీనివాస్ రెడ్డి లు, సీనియర్ నాయకులు నవీన్ రెడ్డి, మావల మండల అధ్యక్షులు ధర్మ పు రి చంద్రశేఖర్, మాజీ వైస్ ఎం పీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, అక్ష య్, రేండ్ల రాజన్న, దినేష్, స మీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.

# ఇంద్రవెల్లి స్మృతి వనం పనులను పరిశీలించిన మంత్రి జూపల్లి





**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 27, (ప్రజాజ్యోతి) :** రెండు రోజులపాటు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా పర్యటన నిమిత్తం వచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం ఆదిలా బాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద జరుగుతున్న స్మృతి వనం పనులను పరిశీలించారు. ముందుగా ఇంద్రవెల్లి అమర వీరుల స్థూపం వద్ద పూలమా లలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్తూపం ఆవరణలో మొక్కలను జిల్లా ఇంచార్జి మం త్రి జూపల్లి కృష్ణారావు మొక్క లు నాటారు. ఇంద్రవెల్లిలో అ మరవీరుల స్తూపం వద్ద స్మృతి వనం ఏర్పాటు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి కోటి రూపాయ ల నిధులు మంజూరు చేసిన విషయం విధితమే. ఈ స్మృతి వనం పనులను మంత్రి పరిశీ లించారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో ప్రజా పాలన కొన సాగుతోంది




- ఉమ్మడి ఆదిలాబాద్ రాజకీయ ముఖచిత్రం మారుతుంది
- అభివృద్ధి చెందేందుకు ఇక్కడ అన్ని అవకాశాలున్నాయి
- ఏదైనా పారదర్శకంగా చేయడమే మా ప్రభుత్వ సిద్ధాంతం
- బీఆర్ఎస్ పాలనలో విధ్వంసం ఏక చత్రాధిపత్యం సాగింది
- కేంద్రం బీహార్, యూపీకి నిధులు ఇచ్చినట్లు మనకెందుకు ఇవ్వడం లేదు...?
- తెలంగాణా ఎక్సైజ్ పర్యాటక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 27, (ప్రజా జ్యోతి) :** గతంలో 22మంది సీఎంలు పా లించిన సమయంలో రాష్ట్ర అప్పు రూ. 75వేల కోట్లుఉంటే ఈ పదేళ్ల కాలంలో అప్పు ఏకం గా రూ.8లక్షల కోట్లకు చేరింద ని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శా ఖా మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శు క్రవారం ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజాసేవ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగా ల్లో నష్టపోయిందని పేర్కొన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పా లనలో అభివృద్ధి కంటే అధికం గా విధ్వంసం జరిగిందని, మం త్రులకు కూడా ప్రగతి భవన్ గేట్లు తెరుచుకునేవి కావన్నారు.

అక్కడి వరకు వెళ్లి తిరిగి వచ్చే పరిస్థితి ఉండేదని అ న్నారు. గత ప్రభుత్వానిది కేవ లం గ్లోబెల్ ప్రచారం మాత్రమేన ని కొట్టి పారెశారు. బీజేపీ ప్రభు త్వం దేశంలో బీహార్, ఉత్తర్ ప్రదేశ్ కు నిధులు కేటాయించి నట్లు తెలంగాణ కు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇక్కడ ఆ పార్టీకి ఉన్న ఎనిమిది మంది ఎంపీలు, మరో ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వంపై మాట్లాడే నైతి క హక్కు బీజేపీ నాయకులకు లేదని హితవుపలికారు. గతం లో రైతులు నష్టపోతే కనీసం ప రిహారం కూడా ఇవ్వలేదని, తమ ప్రభుత్వం ఎకరానికి రూ.10వేల చొప్పున అందజేస్తోందని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థి తి ఇబ్బందులకు గురిచేస్తున్నా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి నెల రూ. 600కోట్ల పై చిలుకు ఈఎంఐ లు చెల్లిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, సన్న బియ్యం తదితర పథకాలు అమలు చేస్తున్నా మని వివరించారు. ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తోంద ని, అవినీతి కి ఆస్కారం లేకుం డా పాలన సాగిస్తున్నామని చెప్పారు. ప్రజల నుంచి వచ్చి న ఫిర్యాదు లను వెనువెంటనే పరిష్కరించాలని, ఆ దిశగా అ ధికారులకు ఆదేశాలు జారీ చే శామని గుర్తు చేశారు. ఉన్నతా ధికారుల పర్యవేక్షణ తప్పని సరిగా ఉండాలని స్పష్టం చేశా రు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో అనేక పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, ఇక్కడ పర్యాట కంగానూ అభివృద్ధి చేస్తామని హామీనిచ్చారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం లో నాది కూడా ఉండొచ్చని ఒక ప్రశ్నకు సమా ధానంగా చెప్పారు. ఈ సమా వేశం లో ఎమ్మెల్సీ దండే విఠ ల్, మాజీ కేంద్ర మంత్రి వేణుగో పాల చారి, కాంగ్రెస్ పార్టీ ఆది లాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి, శ్యామ్ నాయక్, దిగంబర్ రావు పాటిల్, గోక గ ణేష్ రెడ్డి, లోక ప్రవీణ్ రెడ్డి, గి మ్మ సంతోష్ రావు, కొండగం గాధర్, మునిగెల నర్సింగ్, క లాల శ్రీనివాస్, రామ్ కుమార్ బొల్లారపు బాబన్న, రఫీక్, శ్రా వణ్ నాయక్,రవి, తదితరులు పాల్గొన్నారు.

# జీవో 49 రద్దు చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి జూపెల్లి కృష్ణా రావు

- ఆదివాసుల తరపున ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞత లు తెలిపిన మాజీ ఎంపీ సో యం బాపూరావు



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 27, (ప్రజా జ్యోతి) :** అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసి గిరిజనులకు తీవ్ర నష్టం కలిగిస్తున్న జీవో 49 ని రద్దు చేసేందుకు ధనవంతు కృషి చేస్తానని జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు త మకు హామీ ఇచ్చారని ఆది లా బాద్ మాజీ ఎంపీ సోయం బా పూరావు స్పష్టం చేశారు. ఆది లాబాద్ జిల్లా ఉట్నూర్ కేబి కాంప్లెక్స్ లో నిర్వహించిన స మావేశంలో మంత్రి జూపెల్లి కృ ష్ణారావు తో కలిసి మాజీ ఎంపీ సోయం బాపూరావు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆదివాసులకు నష్టం కలిగే పనులను ప్రభు త్వం ఎప్పటికి చెయ్యదని, ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మా ట్లాడి కొన్ని రోజుల్లోనే జీవో 49 ని రద్దు చేస్తామని అదివా సుల కు మంత్రి హామీ ఇచ్చినట్లు తె లిపారు. దీంతో మాజీ ఎంపీ సోయం బాపూరావు ప్రభుత్వా నికి, మంత్రి జూపల్లి కృష్ణారా వుకి, ముఖ్యమంత్రి రేవంత్ రె డ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్క సేకరణకు మార్కెటింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలి

- మంత్రిని కలిసిన చించుఘాట్ రైతులు



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 27, (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లాలో అనేక మంది ఆదివాసి గిరిజనులు కు ఉపాధినిస్తున్న లక్క సేకరణకు కావలసిన మార్కెటింగ్ ఏర్పా టు చేయాలని చించుగాట్ రై తులు విజ్ఞప్తి చేశారు. శుక్ర వా రం హరితవనం మావల మం డలంలో చించుఘాట్ గ్రామ రైతులు లక్క సేకరణ, అంటు కట్టడం గురించి తెలంగాణ సాంస్కృతిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి జూపల్లి కృష్ణారా వుకి వినతి పత్రం ఇచ్చారు. లక్క వల్ల ప్రయోజనాలు,ఆర్థిక అభివృద్ధి గురించి అటవీశాఖ అదిలాబాద్ డి.ఎఫ్.ఓ తో మా ట్లాడి తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం లక్క సేకరణ మార్కెటింగ్ కేంద్రంగా ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కొమర రా జు పటేల్ మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం లక్క శిక్ష ణ కేంద్రాన్ని మంజూరు చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీ గోడం గోడంనగేష్ స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఆ త్రం పరుశురాం కొమర భీమ్ రావు, కుమర అశోక్, సాయి కుమార్, నవీన్ తదిత రులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ చెక్కులతో పాటు తులం బంగారం ఇచ్చి పేదలకు న్యాయం చేయాలి

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ - భీంపూర్ మండలంలో కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ
- సవారీ బంగ్లా షెడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే







**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 27, (ప్రజా జ్యోతి) :** ఎన్నికల ముందు సీఎం రేవం త్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కళ్యణ లక్ష్మి ఆర్థిక స హాయం చెక్కుల తోపాటు తు లం బంగారం ఇచ్చి పేదలకు న్యాయం చేయాలని బోథ్ ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ డిమాం డ్ చేశారు. భీంపూర్ మండల కేంద్రంలో రైతు వేదికలో ఏర్పా టు చేసిన చెక్కుల పంపిణీ కా ర్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయి మండలంలోని ఆ యా గ్రామాలకు చెందిన 32 మంది లబ్ధిదారులకు రూ. 1,0 0,116/- చొప్పున 32, 03, 71 2/- రూపాయలను అందజేశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీ లక్ష చెక్కుతో పా టు హామీ ఇచ్చిన విధంగా కాం గ్రెస్ ప్రభుత్వం తులం బంగారం కూడా అందజేయాలని డిమాం డ్ చేశారు. అనంతరం మండ ల కేంద్రంలో సవారీ బంగ్లా వద్ద షెడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించా రు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభి మానులు పాల్గొన్నారు.

## దేవరకద్ర మున్సిపాలిటీలో పడకేసిన పారిశుద్ధ్యం

**– కార్యాలయం వద్ద ఆందోళనకు దిగిన కాంగ్రెస్ నాయకుడు**



**దేవరకద్ర జూన్ 27 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఎక్కడ పడితే అక్కడ పారిశుద్ధ్యం పడకేసిపోయినదని దాని వలన ప్రజలతో తాము అనేక ఇబ్బందులకు గురవుతున్నామని అధికార పార్టీకి చెందిన నాయకులు అన్నారు. శుక్రవారం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రం వద్ద కార్యాలయందగ్గర అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేయడానికి దిగారు. సలికే పట్టుకొని కాంగ్రెస్ నాయకుడు డ్రైనేజ్ కాలువలు తీయడానికి సిద్ధమయ్యారు. దీంతో అక్కడున్న అధికారి సీతా నాయక్ వారిని అడ్డుకొని గ్రామంలో జెసిబి ద్వారా రెండు రోజుల్లో డ్రైనేజీ కాలువలో పెరు కపోయిన మురికినంత తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇవ్వడంతో కాంగ్రెస్ నాయకుడు ఆందోళన విరమించారు. కనీసం పశువుల సంతలో వచ్చిన రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉన్నందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారం కోరారు. మున్సిపాలిటీ కేంద్రంలో సమస్యలు పరిష్కారం కాకుంటే ఎమ్మెల్యే ద్వారా సమస్యలు పరిష్కారం ఏ విధంగా చర్యలు తీసుకుంటామని నాయకులు తెలిపారు. దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో చాలా సమస్యలు ఉన్నాయని ఆ సమస్యలను కూడా తొలగించేందుకు త్వరలో చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**– మాదకద్రవ్యాల నివారణా పోస్టర్లను విడుదల చేసిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు**



**గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 27:** యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసాధనకై కృషి చేయాలని గద్వాల జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ అవగాహనా వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఎస్పీ,డిఎస్పీ తో కలిసి పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే ఆరోగ్య ప్రభావాలు, ఆర్థిక,సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ జిల్లా పోలీసు శాఖ తరఫున నిత్యం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత,విద్యార్థులు మాదకద్రవ్యాలు లాంటి చెడు వ్యసనాలకు బానిసలై తమ అమూల్య జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు. విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని అన్నారు. మత్తు పదార్థాలైన గంజాయి,డ్రగ్స్ వంటివి తీసుకుంటే ఆరోగ్యంపై పడే హానికర ప్రభావాలతో పాటు ఆర్థిక నష్టాలు,సమాజంలో గుర్తింపు గౌరవం ఉండదని సూచించారు. ఈ డ్రగ్స్ నిర్మూలన కొరకు జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని అన్నారు,యువత విద్యార్థులు మత్తు పదార్థాలకు,గంజాయికి దూరంగా ఉంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే వెంటనే పోలీసులు వారికి సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి. ఎస్పీ వై. మోగిలయ్య, ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, గద్వాల్,శాంతి నగర్ సి ఐ లు టంగుటూరు శ్రీను, టాటా బాబు, అర్.ఐ వెంకటేష్ పాల్గొన్నారు.

## పంట మార్పిడి పై అవగాహన కల్పించి ప్రోత్సహించాలి

**– క్రాప్ బుకింగ్ అనేది క్షేత్రస్థాయిలో వెల్లి పకడ్బందీగా చేయాలి**

**– రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకొనే విధంగా చర్యలు తీసుకోవాలి**

**– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





**వనపర్తి ప్రతినిధి, జూన్ 27 (ప్రజా జ్యోతి):** ప్రతి మంగళవారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం ద్వారా నిర్వహించే రైతు నేస్తం వ్యవసాయ కార్యక్రమాన్ని జిల్లాలోని రైతులు సద్వినియోగం చేసుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తీర్ణాధికారులతో ఖరీఫ్ సాగు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాస్త్రజ్ఞులు వ్యవసాయ రంగం పై రైతులకు ముఖాముఖి ద్వారా అవగాహన కల్పిస్తారని, రైతులకు ఎంతో ఉపయోగపడే రైతు నేస్తం కార్యక్రమాన్ని ఒక ప్రహసనం లాగ కాకుండా గ్రామంలో రైతులకు అవగాహన కల్పించి కార్యక్రమానికి హాజరయ్యే విధంగా చూడాలన్నారు. కార్యక్రమం కేవలము వీక్షించడమే కాకుండా అక్కడ వచ్చిన రైతులతో మాట్లాడించాలని వ్యవసాయ అధికారులు సైతం రైతులతో మాట్లాడి వ్యవసాయ మెళుకువలు అందజేయాలని సూచించారు. రైతులకు తెలియని ఎన్నో వ్యవసాయ సంబంధిత విషయాలను శాస్త్రవేత్తలు ఇతర అనుభవజ్ఞులైన వ్యవసాయదారులు రైతు నేస్తం కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తారన్నారు. కేవలం వరి మాత్రమే సాగు చేయకుండా రైతులతో మాట్లాడి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మరలించాలని సూచించారు. ఒక్కో వ్యవసాయ విస్తీర్ణ అధికారి కనీసం ముగ్గురు రైతులను ఒప్పించి పంట మార్పిడి చేయగలిగితే ఒక్కో పంటకు 300 మంది చొప్పున పంట మార్పిడి చేసుకునేందుకు అవకాశం కలుగుతుందన్నారు. వడ్లు సాగు చేసే వారికి ప్రభుత్వం ద్వారా సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తునందున సన్న రకం వడ్లు మాత్రమే సాగు చేసేవిధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈసారి క్రాప్ బుకింగ్ చేసేటప్పుడు ఎలాంటి తప్పులు, నిర్లక్ష్యానికి అవకాశం ఇవ్వకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి ఖచ్చితమైన పంట సాగు వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి సహకార సేవా కేంద్రంలో అవసరమైన ఎరువులు నిల్వ ఉండే విధంగా చూసుకోవాలని ఎక్కడైనా తక్కువ ఉంటే వెంటనే ఇండెంట్ పెట్టాలని ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారులు ఫర్టిలైజర్ షాపులను తరచుగా తనిఖీలు చేస్తూ ఉండాలని ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఎరువులు అమ్ముతున్నట్లయితే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ విస్తీర్ణ అధికారులు గట్టి నిఘా ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, మండల వ్యవసాయ అధికారులు, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మతుల వల్ల నీటి సరఫరా బంద్

**దేవరకద్ర జూన్ 27 ప్రజా జ్యోతి** మిషన్ భగీరథ పైప్లైన్ వల్ల మరమ్మతులవల్ల తేదీ 27-06-2025 సాయంత్రం 8:00 గంటల నుండి 29-06-2025 ఉదయం 8:00 గంటల వరకు, మొత్తం 36 గంటలపాటు నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని డివిజన్ కార్య నిర్వహణ మిషన్ భగీరథ గ్రేడ్ అధికారి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పత్రిక విలేకరులకు తెలిపారు. కారణం ఏమిటంటే, మన్యంకొండ నుండి నారాయణపేటకు పోయే మార్గంలో మరికల్ వద్ద మిషన్ భగీరథ పైపులైన్ పై రెండు చోట్ల లీకేజీలు ఏర్పడిన విషయం. లీకేజీ చెందిన పైపులను తీసి, కొత్త పైపులు అమర్చాల్సిన అవసరం ఉన్నందున నీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేయబడుతుంది అని ఆయన చెప్పారు. ఈ మరమ్మత్తుల పనుల ప్రభావం వల్ల మన్యంకొండ నీటి శుద్ధి కేంద్రం నుండి నీటి సరఫరా అయ్యే క్రింద తెలిపిన ప్రాంతాలకు నీరు అందుబాటులో ఉండదు అని ఆయన తెలిపారు. దేవరకద్ర, నారాయణపేట, మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గాలు పూర్తిగా ప్రభావిత మండలాలు దేవరకద్ర, నర్వ, మరికల్, ఊట్కూర్, నారాయణపేట, దామరగిద్దపాక్షికంగా ప్రభావిత మండలాలు కౌకుంట్ల, చిన్నచింతకుంట, మక్తల్, దన్వాడ మున్సిపాలిటీలకు మక్తల్, దేవరకద్ర మరియు నారాయణపేటమొత్తంగా 245 గ్రామాలు మరియు 3మున్సిపాలిటీలు ఈ ప్రభావిత పరిధిలోకి వస్తాయి అని ఆయన చెప్పారు. ప్రజలందరూ పూర్తిగా తమకు సహకరించాలని ఆయన కోరారు.

## భక్తి శ్రద్ధతో అమ్మవారికి పూజలు



**దేవరకద్ర జూన్ 27 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో



స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి ఆర్యవైశ్య సంఘం మహిళలు ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు హరి శంకర శర్మ అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు. తదుపరి మహిళలు అమ్మవారి ఆలయం ముందు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళలు యువకులు సభ్యులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పుతో గ్రామాలలో లోకల్ ఎలక్షన్స్ సందడి షురూ

**కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలలో అంతర్గత విభేదాలు**



**అడ్డాకుల. జూన్ 27 (ప్రజా జ్యోతి)** సెప్టెంబర్ లోగా గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఇటీవల హైకోర్టు తీర్పు ఇవ్వడంతో మండలంలోని వివిధ గ్రామాలలో లోకల్ బాడీ ఎలక్షన్స్ సందడి మొదలైంది. లోకల్ బాడీ ఎలక్షన్స్ త్వరలో నిర్వహిస్తామని ఇటీవల మంత్రులు ప్రకటించారు. అవసరమైతే ఈనెల ఎన్నికల నోటిఫికేషన్, వచ్చేనెల లోకల్ బాడీ (ఎంపీటీసీ, జెడ్పిటిసి )ఎన్నికలు నిర్వహిస్తామనే వార్తలు వివిధ దినపత్రికలలో రావడంతో గ్రామాలలో ఉన్న వివిధ పార్టీల రాజకీయ నాయకులు రిజర్వేషన్లపై ఉత్కంఠ నెలకొంది. మొదట ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించి ఆ తర్వాత గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తామనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో మండలంలోని వివిధ గ్రామాలలో రాజకీయ నాయకులు ఇప్పటినుంచే ఎవరిని నిలబెట్టాలని ఆలోచనలు చేస్తున్నారు. ఇటీవల ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి లోకల్ బాడీ ఎన్నికలకు సిద్ధం కావాలని నాయకులకు సూచించారు. అలాగే బిఆర్ఎస్ పార్టీకి చెందిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్న సాగర్ గ్రామంలో లోకల్ బాడీ ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. బిజెపి ఇంతవరకు ఎలాంటి సమీక్ష సమావేశాలు నిర్వహించలేదు. రాష్ట్ర ప్రభుత్వం సైతం లోకల్ బాడీ ఎలక్షన్లను సవాల్ గా స్వీకరించాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు నాయకులకు తెలిపారు. రానున్న ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలలో తమ పార్టీ సత్తా చాతటంతో పాటు పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, ఆ బాధ్యతను ఎమ్మెల్యేలు సీరియస్ గా తీసుకోవాలని ప్రభుత్వ పెద్దల నుండి ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది. వర్గపోరు సమసి పోతుందా....? బి.ఆర్.ఎస్, కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత విబే దాలు సమసిపోతాయా..... అన్న ప్రశ్నకు ఇప్పటివరకు ఎలాంటి సమాధానం లేదు. ఇన్నాళ్లు స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ కు సంబంధించిన వివరాలు వెల్లడి కాకపోవడంతో అధికార ప్రతిపక్ష నాయకులు కింది స్థాయి కార్యకర్తలను దూరంగా ఉంచారు. దీంతో వివిధ పార్టీలలో నెలకొన్న అంతర్గత విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయి. ఈ నెలలో నోటిఫికేషన్ వెలువడుతుందని, వచ్చే నెలలో ఎన్నికలు నిర్వహిస్తామని ఇటీవల మంత్రులు ప్రకటించడంతో నాయకులు తర్జనభర్జన పడుతున్నారు. ఇన్నాళ్లు పార్టీకి దూరంగా ఉంచిన కార్యకర్తలను కలుపుకుపోదామా..... వద్దా..... అనే సంశయంలో పడ్డారు. ఏది ఏమైనా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించాలంటే క్రింది స్థాయి కార్యకర్తలను కలుపుకొని ప్రచారాలు ఇప్పటినుంటే నిర్వహించినట్లయితే విజయం లభిస్తుంది.

## మద్దూర్ బాలుర హాస్టల్ తనిఖీ

**డిఎస్ సిడిఓ ఉమాపతి బాలుర హాస్టల్ ఆకస్మిక తనిఖీ**







**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్27:** నారాయణపేట జిల్లా డిఎస్ సిడిఓ ఉమాపతి మద్దూర్ ఎస్సీ బాలుర హాస్టల్ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లో విద్యార్థుల కోసం అందించే భోజనం,వసతి,పరిశుభ్రత,వైద్య సదుపాయాలు వంటివి నాణ్యంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. హాస్టల్ నిర్వహణకు సంబంధించిన రికార్డులు, విద్యార్థుల హాజరు పట్టికలు, బిల్లులు మొదలైన వాటిని పరిశీలించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థులకు నోటు బుక్స్,పెట్టె,గ్లాసులు,ప్లేట్లు,వంటివి విద్యార్థులకు అవసరమాగు అన్ని సమాగ్రని మద్దూర్ ఎస్సీ హాస్టల్ వార్డెన్ వెంకటేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధిస్తున్నామని తెలిపారు. గతంలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈసారి కూడా విద్యార్థులను వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్య బోధిస్తామని తెలిపారు.

## ఉనికి చాటుకోవడానికి ఊకదంపుడు ఉపన్యాసాలు

**– సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు**

**– సీఎల్పీ సమావేశ మందిరంలో మాట్లాడిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, జూన్ 27 (ప్రజా జ్యోతి):** పాలమూరు రంగారెడ్డిలో నార్లాపూర్ నుంచి ఏదులకు వచ్చే లింకు కెనాల్లే పూర్తికాలేదనీ నీళ్లు వస్తాయని మాట్లాడడం అవగాహన రాహిత్యానికి నిదర్శనమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి లు అన్నారు. సీఎల్పీ సమావేశ మందిరంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బిఆర్ఎస్ నాయకులు సత్యదూరమైన ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం హాస్యాస్పదమని ఉద్ఘాటించారు. ఈ సమావేశంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ జూరాల ప్రాజెక్టులోని 62 గేట్లల్లో 58 గేట్లు బాగున్నాయని నాలుగు గేట్లకు మరమ్మత్తులు అవసరం ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించి తగిన చర్యలు చేపట్టిందని త్వరలోనే నాలుగు గేట్లను సైతం పటిష్టపరుస్తామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. నాడు టెండర్లు పిలిచి నిధులు మంజూరు చేయని బిఆర్ఎస్ నాయకులు నేడు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ అంతా అయిపోయినట్లు తామేదో గతంలో ఉద్ధరించినట్లు మాట్లాడడం వారి ఉనికిని కాపాడుకోవడం కోసమే తప్ప వేరొకటి కాదని ఆయన అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు 90శాతం పూర్తయిందని కేవలం 10 శాతం పనులు పూర్తి చేస్తే నీళ్లు ఇవ్వవచ్చునని మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. నార్లాపూర్ నుంచి ఏదులకు వచ్చే లింకు కెనాల్లే నేటికీ పూర్తి కాలేదని నీళ్లు ఎలా వస్తాయని వారు ప్రశ్నించారు. నాడు ఎన్నికల స్టంట్ కోసం ఆన్ చేసిన మోటర్లు సీఎం హెలికాప్టర్ దిగేలోపే బంద్ అయ్యాయన్నారు. వారు అడిగినట్లు 10% పనులకు కావలసిన 3వేల కోట్ల రూపాయలను ఇప్పిస్తామని చేతనైతే ప్రాజెక్టు పూర్తి చేసి చూపియాలని వారు సవాల్ విసిరారు. కుర్చీలు వేసుకుని కూర్చుని ప్రాజెక్టులను పూర్తి చేస్తామని మాట్లాడి అందిన కాడికి దండుకున్న నాటి మాజీ మంత్రులకు ఎమ్మెల్యేలకు ప్రాజెక్టులపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. డిండి ప్రాజెక్టు విషయంలో ఆరోపణలు చేసే ముందు ఆ పాపం ఎవరిదని ఆలోచించాలన్నారు. 2019 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి అప్పటి నీటిపారుదల శాఖ మంత్రులు నార్లాపూర్, ఏదుల, ఒట్టెం రిజర్వాయర్లకు సంబంధించి సర్వేలు చేసి చెప్పింది మీరే అనేది మరిచిపోయి నేడు నిస్సిగ్గుగా మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. వనపర్తి జిల్లాలోని ప్రాజెక్టులపైనే సరైన అవగాహన లేని మీరు రాష్ట్ర ప్రాజెక్టుల గురించి, మా ముఖ్యమంత్రి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలలో ఘోర పరాజయమైన మీరు నేడు స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీసం ఇజ్జత్ అయిన కాపాడుకోవాలని ఇలాంటి నీతిమాలిన నిందారోపణలు వేయకూడదన్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో సైతం మీకు గుండు సున్నే మిగులుతుందన్నారు.

# అసంపూర్తిగా పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణం పనులు

**- ఆగ మేఘాల మీద ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు - బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కండె సుధాకర్**

**భీమదేవరపల్లి, జూన్ 27 (ప్రజా జ్యోతి):** భారతరత్న, దివంగత భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్మారకార్థం ఆయన స్వగ్రామం వంగరలో నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రం పనులు నత్త నడకన సాగుతూ, అసంపూర్తిగా ఉన్నాయని, నేడు పివి జయంతి సందర్భంగా విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవానికి ఆగ మేఘాల మీద ఏర్పాట్లు చేస్తున్నారన్నారని ,పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణం పనులు మొత్తం పూర్తి చేయకుండాఎలా ప్రారంభోత్సవం చేస్తారని బిఆర్ఎస్ నాయకులు ఖండి సుధాకర్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణల పితామహుడు, తెలంగాణ ముద్దుబిడ్డ, భారత దేశ తొలి తెలుగు ప్రధానమంత్ర పీవీ నరసింహారావు తన జీవితం కాలం మొత్తం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేసినటువంటి వ్యక్తి,కానీ కాంగ్రెస్ పార్టీ తనను అవమానపరిచి హేళన చేసిందన్నారు. మన దేశం ఆర్థికంగా అత్యవసర పరిస్థితులలో ఉన్నప్పుడు పివి తన యొక్క జ్ఞానాన్ని, మేధాశక్తిని ఉపయోగించి ఆర్థిక సంస్కరణలను తీసుకొచ్చి దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి బయట పడేశారన్నారు. ఐదు సంవత్సరాలు ఈ దేశానికి సుపరిపాలనందించారు. నవోదయ పాఠశాలలకు పునాదులు వేసినటువంటి మహోన్నతమైన వ్యక్తి పీవీ నరసింహారావు, భూ సంస్కరణల చట్టం ద్వారా మొదటగా తనకున్నటువంటి భూమినే పేద ప్రజలకు పంపిణీ చేసిన మహనీయుడన్నారు. 14 సంవత్సరాలు నిర్విరామంగా పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలుగు నేలపై పుట్టినటువంటి పీవీకి గొప్ప గుర్తింపుగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా చేయాలని ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నటువంటి తెలంగాణ ఫాదర్ కెసిఆర్ అన్నారు. పీవీ 100 వ జయంతి సందర్భంగా వందరోజుల పుట్టిన రోజు వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా జరపాలని గత ప్రభుత్వం క్యాబినెట్లో నిర్ణయం చేసి దానికి కే కేశవరావు ను చైర్మన్ గా నియమించి 100 రోజుల పుట్టినరోజు పండుగలను విజయవంతం చేసిన ఉద్యమ పార్టీ భారత రాష్ట్ర సమితి అదే సందర్భంలో పీవీ పుట్టిన స్వ గ్రామమైన వంగర గ్రామంలో 11 కోట్ల రూపాయలను వెచ్చించి తన జ్ఞాపకార్థం పీవీ విజ్ఞాన కేంద్రాన్ని నిర్మించాలని అప్పటి ప్రభుత్వం టూరిజం మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ చే శృతి వనం డిజైన్ చేసి వంగరలో 2021 లో ప్రారంభం చేసినారన్నారు.సమ్మక్క సారలమ్మ క్రాస్ రోడ్డు నుండి వంగర శృతి వనం వరకు డబల్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం శృతి వనాన్ని పూర్తి చేయాలని నిర్ణయం తీసుకుని, స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆగ మేఘాల మీద పనులను అసంపూర్తిగా చేస్తుందన్నారు.



# దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ

**రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**







**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 27 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అలీం కో సంస్థ ద్వారా అందిస్తున్న దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొని దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు, ఇతర ఉపకరణాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో అన్ని రంగాల్లో రాణించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దివ్యాన్గులకు అవసరమైన ఉపకరణాలను అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయన్నారు. మహదేవ్ పూర్ మండలంలో సుమారు 200 మంది దివ్యాంగులను గుర్తించడం జరిగిందని వారిలో మొదటి విడతలో 50 మంది దివ్యాంగులకు వివిధ రకాలైన బ్యాటరీ ట్రై సైకిళ్ళు, సాధారణ ట్రై సైకిళ్ళు, వినికిడి పరికరాలు, చేతి కర్రలు, స్టాండ్లు వారి వారి వైకల్యాన్ని బట్టి అందిస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నా మని ఇల్లు లేని దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. అతి త్వరలో నూతన పెన్షన్లు మంజూరు చేస్తా మని తెలిపారు. అనంతరం మహదేవ్ పూర్ మండలానికి చెందిన 89 మంది లబ్ధిదారులకు సుమారు 90 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అంతకు ముందు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన డా బి.ఆర్ అంబేద్కర్ చిల్డ్రన్ పార్క్ ను రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డి, కూడా చైర్మెన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, సీడీపిఓ రాధిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్స్ రాష్ట్రస్థాయి పోటీలకు కుదురుపల్లి పాఠశాల విద్యార్థులు ఎంపిక



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 27 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కుదురుపల్లి ప్రాథమిక పాఠశాల నుండి జిముడ రహల్య,గోకుల అనుష్క రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 25వ తేదీన జిల్లా కేంద్రంలోని డా.బి.అర్.అంబేద్కర్ క్రీడా మైదానంలో జరిగిన క్రీడల ఎంపికలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని వీరు హైదరాబాదులో హకీంపేట స్పోర్ట్స్ స్కూల్లో జులై1 తేదీన రాష్ట్రస్థాయిలో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ తెలిపారు.రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.పాఠశాలలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సతీష్, సంధ్య విద్యావేత్తలు, గ్రామస్తులు క్రీడాకారులు,పిల్లలను అభినందించారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

**పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**





**రాయపర్తి, జూన్ 27, ప్రజా జ్యోతి :** మండలంలోని తిరుమలయ పెల్లి, కొండూరు, కోలనుపల్లి గ్రామాలలో వివిధ అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందిన, పలు అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి వారి గ్రామాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి బాదిత కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని కొలను పెల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త తోట నర్సింగం, పిఏసిఎస్ డైరెక్టర్ యోగానందం,తల్లి తోట రాధమ్మ కుటుంబ సభ్యులను, తిరుమలాయ పెల్లి గ్రామంలో వంగాల మణెమ్మ కుటుంబ సభ్యులను, కొండూరు గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రామారపు సామెల్, రాములు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ప్రశాంతిను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండలంపార్టీ అధ్యక్షులు నరసింహ నాయక్ ,మాజీ ఎంపీపీ అనిమి రెడ్డి, మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి పూస మధు, ఎలమంచి శ్రీనివాసరెడ్డి, ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ కమిషనర్



**తొర్రూరు, జూన్ 27 (ప్రజాజ్యోతి) :** తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన వక్కల శ్యాంసుందర్ శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ తొర్రూర్ మున్సిపాలిటీలో జరగాల్సిన అభివృద్ధిపై ప్రజల అవసరాల కనుగుణంగా మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని పట్టణ ప్రజలకు ఎటువంటి ఆసౌకర్యాలు కలగకుండా పరిపాలన సాగించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను నిరుపేదలకు అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే సూచించారని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ కొమ్ము దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

**- ఎన్. ఎఫ్.ఐ.డబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొరిమి సుగుణ**




**భూపాలపల్లి టౌన్ ప్రజా జ్యోతి జూన్ 27 :** మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులను అరికట్టాలని భారత జాతీయ మహిళా సమాఖ్య( ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) జిల్లా కార్యదర్శి కొరిమి సుగుణ డిమాండ్ చేశారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావినారాయణరెడ్డి భవన్ లో ఎన్ఎఫ్ఐ డబ్ల్యు నిర్మాణ మహాసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొరిమి సుగుణ హాజరై మాట్లాడుతూ.. దేశం, రాష్ట్రంలో జరుగుతున్న మహిళలపై అనేక హత్యాచారాలు దాడులు జరుగుతున్నాయని ఈ ప్రభుత్వాలు వాటిని అరికట్టడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. మహిళలపై జరుగుతున్న అత్యాచార దాడులను అరికట్టేందుకు దేశంలో నూతన చట్టాలు తేవాలని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించి మహిళలు రాజకీయాల్లో రాణించే విధంగా అవకాశాలు కల్పించాలన్నారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వాలు తోడ్పాటున అందించాలని కోరారు. మహిళ హక్కులను సాధించుకోవడంలో మహిళలంతా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సుగుణ పిలుపునిచ్చారు. మహాసభల అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో గోలి లావణ్య, పెద్దమామల సంధ్య, క్యాథరాజు అనూష, పల్లెల రజిత, గడ్డం స్వరూప, కటకోళ్ల భారతి, ఇటుకల శ్రీలత, నజియా తదితరులు పాల్గొన్నారు.

# పాఖాల వాగు లెవెల్ బ్రిడ్జి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**చెన్నారావుపేట జూన్ 27 (ప్రజాజ్యోతి) :** చెన్నారావుపేట మరియు ఖానాపురం మండలం రంగాపురం గ్రామాల మధ్య వాగు బ్రిడ్జి పనులను రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పాకాల వాగు ఆయకట్టు రైతుల కోరిక నెరవేరుస్తూ శుక్రవారం నాడు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చెన్నారావుపేట, రంగాపురం మధ్య పాకాల వాగు బ్రిడ్జి నిర్మాణానికి టెంకాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు బండి పద్మ, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, సిద్ధన రమేష్, తప్పేట రమేష్, నన్నే బోయిన రమేష్ యాదవ్, మజ్జిగ రాంబాబు, చెవ్వ వెంకటేశ్వర్లు, మంద యాకయ్య గౌడ్, ఆవుల రాములు, మాజీ ఎంపీటీసీ ఈరియ నాయక్, ధన్సింగ్, కత్తి కిరణ్,కుండే కుమారస్వామి, బండి హరీష్, మాధవరెడ్డి, జోరు వీరయ్య, మెంతుల రమేష్, లక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

# 3 మడలాల కన్వీనర్‌గా పుల్లరవితేజ



**చిట్యాల(ప్రజాజ్యోతి) జూన్ 27 :** చిట్యాల ప్రెస్ క్లబ్ కార్యాలయంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టి యు డబ్ల్యూ జె ఐ జెయు చిట్యాల టేకుమట్ల మొగుళ్ళపల్లి మూడు మండలాల కన్వీనర్గా పుల్ల రవితేజను (ఆర్ బి న్యూస్ )నియమించినట్లు జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామంతల శ్యామ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ అభివృద్ధి కోసం గత కొన్ని సంవత్సరాల నుండి పనిచేస్తున్న రవితేజ ను నియమిస్తున్నట్లు తెలిపారు జర్నలిస్టుల సమస్యల కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం ఎన్నికైన రవితేజ (చిరు)ను అభినందించారు, ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు ఐజేయు జిల్లా నాయకులు కాట్రేవుల ఐలన్న ప్రెస్ క్లబ్ నాయకులు కట్కూరి శ్రీనివాస్ బుర్ర రమేష్ గుర్రపు రాజమౌళి సరిగోమ్ముల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ వెబ్ సైట్ ప్రారంభం....

**- రాష్ట్ర నాయకులతో నారగాని రమేష్‌కు సన్మానం**



**పరకాల, జూన్ 27, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ వెబ్ సైట్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ మీసేవ ఆపరేటర్ అసోసియేషన్ (టిఎంజిఓ) రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల జీవన్ ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త కిరణ్ కుమార్ హాజరయ్యారు. త్వరలో ముఖ్యమంత్రితో రాష్ట్రవ్యాప్తంగా మీసేవ ఆపరేటర్ల సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ప్రతి ఒక్క ఆపరేటర్ ఈ సమావేశానికి హాజరుకావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర మీ సేవ లావాదేవీలు 20 కోట్లు పూర్తి చేసుకున్నందుకు మీసేవ ఆపరేటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు హన్మకొండ జిల్లా అధ్యక్షుడు నారగాని రమేష్ ను ప్రత్యేకంగా సన్మానించారు. తెలంగాణ మీసేవ ఆపరేటర్ అసోసియేషన్ సభ్యత్వాలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నారగోని రమేష్ కోరారు.

# భద్రకాళీ అమ్మ వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 27, (ప్రజాజ్యోతి) :** శ్రీ భద్రకాళీ శాకాంబరీ నవరాత్రి మహోత్సవాల సందర్భంగా శుక్రవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి భద్రకాళీ ఆలయాన్ని సందర్శించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రద్ధా భక్తులతో అమ్మవారిని పూజించిన ఎమ్మెల్యే రాష్ట్ర ప్రజల శాంతి, సౌభాగ్యం కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ పాలక వర్గ సభ్యులు, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరకాల వర్తక, వ్యాపారస్థులు వ్యాపార లైసెన్స్ తీసుకోవాలి...

**- మున్సిపల్ కమిషనర్ సుష్మ...**



**పరకాల జూన్ 27 (ప్రజా జ్యోతి) :** పరకాల పురపాలక సంఘం పరిధిలో ఉన్న వర్తక వ్యాపారస్తులు వ్యాపార లైసెన్సు తీసుకోవాలని పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ తెలియజేశారు. శుక్రవారం పురపాలక సంఘ కార్యాలయం నందు వర్తక వ్యాపారస్తులతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ప్రతి వర్తక వ్యాపారం చేసే ఆయా షాపుల యజమానులు తప్పని సరిగా వ్యాపార లైసెన్సులు తీసువాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన గెజిట్ నిబంధనల ప్రకారం వివిద వ్యాపారాలకు అనుగుణంగా వ్యాపార సముదాయ కొలతలను బట్టి ఫీజు ఆన్లైన్ లో చెల్లించవలసి ఉంటుందని గత సంవత్సరం బకాయిలు కూడా చెల్లించాలని వ్యాపార లైసెన్సు తప్పనిసరి పొందాలని లేనియెడలో మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ సుష్మ వర్తక వ్యాపారస్తులకు తెలియజేశారు.

# అరులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

**- మండల పరిషత్ కార్యాలయం ఎదుట బిజెపి నాయకుల ఆందోళన**





**భీమదేవరపల్లి, జూన్ 27 (ప్రజా జ్యోతి):** అరులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీ రామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు అరులైన వారికీ కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, వారి సన్నిహితులకే కేటాయిస్తున్నారని ఆరోపించారు. అధికారులను వదిలి ఇందిరమ్మ కమిటీలకు ఎలా అప్పగిస్తారని ఎంపీడీఓ పలుసార్లు మందలించిన గ్రామాలల్లో కాంగ్రెస్ నాయకులు పేర్లు ఇస్తే నేను, కలెక్టర్ శాంక్షన్ చేస్తాం అని గత నెల రోజులుగా బీజేపీ నాయకులు అడిగిన వ్యాంగంగా మాట్లాడుతూ స్పందించడం జరిగింది. దానీతో బీజేపీ నాయకులు ఎంపీడీఓ వెంటనే సస్పెండ్ చెయ్యాలి అని డిమాండ్ చేస్తూ నినాదాలు చెయ్యడం జరిగింది. ఎంపీడీఓ ను ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో వీరేశం కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్, నాయకులు గుండెల్ని సదానందం, దొంగల వేణు, అంబీరు కవిత, బొజ్జపురి పృథ్వీరాజ్, రఘు నాయకుల ప్రదీప్ రెడ్డి,దొంగల రాణా ప్రతాప్, సాయి వంశీ, మహేష్, లక్కిరెడ్డి మల్లారెడ్డి, ములుగు సంపత్,బండారి కరుణాకర్, సింగం రాజేందర్, బైక్ ని అఖిల్, గద్ద రాజేందర్, రచ్చ జ్ఞానేశ్వర్, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**- గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి**

**- సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్**



**తొర్రూరు, జూన్ 27 (ప్రజాజ్యోతి) :** ప్రజా పాలనలో కూడా అక్రమ అరెస్టులు తప్పడం లేదని, అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సిఐటియు జిల్లా నాయకుడు బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం రోజు తోరూర్ మండలంలో తెల్లవారుజామునే పోలీసులు అక్రమ అరెస్టు చేసి సిఐటియు నాయకులను నిర్బంధించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని, సిబ్బందిని పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, శుక్రవారం హైదరాబాదులో కమిషనరెట్ ముట్టడి కార్యక్రమం నికి వెళ్లాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిఐటియు గ్రామపంచాయతీ వర్కర్స్ ను హైదరాబాదుకు తరలి వెళ్లకుండా తెల్లవారుజామునే అక్రమంగా అరెస్టు చేయడం ప్రజా పాలనలో కూడా ముందస్తు అరెస్టు తప్పట్లేదు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు అని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వారి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాలు పోరాటాలు ఉదృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పర్మిషన్ లేదని, సిఐటియు మరియు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులను అక్రమంగా ముందస్తు అరెస్టు చేశారు.అరెస్టు అయిన వారిలో సిఐటియు తోరూర్ మండల కార్యదర్శి జమ్మల శ్రీను, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు తండా లింగమూర్తి, ధర్మారపు శ్రీనివాస్ లను అరెస్టు చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి

**- లకావత్ చిరంజీవి**



**స్టేషన్ ఘనపూర్, జూన్ 27 (ప్రజాజ్యోతి) :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, ఖాళీగా ఉన్న ఉన్నటువంటి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసే విధంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం (బీఆర్ఎస్వీ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మండల విద్యా వనరుల కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారి కోమంరయ్యకి వినతి పత్రం అందజేశామని బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ మండలంలోని 22 ప్రాథమిక పాఠశాలలు, 6 ప్రాథమికోన్నత పాఠశాలలు, 7 జిల్లా పరిషత్ పాఠశాలలు, 7 గురుకులాలు మొత్తం 42 ప్రభుత్వ పాఠశాలలు , గురుకులాలు ఉన్నాయని, ఇందులో పేద మధ్య తరగతి వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుతుంటే వారు సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై పదిహేను రోజులు అవుతున్నప్పటికి విద్యార్థులకు పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందజేయలేదని, విద్యార్థులకు సరిపోను బాత్ రూం, టాయిలెట్స్ లేదని, అక్కడక్కడ ఉన్నా అవి పనిచేయడం లేదని, తాగడానికి మంచినీరు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు ఇంటి దగ్గర నుండే తీసుకొస్తున్నారని విద్యాశాఖ అధికారులను గుర్తు చేశారు. అనంతరం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని , వాటిని వెంటనే మరమ్మతులు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్టల అనిల్, పిట్టల అజయ్, గుండె రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అక్రమ అరెస్టులతో గ్రామపంచాయతీ కార్మికుల ఉద్యమాన్ని ఆపలేరు

**తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ**

నడిగూడె , జూన్ 27(ప్రజా జ్యోతి): గత బి ఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ రోజులను గుర్తు చేస్తుంది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఈరోజు గ్రామపంచాయతీ కార్మికుల అక్రమ అరెస్టులకు నిరసనగా స్థానిక పోలీస్ స్టేషన్లో



మాట్లాడుతూ గత ప్రభుత్వానికి పట్టిన గతి ఈ ప్రభుత్వానికి పట్టక తప్పదు అని చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను అమలు చేయాలి అని అన్నారు. ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు కల్పించిన ఈరోజు జరిగే పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా జరిగి తీరుతుంది అని అక్రమ అరెస్టులు కాదు చేతనైతే సిబ్బంది సమస్యలను పరిష్కరించండి అని సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. ఈ అరెస్టులలో గ్రామపంచాయతీ వర్కర్స్ మండల అధ్యక్షుడు సీమట నాగరాజు, ఉపేంద్రమ్మ, వెంకటమ్మ, సుభాని, వెంకటేశ్వర్లు,రామకృష్ణ, ఎంకన్న, భువనేష్ తదితరులు ఉన్నారు.

## వసతి గృహం పరిశీలన

మునగాల జూన్ 27 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ వసతి గృహాన్ని పరిశీలించిన





ఎంపీడీవో మరియు వైద్య శాఖ సిబ్బంది. వసతి గృహంలో విద్యార్థినిలకు పెట్టె భోజనాన్ని ఎంపీడీవో స్వయంగా తిని పరిశీలించి సలహాలు సూచనలు చేశారు. అనంతరం వసతి గృహం చుట్టూ శానిటైజేషన్ చేయించారు. మునగాల ప్రాథమిక వైద్యశాలలో ట్రైనింగ్ డాక్టర్ అక్షిత పిల్లలకు వ్యక్తిగత శుభ్రత మరియు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ వార్డెన్, వైద్య శాఖ సిబ్బంది, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు

## కనకదుర్గ బార్ అండ్ రెస్టారెంట్ పై చర్యలు తీసుకోవాలి:సంజయ్ దాస్ గౌడ్

చిట్యాల జూన్ 27(ప్రజా జ్యోతి) చిట్యాల పట్టణ కేంద్రంలోని కనకదుర్గ బార్ అండ్ రెస్టారెంట్ పై చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ ఆధ్వర్యంలో చిట్యాల మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను కి ఫిర్యాదు చేయడం జరిగింది. బార్



అండ్ రెస్టారెంట్లో వినియోగదారులకు ఇచ్చే ఆహార పదార్థాలు నాణ్యత లేదని,ఆహార పదార్థాల్లో కృత్రిమ రంగులు వాడుతున్నారని,ఆహార పదార్థాలు సరైన పరిణామాల్లో ఇవ్వడం లేదని అధిక ధరలు వసూలు చేస్తున్నారని మూత్రశాల నిర్వహణ సరిగా లేదని,అపరిశుభ్రత ఉందని బార్ మరియు రెస్టారెంట్లో వసూలు చేస్తున్న అధిక ధరలకు వినియోగదారులకు చెల్లించే సేవలు సరిగా లేవని పార్కింగ్ కూడా సరిగా లేదని నిబంధనలు విరుద్ధంగా నడుస్తున్న కనకదుర్గ బార్ మరియు రెస్టారెంట్ పై చర్యలు తీసుకోవాలని చిట్యాల మున్సిపల్ కమిషనర్ కు సంజయ్ దాస్ గౌడ్ పిర్యాదు చేశారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ బిజెపి జిల్లా మాజీ అధికార ప్రతినిధి చికిలంమెట్ల అశోక్ కిసాన్ మోర్చా జిల్లా నాయకులు కన్నెబోయిన మహాలింగం తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంచుతా

- విద్య ద్వారానే సమాజం అభివృద్ధి
- నిరుపేద విద్యార్థులు చదువుకునేందుకు మౌలిక వసతులు కల్పన
- ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల టాపర్లకి గోల్డ్ మెడల్
- 7.25 కోట్లతో జూనియర్ కళాశాల, 4.65 కోట్లతో డిగ్రీ కళాశాలలకి శంకుస్థాపన
- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హుజూర్ నగర్, జూన్ 27 (ప్రజా జ్యోతి): నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంచుతానని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం పట్టణంలో 7.25 కోట్లతో నిర్మాణ చేయనున్న నూతన జూనియర్ కాలేజీ, 4.65 కోట్లతో నిర్మాణం చేయనున్న డిగ్రీ కాలేజీ భవనాలకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజకవర్గం లో ఉ



న్నత వర్గాల పిల్లలు ఉన్నత విద్యలు ఎలా అభ్యసిస్తారో నిరుపేదల పిల్లలకు కూడా అదేవిధంగా ఉన్నత విద్య అభ్యసించడానికి మౌలిక వసతులు కల్పించేందుకు జూనియర్,డిగ్రీ కళాశాలలకు నూతన భవనాలను మంజూరు చేయడం జరిగిందని అందుకుగాను రూ.,11.90 కోట్లు కేటాయించడం జరిగినదని మంత్రి అన్నారు. ప్రపంచంలో విద్య కంటే గొప్ప విషయం మరొకటి లేదని అందుకుగాను తనవంతుగా కృషి చేస్తానని నియోజకవర్గంలోని కళాశాలలకు, పాఠశాలలకు ఎల్లవేళలా నా సహకారం ఉంటుందని, పిల్లలకు సరైన విద్య అందిస్తే వారి జీవితంలో వెలుగు నింపి, వారి జీవితానికి తోడు కల్పించిన వారం అవుతామని అన్నారు. డిగ్రీ, జూనియర్ కాలేజీలకు ఆరు లక్షల రూపాయలతో కంప్యూటర్లు, ప్రింటర్లు అందించడం జరిగినదని అలాగే మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కాలేజీ లకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అందుకుగాను భవనాలకు మరమ్మతులు జరిపిస్తానని, జంబో ఫ్యాన్లు, కంప్యూటర్లు, ప్రింటర్లు మంజూరు చేపిస్తానని అలాగే మంచినీటి సదుపాయం కల్పనకు కొత్త ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేపిస్తానని మంత్రి అన్నారు. నేను కళాశాలలో చదువుకోలేదని అలాంటి కళాశాల జీవితం అనుభవించాలని నాకు ఎప్పటినుంచో కోరిక ఉండేదని 16 సంవత్సరాలకే మిలటరీలో చేరి మిలిటరీ స్కూల్లో గ్రాడ్యుయేట్ పూర్తి చేశానని ఆ తరువాత యుద్ధ విమాల పైలెట్ శిక్షణ తీసుకొని చైనా, పాకిస్తాన్ బోర్డర్ లో పనిచేసే మిగ్ 21, 23 యుద్ధ విమానాలు నడిపానని మంత్రి అన్నారు. జూనియర్ డిగ్రీ కళాశాలలో టాపర్ విద్యార్థులకు నా యొక్క వ్యక్తిగత నిధుల నుండి గోల్డ్ మెడల్ అందిస్తానని అందుకు అనుగుణంగా విద్యార్థులు కష్టపడి చదివి



హుజూర్నగర్ నియోజకవర్గన్ని విద్యలో ముందు ఉంచాలని అన్నారు. రాష్ట్రంలో హుజూర్నగర్ నియోజకవర్గంలో రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు, ఇరిగేషన్ ప్రాజెక్టులు రాబోవు కాలంలో మరిన్ని అందిస్తానని పేదలకు సన్న బియ్యం పంపిణీ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ మంత్రి కృషి వలన హుజూర్ నగర్ నియోజకవర్గంలో త్రాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు, రెసిడెన్షియల్ కళాశాలలు, జూనియర్ కళాశాలలు ఏర్పాటులో ముందు వరుసలో ఉన్నామని, పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో నూటికి నూరు శాతం అమలు చేస్తున్నామని అందుకు కృషి మరువలేనిదని అన్నారు. కార్యక్రమం ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, ఇ డబ్ల్యు ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి. శైలజ, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ డిప్యూటీ ఇంజనీర్ రమేష్, జూనియర్ కాలేజ్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ జి. శ్రీనివాస్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ రామారావు, మైనారిటీ రిజిస్ట్రేషన్ కాలేజీ ప్రిన్సిపాల్ రహన బేగం అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి తావులేదు

- నియోజకవర్గ అభి వృద్ధే నా లక్ష్యం
- గుత్తేదారుల పనుల్లో నాణ్యత లోపిస్తే నా దృష్టికి తేండి
- ప్రభుత్వానికి ప్రజలకు వారధులు విలేకరులే

కోదాడ టౌన్, జూన్ 27 ( ప్రజా జ్యోతి): కోదాడ నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి





ఉత్తం స్పష్టం చేశారు శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు నియోజకవర్గంలో ఎక్కడ కూడా అవినీతికి తావు లేదన్నారు. గుత్తేదారుల పనుల్లో నాణ్యత లోపిస్తే తన దృష్టికి తేవాలన్నారు 18 నెలల కాలంలో కోదాడ నియోజకవర్గానికి సుమారు 2000 కోట్ల రూపాయలు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు మంజూరు చేయించానన్నారు. గ్రామీణ అభివృద్ధి రోడ్లు వ్యవసాయం నీటిపారుదల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం రైతు సంక్షేమానికి పెద్దపీట వేశామన్నారు నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తానన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధులు విలేకరులే అని కితాబిచ్చారు. విలేకరుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు తమకు ఏళ్ల తరబడి ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీలు ఇచ్చారే తప్ప అమలు చేయలేదని ఎమ్మెల్యే దృష్టికి తేగా తప్పకుండా విలేకరులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయిస్తానన్నారు సంక్షేమ పథకాల్లో అర్హులైన విలేకరులకు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో కోదాడ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించి రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా నిలుపుతామన్నారు.

## డ్రగ్స్ కు వ్యతిరేకంగా యువత పని చేయాలి: సబ్ జడ్జి సురేష్

కోదాడ టౌన్, జూన్ 27 (ప్రజా జ్యోతి): కోదాడ వివిధ రకాల డ్రగ్స్ వాడకానికి వ్యతిరేకంగా యువత పని చేయాలని సీనియర్ సివిల్ జడ్జి కె సురేష్ అన్నారు. డ్రగ్స్ వాడకం, ఆక్రమణ రవాణ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం రాత్రి కోదాడ గాంధీ నగర్ లో నిర్వహించిన లీగల్ అవేర్ నెస్ పోగ్రాంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ ,గంజాయి సేవించడం,రవాణా చేయడం, కలిగి ఉండడం నేరం అన్నారు.ఈ మధ్యకాలంలో యువత మత్తు మందులకు బానిసలు గా మారి బంగారు భవిష్యత్తు ను పాడుచేసుకుం టున్నారన్నారు. మాదకద్రవ్యాలు వినియోగం వలన సమాజంలో నేరాలు పెరుగుతున్నాయని,మానవ విలువలు మంటగలిసిపోతున్నాయన్నారు. మాదకద్రవ్యాల వలన జరుగుతున్న అనర్థాలను ప్రజలు అర్థం



చేసుకుని,వాటికి దూరంగా ఉండాలన్నారు. మత్తును వదిలినప్పుడే మనిషి బాగుపడతాదన్నారు.మాదకద్రవ్యాల నిరోధక చట్టం ద్వారా శిక్షలు వుంటాయని,అందరూ చట్టపరంగా నడుచుకోవాలని, ప్రజలంతా చైతన్యం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో 1వ,2వ అదనపు న్యాయమూ ర్తులు ఎం,డి. ఉమర్, సయ్యద్ జకీయా సుల్తానా, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, అడిషనల్ పి.పి.సిలివేరు వెంకటేశ్వర్లు, న్యాయవాదులు గట్ల నర్సింహారావు, ఈదుల కృష్ణయ్య, వెంకటాచలం, హుస్సేన్, పాషా,మిర్యాల మంగయ్య, దావీదు,మంద వెంకటేశ్వర్లు,స్థానికులు నాగరాజు,పాండు,చింతబాబు, రమేష్,మండల లీగల్ సర్వీసు సిబ్బంది,పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణలో పుస్తకాల దందాను అడ్డుకున్న ఎస్ ఎఫ్ ఐ నాయకులు..!

### పుస్తకాలు,సామాగ్రి వున్న గది సీజ్ చేసిన ఎం ఇ ఓ

మిర్యాలగూడ, జూన్ 27,( ప్రజాజ్యోతి ): నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు, టై,బెల్టు,ఐడి కార్డు,యూనిఫార్మ్ అంటూ పాఠశాలను దుకాణాలుగా మార్చి అక్రమ దందా చేస్తున్న పట్టణంలోని నారాయణ హై స్కూల్ నిర్వాకంపై శుక్రవారం ఎస్ఎఫ్ఐ






విద్యార్థి సంఘం నాయకులు ధ్వజమెత్తారు పాఠశాలకు చేరుకొని పరిశీలించగా గదినిండా సుమారు 2 లక్షల విలువచేసే పుస్తకాలు తదితర సామాగ్రి దర్శనమిచ్చాయి. దర్జాగా యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులకు అమ్మకాలు జరుపుతుండటంతో అనుమతి లేని విక్రయాలు ఎలా జరుపుతారు అంటూ ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు ఎలా చేస్తారంటూ స్కూల్ యాజమాన్యంతో వాగ్వి వాదానికి దిగారు. ఈ అక్రమ వ్యవహారంపై మండల విద్యాధికారి లావూరి బాలుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ ఒకపక్క విద్య హక్కు చట్టం అమలు చేయాలని చెప్తున్న పాలకవర్గాలు పట్టించుకోని పరిస్థితి ఉందని, మరోవైపు ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారం చేస్తూ ప్రజల నుండి వేలాదిరూపాయలు దండుకుంటున్నారని అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో మరికొన్ని పాఠశాలల్లో కూడా నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు టైర్లు బెల్టులు ఐడి కార్డులు అంటూ అక్రమ దందా నిర్వహిస్తున్నాయని, వాటన్నిటిని వెలుగులోకి తెచ్చేందుకు ఎస్ఎఫ్ఐ కృషి చేస్తుందన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకుల ఫిర్యాదుతో ఎంఈఓ నారాయణ పాఠశాలకు చేరుకొని పుస్తకాలు సామాగ్రి నిల్వచేసిన గదిని పరిశీలించి స్కూల్ యజమానులను నిలదీశారు. గదిని సీజ్ చేసి తదుపరి చర్యలకై డిఇఓ కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలల ప్రారంభంలోనే ప్రైవేట్ పాఠశాలలయాజమాన్యాలకు సమావేశంనిర్వహించి పాఠశాలల్లో పుస్తకాలు యూనిఫామ్స్ బెల్టులు తదితర స్టేషనరీ సామాగ్రి అమ్మకూడదంటూఆదేశాలు జారీ చేశామన్నారు. అయినప్పటికీ నారాయణ స్కూల్ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేపట్టిందని విద్యార్థి సంఘాలఫిర్యాదు తో పరిశీలించి పుస్తకాలు సామాగ్రిని సీజ్ చేసినట్లు తెలిపారు. పట్టణంలో మరే ప్రైవేట్ పాఠశాల అయినా నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేపట్టినా, అనుమతి లేకుండా పాఠశాలలు ఏర్పాటు చేసి నా చర్యలు తప్పవంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, డివిజన్ కమిటీ సభ్యులు బన్నీ, మోహన్, సాయి, చరణ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు తుంగతుర్తి సంత వేలం పాట

తుంగతుర్తి, జూన్ 27, (ప్రజా జ్యోతి): తుంగతుర్తి లో ప్రతి సోమవారం నిర్వహించే వారాంతపు సంతకు నేడు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సంత వేలం పాట నిర్వహించనున్నట్లు తుంగతుర్తి గ్రామ ప్రత్యేక అధికారి తహసిల్దార్ దయానందం తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ... ఈ వేలం పాట కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేలంపాటలో పాల్గొనేవారు



దరఖాస్తు ఫారం తో పాటు లక్ష రూపాయల డిమాండ్ డ్రాఫ్ట్ గాని నగదు డిపాజిట్ జమ చేయవలసి ఉంటుందని అన్నారు. బహిరంగ వేలం జరిగిన అనంతరం అత్యధిక పాట పాడిన వారు పాడిన పాటలో సగం డబ్బులు చెల్లించాలన్నారు.

# కనగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్

### విద్యార్థులు సబ్జెక్టుపై అవగాహన పెంపొందించుకోవాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జూన్ 27(ప్రజాజ్యోతి ప్రతినిధి): విద్యార్థులు సబ్జెక్టుపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ



జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సిఈసి తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఎకనామిక్స్ సబ్జెక్టుపై ఆమె మాట్లాడుతూ సబ్జెక్టు విషయాలపై పూర్తిపట్టు ఉన్నప్పుడే పరీక్షల్లో మంచి సమాధానాలు రాయగలుగుతారని, అంతేగాక విషయపరిజ్ఞానం వస్తుందని, పోటీ పరీక్షల సమయంలో సైతం ఇది ఉపయోగపడే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల లక్ష్యాలు, వారి విద్యా సామర్థ్యాలు, తదితర విషయాలను పరిశీలించారు. అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇచ్చిన వారికి జిల్లా కలెక్టర్ చాక్లెట్లను పంపిణీ చేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కనగల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను సందర్శించి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రతిపాదనలు తయారుచేసి ప్రభుత్వానికి పంపించాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.ఇదివరకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కనగల్ మార్కెట్ యార్డ్ సందర్శన సందర్భంగా మార్కెట్ యార్డులో సౌకర్యాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని దృష్టికి తీసుకురాగా, రైతులకు ఇబ్బందులు



కలవకుండా పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని, ముఖ్యంగా రైతులకు అవసరమే టాయిలెట్ బ్లాక్, మంచినీటి ఆరో ప్లాంట్, రైతులు భోజనం చేసేందుకు డైనింగ్ హాల్, ఆఫీస్ బిల్డింగ్, డ్రైన్, గోదాము తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అంచనాల రూపొందించి సమర్పించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా మార్కెట్ యార్డ్ లో ఈ సౌకర్యాలను కల్పించేందుకు గాను ఉన్న అవకాశాలను పరిశీలించారు. సుమారు కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించేందుకు సిద్ధం చేయాల్సిందిగా మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయదేవి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ సెక్రటరీ శ్రీధర్ రాజు, తదితరులు ఉన్నారు.


# ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన



**బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి జూన్ 27** బీబీపేట్ మండలంలో శుక్రవారం ఎమ్మెల్యే శ్రీ కాటిపల్లి వెంకట రమణారెడ్డి (%ఖఎ=%) పర్యటన ప్రారంబోత్సవ కార్యక్రమంలో భాగంగా మందాపూర్ ఇస్సానగర్ ఉప్పరపల్లి బీబీపెట్ తుజల్ పూర్ మల్కాపూర్ యాడరం మరియు మండల కేంద్రంలోని పలు గ్రామల కుల సంఘాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి సొంత నిధులచే చేసిన పలు కుల సంఘాల అభివృద్ధి కార్యక్రమాలను ఆవిష్కరణ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వివిధ కుల సంఘాల సభ్యులు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ బందారు నరేందర్ రెడ్డి బిజెపి మండల అధ్యక్షులు అల్లం ప్రవీణ్, ఓబిసి జిల్లా జనరల్ సెక్రెటరీ నక్క రవీందర్, బిజెపి సీనియర్ నాయకులు పోసు శివ కుమార్, బీజేవైఎం మండల అధ్యక్షులు సంతోష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి దేవరాజ్ ఉపాధ్యక్షులు సంతోష్ గౌడ్, పొన్నాల మల్లేశం, వివిధ గ్రామాల అధ్యక్షులు సూరు సురేష్, స్వామి, రవీందర్,భరత్, మహేందర్, బాలు, నరేందర్,రాజిరెడ్డి, వివిధ గ్రామాల కార్యకర్తల నాయకులు పాల్గొన్నారు.

## సీనియర్ నేషనల్ స్విమ్మింగ్ పోటీలో

### బంగారు పతకం సాధించిన క్రీడాకారిణి మిట్టపల్లి రిత్విక



**నిజామాబాద్ స్పోర్ట్స్ ప్రజా జ్యోతి జూన్ 27:,** స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 78వ సీనియర్ అక్విటిక్ నేషనల్ ఛాంపియన్షిప్ 2025. స్విమ్మింగ్ పోటీలు బీజు పట్నాయక్ స్విమ్మింగ్ పూల్ కాంప్లెక్స్, కలింగా స్టేడియం, భువనేశ్వర్, ఒడిశా రాష్ట్రం. లో ఈనెల 22వ తేదీ నుండి 26వ తేదీ వరకు జరిగినవి. ఈ జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలలో మన జిల్లాకు చెందిన మిట్టపల్లి రిత్విక తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొని 50 మీటర్ల బెస్ట్ స్ట్రోక్ లో ఓరా ఓరిగా సాగిన పోటీలో ఉత్తమమైన ప్రతిభ కనబరిచి 33.98 సెకండ్లలో పూర్తిచేసి మొదటి స్థానంలో నిలిచి ఆల్ ఇండియాలో బంగారు పతకము సాధించింది. ఈ పథకము సాధించిన మిట్టపల్లి రిత్విక మన జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తూ అంచలంచలుగా ఎదిగి రాష్ట్ర స్థాయి నుండి జాతీయస్థాయిలో బంగారు పథకం సాధించినందుకు మన జిల్లా వాసిగా చాలా సంతోషంగా ఉందని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అభినందించారు, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త , అభినందిస్తూ జూలై నెల 14వ తేదీ నుండి జర్మనీ దేశములో జరుగు వరల్డ్ యూనివర్సిటీ పోటీలో మన దేశం తరపున పాల్గొంటున్న మిట్టపల్లి రిత్విక మరిన్ని విజయాలు సాధించి మన దేశానికి మరియు మన జిల్లాకు గొప్ప పేరు తేవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్విమ్మింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మరియు జిల్లా కోచ్ అయినా జి. మైపాల్ రెడ్డి , రిత్విక చిన్ననాటి నుండి ఎంతో పట్టుదలతో కష్టపడుతూ ఎన్నో ఇబ్బందులు ఎదురైన తట్టుకొని ఈ గొప్ప విజయం సాధించి మన జిల్లాకు గొప్ప మొదటి జాతీయ స్థాయి బంగారు పతకము సాధించినందుకు రిత్వికాకు మరియు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు అలాగే రాష్ట్ర స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి , కార్యదర్శి ఉమేష్ , మరియు జిల్లా అధ్యక్షులు గడిల శ్రీరాములు , కార్యవర్గ సభ్యులు శ్యాంసుందర్ రెడ్డి, వేణుగోపాల్, కైసర్, కర్ణాటక శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, ముత్యాల శ్రీనివాస్, రాగిణి తదితరులు అభినందించారు.

## అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



**ఆర్మూర్ జూన్ 27( ప్రజాజ్యోతి)** ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి శుక్రవారం నాడు ఉమ్మడి నందిపేట్ మండలంలో పర్యటించారు,ఖుదావన్ పూర్ గ్రామంలో బీసీ హాస్టల్ నూతన భవన నిర్మాణం కొరకు ఐదు ఎకరాల అనువైన స్థలం అధికారులతో కలిసి గుర్తించడం జరిగింది.ఈ నివేదికను జిల్లా కలెక్టర్ కు పంపాలని మండల అధికారులకు ఆదేశించడం జరిగింది. ఐలాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు కట్టడాలను పరిశీలించడం జరిగింది అనంతరం మండల కేంద్రంలో అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది ఇందిరమ్మ ఇండ్లపై , వన మహోత్సవం,చేరువల పై సమీక్ష చేశారు.చెట్లు నాటడం తో పాటు రక్షణ కూడా చేయాల్సిన బాధ్యత అధికారులది అని అటవీ భూముల నుంచి మోరం తవ్వకుండా చూడాలని రెవెన్యూ అధికారులతో కలిసి భూములు గుర్తించాలని ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ ఆస్తులు రక్షించాలని కోరారు.అనంతరం ఎస్సారెస్పీ పరివాహక ప్రాంతాన్ని అటవీశాఖ అధికారులతో కలిసి సందర్శించడం జరిగింది అతి త్వరలో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం అని నిధులు కూడా మంజూరు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిబిపేటలో వన మహోత్సవం



**బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి జూన్ 27** బీబీపేట మండల కేంద్రంలో మండల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో కార్యక్రమంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ మాట్లాడుతూ వాతావరణ కాలుష్యం నివారణ తో పాటు వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండుతాయి అని వారు తెలిపారు. అందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మండల అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ బిబీపేట గ్రామ సెక్రెటరీ రమేష్ కుమార్ మరియు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## సిట్ అధికారులకు వివరణ ఇచ్చిన డిసిసి లీగల్సెల్ చైర్మన్



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 27:** కామారెడ్డి హైదరాబాద్ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో సిట్ అధికారుల ముందు ఫోన్ టాపింగ్ విషయంలో డిసిసి లీగల్సెల్ చైర్మన్ తాళ్లపల్లి దేవరాజ్ గౌడ్ వివరణ ఇవ్వడం జరిగింది సిట్ అధికారులను దర్యాప్తు వేగవంతం చేసి దోషులను వెంటనే శిక్షించాలని సిట్ అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్ మాజీ సర్పంచ్ గట్టగోని రామ గౌడ్ నంద రమేష్ దర్శన్ అంకం రాజు పడియార్ కిరణ్ పాల్గొన్నారు.

## చెరువు తూముకు శెట్టర్ ఏర్పాటు చేయాలి

**- సింగిల్ విండో ఛైర్మెన్ రాంబాబు**



**బాన్సువాడ ఆర్ సి జూన్ 27ప్రజా జ్యోతి** నస్రుల్లాబాద్ మండలం మిర్జాపూర్ గ్రామ ఊర చెరువు తుముకు షట్టర్ లేకపోవడంతో వర్షం నీరు వృథాగా పోతోందని, శెట్టర్ ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. శుక్రవారం ఇరిగేషన్ అధికారుల పని తీరుపై నిరసన వ్యక్తం చేశారు. చెరువులోకి వచ్చే నీరు వృథాగా పంట పొలాల్లోకి వెళ్లడంతో చెరువు బీడుగా మారిందని, చెరువు కింద ఉన్న 250 ఎకరాల పంట పొలాలు భూమి బీడుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో మిర్జాపూర్ సొసైటీ చైర్మన్ రాంబాబు, మాజీ ఎంపిటిసి లాలయ్య, మాజీ సర్పంచ్ సాయిరాం, మాజీ ఎంపిటిసి నాగ్ నాథ్ పటేల్, రాములు, అచ్చయ్య పాల్గొన్నారు.

## స్కూల్ బ్యాగులు, నిత్యావసర సరుకుల పంపిణీ



**వర్ని బాన్సువాడ ఆర్ సి జూన్ 27 (ప్రజా జ్యోతి)** వర్ని మండలం కూనిపూర్ గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మాదాల చారిటబుల్ ట్రస్టు, సీసీడడీ ఆధ్వర్యంలో ట్రస్ట్ మేనేజర్ ఠాగూర్ చేతుల మీదుగా స్కూల్ బ్యాగులు, పంచాయతీ కార్మికులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ట్రస్టు చేపట్టే సేవా కార్యక్రమాలకు చైర్మన్ ఠాగూర్ ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ డాక్టర్ రాజారెడ్డి, నరసయ్య, సొసైటీ మాజీ చైర్మన్ లు గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, కాంతయ్య, కృష్ణారెడ్డి, లచ్చిరెడ్డి, బాను, నవీన్ రెడ్డి, గంగారాం, సాయిలు, దేవయ్య, లక్ష్మణ్, శ్రీనివాస్ గౌడ్, సంతోష్ పాల్గొన్నారు.

## ఓబిల ట్రైనింగ్‌లో పాల్గొన్న డైరెక్టర్ భారతి





**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఐకెపి ఆధ్వర్యంలో ఒకరోజు ఓబిళ్ళ ట్రైనింగ్ లో పాల్గొన్న డైరెక్టర్ భారతి అనంతరం ఆమె మాట్లాడుతూ ఓబీలు ఏ విధంగా సంఘాలు నడిపియాలా ఓబిల పాత్ర ఏంటి అని వారికి ట్రైనింగ్ ఇవ్వడం అయినది ఓబీల పాత్ర ఎంత ముఖ్యమైనదో వారికి వివరించడం అయినది అనంతరం ఐబి డిపిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్న సంఘంలో వారి యొక్క పాత్ర ఏందీ వారు ఏ ఏ విధంగా సంఘాన్ని నడిపియగలుగుతారు అన్నదానిమీద వారికి వివరించడమైనది ఓబి ఎంత ప్రాముఖ్యమైనదో అంత ప్రమాదకరమైనదని వారికి చెప్పడమైనది ఒక్కరోజు ట్రైనింగ్ కార్యక్రమంలో వారికి ఎన్నో విధాలుగా బోధించడం అయినది అనంతరం ఐబి ఏపిఎం సరోజినీ మేడం మాట్లాడుతూ మీ సంఘాలను సక్రంగా నడిపించుకోవాలని మీ బాధ్యత ఏంటిదో మీ బాధ్యత నిలుపుకోవాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం సువర్ణ మేడం సీసీ ఉదయ్ కుమార్ గోవింద్ అనురాధ సిఆర్పిలు కల్చరల్ కోఆర్డినేటర్ అష్టగంగాధర్ ఓబీలు పాల్గొన్నారు.

## సిర్నాపల్లి బస్సును నడిపించండి సార్





**ఇందల్వాయి మండలం ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండలంలోని సిర్నాపల్లి గ్రామ విడిసి గ్రామ ప్రజలు పిల్లలకు బస్సులు సరిపోక ఇబ్బందుల పాలవుతున్నారని గ్రామస్తులు వారి యొక్క ఆవేదన వ్యక్తం చేశారు గతంలో ఉన్న ఎమ్మెల్యే ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెండు సంవత్సరాల క్రితం నడిచే బస్సును ఆపేసినట్టు గ్రామ ప్రజలు తెలిపారు తక్షణమే డిపో మేనేజర్ స్పందించి స్కూల్ పిల్లలకు గ్రామస్తులకు ఎలాంటి సమస్యలు లేకుండా సిర్నపల్లి కిబస్సు బస్సును నడిపించాలని గ్రామస్తులు కోరారు సిర్నాపల్లి బస్సు లేక ఇబ్బందుల పాలవుతున్నారని గ్రామ ప్రజలు వారి యొక్క బాధ ను సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని వెంటనే రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి స్పందించి సిర్నాపల్లి కి బస్సును నడిపించే విధంగా చొరవ తీసుకోవాలని గ్రామస్తులు కోరారు ఈ రాజకీయ నాయకుడైన ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సౌకర్యాలు తెలుసుకుని ప్రజలకు మేలు చేయాలి అని అనుకుంటారు కానీ ప్రజలకు ఇబ్బందులు కలగజేస్తే ప్రజలు ఊరుకోరని గ్రామస్తులు అన్నారు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే భూపతిరెడ్డి చొరవ తీసుకొని మాకు ఈ యొక్క సౌకర్యం కల్పించగలరని కోరుతున్నాం ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామస్తులు స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాల సాధన కోసం ఇప్పటినుండే మెరుగైన విద్యా బోధన

**- కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి - పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి కళాశాలల్లో చేరేలా చూడాలి**



**నిజామాబాద్ కలెక్టరేట్ ప్రజా జ్యోతి జూన్ 27 :** పదవ తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ బడులు, కాలేజీలు, గురుకులాల్లో విద్యా సంవత్సరం ప్రారంభం నుండే మెరుగైన బోధన అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం సాయంత్రం కలెక్టర్ విద్యా శాఖ పనితీరుపై అధికారులతో సమీక్ష జరిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్, గురుకులాలు, కేజీబీవీల నిర్వహణ తీరుతెన్నులు, గత సంవత్సరం సాధించిన ఫలితాల గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు సమీపించిన సమయంలో హడావుడి పడకుండా ఇప్పటి నుండే ప్రణాళికబద్ధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తే, అత్యుత్తమ ఫలితాలు వస్తాయని సూచించారు. మండల విద్యాశాఖ అధికారులతో, కాంప్లెక్స్ హెచ్.ఎం లతో క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ ప్రభుత్వ బడులలో కార్పొరేట్ కు దీటుగా విద్యా బోధన జరిగేలా చూడాలని జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ ను ఆదేశించారు. గణితం, ఆంగ్లం, సామాన్య శాస్త్రం వంటి సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తిస్తూ, అలాంటి వారిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి కళాశాలల్లో చేరేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. పదవ తరగతి పూర్తి చేసుకుని పై చదువులలో చేరని వారిని గుర్తిస్తూ, ఒక్కో విద్యార్థి వారీగా పూర్తి వివరాలు సేకరించాలని, వారిని సంప్రదించి కాలేజీలలో ప్రవేశాలు పొందేలా చొరవ చూపాలని కలెక్టర్ హితవు పలికారు. ఆర్థిక పరిస్థితి, ఇతరాత్ర కారణాల వల్ల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకుండా చూడాలని అన్నారు. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో పంపిణీ జరిగాయని తెలిపారు నోట్ బుక్కులు కూడా 80 శాతం వరకు పంపిణీ అయ్యాయని మిగతా వాటిని కూడా జిల్లాకు కేటాయించబడిన వెంటనే విద్యార్థులకు ఆయా పాఠశాలల వారీగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక జత ఏకరూప దుస్తులు ఇప్పటికే విద్యార్థిని విద్యార్థులకు అందించామని, రెండవ జత యూనిఫామ్ లను మహిళా స్వయం సహాయక సంఘాలు త్వరగా కుట్టించి ఇచ్చేలా కృషి చేయాలని అన్నారు. మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన మరమ్మతు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని, అన్ని వసతులు అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో పూర్తి స్థాయిలో అడ్మిషన్లు జరిగేలా చొరవ చూపాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఐఈఓ రవికుమార్, డీఈఓ అశోక్, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు స్రవంతి, రజనీ, నాగోరావు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల ప్రాంతీయ సమన్వయకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## దోమకొండ, బిబిపేట్ మండలాల్లో పలు ప్రారంభోత్సవాలు చేసిన కామారెడ్డి ఎమ్మెల్యే





**దోమకొండ ప్రజాజ్యోతి జూన్ 27.ద**కామారెడ్డి జిల్లా దోమకొండ, బిబిపేట్ మండలాల్లో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి శుక్రవారం పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఆయన సొంత నిధులతో ప్రజల కోరిక మేరకు పనులు నిర్వహించి పలు ప్రారంభోత్సవాలు చేశారు. దోమకొండ మండలంలోని ముత్యంపేట్, దోమకొండ, సీతారాంపూర్, అంచనూర్ , బిబిపేట్ మండలంలోని ఇస్సానగర్, ఉప్పర్ పల్లి, బిబిపేట్, తుజాలు పూర్, మల్కాపూర్, యాడారం గ్రామాలలో పలు కుల సంఘాల భవనాలు, రేకుల షెడ్లు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ,ఆయా కుల సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## స్త్రీనిధి రుణాలు వందశాతం రికవరీ చేయాలి

**- అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విజయలక్ష్మి**





**నాగిరెడ్డిపేట్,జూన్ 27(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండలంలోని ఆయా గ్రామాల్లో స్త్రీనిధి రుణాలు వందశాతం రికవరీ చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విజయలక్ష్మి మండల సమాఖ్య సిబ్బందికి ఆదేశించారు.శుక్రవారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా మహిళా శక్తి పథకంలో భాగంగా నిర్వహిస్తున్న దుస్తుల కుట్టు కేంద్రాన్ని పరిశీలించారు.ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు రెండు జతల ఏక రూప దుస్తులు ఇవ్వాల్సి ఉండగా, మొదటి జత ఇప్పటికే ఇవ్వడం జరిగిందన్నారు.రెండవ జత మరో పది రోజుల్లో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సలహాలు సూచనలు చేశారు.సీసీల వారీగా స్త్ర నిధి రికవరీ,బ్యాంక్ లింకేజ్ అంశాల పైన సమీక్షించారు.రుణాల రికవరీ ఈ వారంలో ప్రగతి సాధించాలని వందశాతం రికవరీ ఉండేలా చర్యలు తీసుకోవాలని సీసిలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ నిది రీజినల్ మేనేజర్ కిరణ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు బేస్త శాంత, ఎపిఎం జగదీష్ కుమార్,సీసీ లు దత్తు, రమేష్,నారాయణ,రషీద్, సుజాత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవలెబుల్ ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలి

### – డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్



**మెదక్ జూన్ 27 : (ప్రజాజ్యోతి )** మెదక్ జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ పథకం కింద విద్యార్థులకు చెల్లించాల్సిన దాదాపు 1.70 కోట్ల ఫీజు బకాయిలను చెల్లించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు శుక్రవారం నాడు జిల్లా కలెక్ట కార్యాలయంలో,దళిత అభివృద్ధి శాఖ డిడి విజయలక్ష్మిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలో బెస్ట్ అవలెబుల్ పథకం కింద డే స్కాలర్, రెసిడెన్షియల్ లో విద్యార్థులు చదువుకుంటున్నారని వారికి గత మూడు సంవత్సరాలు ఫిజు బకాయిలు చెల్లించకపోవ డంతో విద్యార్థులు నరకయాతన పడుతున్నారన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలరోజులు గడుస్తున్న విద్యార్థులకు పాఠ్య,నొట్ పుస్తకాలను అందజెయలేదన్నారు. ఫీజులు చెల్లించాలని పాఠశాలల యాజమాన్యాలు తల్లిదండ్రలను విద్యార్థులను మానసికంగా వేధిస్తున్నారన్నారు. విద్యార్థులకు .బెస్ట్ అవైలేబుల్ పథకం కింద కొనసాగుతున్న ప్రైవేటు పాఠశాలలకు 1.70 కొట్ల పెండింగ్ ఫీజు బకాయిలను వెంటనే చెల్లించి, గత సంవత్సరం పిల్లలను తిరిగి అడ్మిషన్ చేసుకునే విధంగా చర్యలు తీసుకొవాలని కోరారు. పాఠ్యపుస్తకాలకు పాఠశాలల యాజమాన్యాలు 5 వేలకు పైగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజివ్,డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి హన్మకొండ దయాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ అరెస్టులతో ఉద్యమాలను

## ఆపలేరు గ్రామపంచాయతీ కార్మికులు

### – జిల్లా కార్యదర్శి ఆసిఫ్



**మనోహరాబాద్, జూన్ 27 ( ప్రజా జ్యోతి)** అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఎవరు ఆపలేరని వెంటనే ప్రభుత్వం దిగువచ్చి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం,నిర్వహిస్తున్న చలో కమిషనరేట్ కార్యక్రమాని భగ్నం చేయాలని లక్ష్యంతో సిఐటియు నాయకులను మనోహరాబాద్,పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేసి స్టేషన్కు తరలించారు. గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్,మండల అధ్యక్షులు శ్రీకాంత్, ఉపాధ్యక్షులు స్వామి, తెల్లవారు జామున అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల మెరుపు దాడులు

### – ఆరుగురు పేకాటరాయులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

### – నగదు 10 వేల 700 5 సెల్ ఫోన్లు 3బైకులు స్వాధీనపరచుకున్నారు: సీఐ రంగాకృష్ణ



**మనోహరాబాద్, జూన్ 27 ( ప్రజా జ్యోతి )** మెదక్ జిల్లా మనోహరాబాద్ గ్రామ శివారులో అల్లాపూర్ దగ్గర్లో పేకాట స్థావరాలపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. తూప్రాన్ సిఐ రంగా కృష్ణఆధ్వర్యంలో ఐదీ పార్టీ పోలీసులు సిబ్బందితో అశోక్ జైన్ వెంచర్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం మేరకు పేకాట రాయుళ్లపై ఒక్కసారిగా గురువారం రాత్రి మెరుపు దాడులు నిర్వహించగా ఆరుగురు పేకాటరాయుళ్లు దొరికారు. వీరి వద్ద నుంచి 10 వేల 700 రూపాయలు నగదు 5 సెల్ ఫోన్లు 3 బైకులు పోలీసులు స్వాధీనపరచుకొని వారిని పోలీస్ స్టేషన్కు తరలించారు. పేకాట ఆడుతున్న వారి వెంట బి ఆర్ ఎస్ మాజీ ఎంపీటీసీ ఉన్నట్లు సమాచారం. ఆరుగురి పేకాట రాయుళ్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రంగాకృష్ణ తెలిపారు.

## బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధం

### – అతిక్రమిస్తే రెండేళ్ల జైలు కే

### – జిల్లా పొగాకు నియంత్రణసూపెర్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి




**కల్హేర్. 27.జూన్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలో శుక్రవారం రాజీవ్ చౌక్, బస్టాండ్ కేంద్రంలో పొగాకు నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ర్యాలీ. ధూమపానం చేయడం వలన కలిగే అనర్థాలపై ప్రయాణికులతో ప్రతిజ్ఞ చేయించినారు. పలు కిళ్లీ కొట్టు దుకాణం యజమానుల తో సందర్శించి పొగాకు వాడకం వల్ల కలిగే అనర్థాలు పొగాకు తాగే వాళ్లకు వివరించారు సూపర్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి స్థానిక బస్టాండ్ పరిసర ప్రాంతాల నందు పొగాకు ఉత్పత్తులు వాడకుండా అవగాహన కల్పించడం జరిగింది బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధమని, అతిక్రమిస్తే జరిమానాతో పాటు రెండేళ్ల జైలు శిక్ష తప్పదని జిల్లా పొగాకు నియంత్రణ అధికారి విష్ణువర్ధన్రెడ్డి హెచ్చరించారు. బస్ స్టాండ్ పరిసర ప్రాంతంలో 18 సంవత్సరాలు పిల్లలకు పొగాకు వస్తువులు అమ్ముతుండగా పట్టుకొని షాప్ వారికి కోపట చట్టం 2003సెక్షన్ 6 బి ప్రకారము జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు ఈ ప్రదేశాల్లో, పరిసర ప్రాంతాల్లో ధూమపానం చేస్తున్న వారికిఅవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు, ప్రచారంపై ప్రభుత్వం నిషేధం విధించిందన్నారు. 18 ఏళ్లలోపు వారికి పొగాకు వస్తువులను అమ్మరాదని సూచించారు. విద్యాలయాల వద్ద 100 మీటర్ల వరకు ధూమపానం సేవించడం, ఉత్పత్తుల అమ్మకం నిషేధమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆర్టీ సిబ్బంది వైద్య సిబ్బంది ప్రయాణికులు ఇతరులు పాల్గొన్నారు.

## రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### – మెదక్ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు షేక్ మజహర్

**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అని మెదక్ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు షేక్ మజహర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది సమయానికి ఎరువులు అందుబాటులో ఉంచడం పంటలు వేసే సమయంలో రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయడం రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వడం అనేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని అన్నారు. ఇప్పటివరకు రైతుల కోసం,1,04 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు.సన్నాలకు బోనస్ 43 వేల కోట్ల ఖర్చు చేసిందని తెలిపారు. అలాగే ఉచిత విద్యుత్ కోసం 16 వేల కోట్లు వెచ్చించిందని రైతుల పంట రుణమాఫీ 21 వేల కోట్ల రూపాయలు కేటాయించి 25 లక్షల రైతుల కుటుంబాలకు అండగా నిలిచిందన్నారు. రైతు భరోసా కు 9 వేల కోట్ల కేటాయించడంతోపాటు పంట పండించే ప్రతి ఎకరానికి 6 వేల రూపాయలు చొప్పున అకౌంట్లో జమ చేయడం జరిగిందని అలాగే పంట నష్టం పరిహారానికి 260 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు.



## ఉపాధ్యాయుల సమస్యల పై సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డికి వినతి

### – ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఓటు హక్కును కల్పించాలి

### – ఎస్ జి టియు రాష్ట్ర అధ్యక్షులు మైపాల్ రెడ్డి – రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం



**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూన్ 27** ఎస్ జి టి యు తెలంగాణ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు కరివేద మైపాల్ రెడ్డి మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం నేతృత్వంలో ఉపాధ్యాయ ప్రమోషన్లు కల్పించే విషయం గూర్చి రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని శుక్రవారం ఆయన నివాసంలో కలిసి పలు ప్రాతినిధ్య అంశాల గురించి వినతి పత్రం సమర్పించడం జరిగిందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం అన్నారు. సమస్యల వివరాలు ఇలా ఉన్నాయి.విద్యాశాఖలో ఎస్ ఏ గా పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జిహెచ్ఎం ప్రమోషన్ తో పాటుగా ఎస్ జి టి లకు కూడా ఎస్ఏ ప్రమోషన్ మరియు పిఎస్ హెచ్ఎం ప్రమోషన్లు కల్పించాలని,10,000 పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి ఎస్ జి టి లకు బి.ఈడీ /డి.ఈడి కామన్ మెరిట్ ప్రకారం పదోన్నతులు కల్పించాలని, పండిత అప్గ్రేడేషన్ కంటే ముందున్న 1000 ఖాళీలను అర్హత కలిగిన ఎస్ జి టి లకు పదోన్నతి కల్పించాలని,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక , ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు ఓటు హక్కును కల్పించాలని ఆయన కోరారు.సమస్యల పరిష్కారంపై వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.వీటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు అశోక్ ,సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ , రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గణేష్ , రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి గోనె సత్యం, రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల తనిఖీకి ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి: టీఎస్ యుటిఎఫ్





**కల్హేర్. 27.జూన్. ప్రజా జ్యోతి...ఈ** సంగారెడ్డి జిల్లాలో టీఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో టీఎస్ యుటిఎఫ్ నారాయణఖేడ్ లో డివిజన్ స్థాయి సమావేశం బి.యేసప్ప జిల్లా కార్యదర్శి గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి జ్ఞాన మంజరి గారు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణ కోసం డిఈఓ, డిప్యూటీ ఇఒ, ఎంఈఓ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులను వినియోగించు కోవాలని, అవసరమైన చోట కొన్ని అదనపు పోస్టులను మంజూరు చేయాలని, ప్రత్యేక యంత్రాంగం ద్వారా మాత్రమే పర్యవేక్షణ చేపట్టాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ కోసం వినియోగించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించాలని, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల పర్యవేక్షణకు ఎంఈఓ అకడమిక్ పోస్టును అదనంగా సృష్టించాలని, ఉన్నత పాఠశాలల పర్యవేక్షణకు రెవెన్యూ డివిజనుకు ఒక ఉప విద్యాధికారిని నియమించాలని, అన్ని జిల్లాలకు రెగ్యులర్ డిఈఓ లను నియమించాలని. ఉపాధ్యాయులను తనిఖీ అధికారులుగా నియమిస్తే క్యాడర్ సమస్యలు, సీనియారిటీ సమస్యలు వస్తాయని, విద్యార్థులకు నష్టం జరుగుతుందని, లోగడ మండల రిసోర్స్ పర్సన్స్ గా ఉపాధ్యాయులను నియమించినప్పుడు వచ్చిన ప్రతికూల ఫలితాలను దృష్టిలో ఉంచుకొని మరొకసారి అటువంటి విఫల ప్రయోగాన్ని ఉపసంహరించుకోవాలని పారు కోరారు. జిల్లా అధ్యక్షులు అశోక్ మరియు ఉపాధ్యక్షులు కాశీనాథ్ జాదవ్ లు మాట్లాడుతూ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యోగుల పెండింగ్లో ఉన్న బిల్లులను క్లియర్ చేయాలని, పెండింగ్ %జూ%లను ప్రకటించాలని జిపి,%ఆ=జ% ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శులు యేసప్ప, మడవత్తి నరేష్, హరి సింగ్, డివిజన్ పరిధిలోని వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏసుదాస్ శ్రీరామ్ నాయక్, పెంటమ్మ ,పూత లాలాయి శశికళ ,సుమిత్ర, జ్యోతిర్లింగం రాములు, అంజయ్య, హనుమాన్లు, విఠల్, నర్సింలు, దేవి సింగ్, దేవదాసం, అప్పారావు, శ్యామ్ రావు, సర్దార్, యాదయ్య, రాజ్ కుమార్, శివనాయక్, రామ్లాన్ రాములు, గోవింద్,మారుతి రావు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పురోగతి

### – సీజనల్ వ్యాధులు పారిశుద్ధ్య పనులపై సమీక్ష సమావేశం

### – ఎంపీడీవో రమేష్ బాబు





**కల్హేర్ 27.జూన్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ ఎంపీడీవో రమేష్ బాబు ఆధ్వర్యంలో ఈ జి ఎస్. పారామితులకు సంబంధించి వారపు సమీక్ష సమావేశం నిర్వహించారు కార్మిక సమీకరణ నర్సరీ నిర్వహణ, గుంతలు %ఆ% తోటల పెంపకం మరియు ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని గుర్తించండి, తాగునీరు, పారిశుధ్య సమస్యల గురించి చర్చించారు మరియు పంచాయతీ కార్యదర్శి, టీ. ఏ., %శీూ%, ఈసీ/డిపిఓ. మరియు ఎంపీడీఓ. రమేష్ బాబు. నిజాంపేట, మరియు ఎంపీడీఓ కల్హేర్ నిజాంపేట సిబ్బంది అధికారులు ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వ్యసనం కుటుంబ సంబంధాలను నాశనం: మత్తువద్దు భవిష్యత్తు ముద్దు




**జహీరాబాద్, జూన్ 27( ప్రజా జ్యోతి న్యూస్ )** మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మత్తు వద్దు భవిష్యత్తు ముద్దు" అనే నినాదం పట్టణంలో డ్రగ్స్ మహమ్మారి యువతను, విద్యార్థులను, సామాజిక వర్గాలన్నింటినీ తన కోరల్లోకి లాక్కుంటోంది. ఈ వినతర పరిస్థితి దేశ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోంది. ఈ సమస్యను పాజిటివ్, నెగటివ్ కోణాల్లో లోతుగా విశ్లేషిస్తూ, దానికి పరిష్కార డ్రగ్స్ యువతను శారీరకంగా, మానసికంగా చిన్నాభిన్నం చేస్తాయి. ఆరోగ్యం క్షీణించి, తీవ్రమైన వ్యాధుల బారిన పడతారు. మానసిక స్థిరత్వం కోల్పోయి, ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలతో సతమతమవు తారు. నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం కోల్పోయి, ఆత్మహత్య ప్రయత్నాలు చేసే స్థాయికి వెళ్ళ వచ్చు.అదేవిధంగా సంబంధాల బీటలు డ్రగ్స్ వ్యసనం కుటుంబ సంబంధాలను నాశనం చేస్తుంది. తల్లిదండ్రులు, తోబుట్టు వులు, స్నేహితులతో సంబంధాలు దెబ్బతిం టాయి. అబద్ధాలు, దొంగతనాలు, నేరాలకు పాల్పడటం వల్ల విశ్వాసం పూర్తిగా కోల్పోతారు. అంతే కాకుండా డ్రగ్స్ బారిన పడిన యువత చదువుపై దృష్టి పెట్టలేరు. పరీక్షల్లో వైఫల్యాలు, కళాశాల నుండి బహిష్కరణలు వంటివి జరుగుతాయి. ఉద్యోగాలు కోల్పోవడం లేదా ఉద్యోగాలు పొందలేకపోవడం వల్ల వారి కెరీర్ నాశన మవుతుందని, తల్లిదండ్రులు, గురువుల మాట పెడచెవిన పెట్టే మంచి మాటలను, సూచన లను పెడచెవిన పెడుతున్నారు. వారి అనుభవం, మార్గదర్శకత్వాన్ని పట్టించుకో కుండా, తప్పుడు స్నేహాలు, తాత్కాలిక సంతోషాల కోసం




ప్రాకులాడుతున్నారు. ఇది వారి భవిష్యత్తుకు తీవ్ర నష్టం కలిగిస్తుంది. విద్యాసంస్థల చొరవ అవగాహనతో కూడిన విద్య పాఠశాలలు, కళాశాలలు కేవలం అకడమిక్ విద్యకే పరిమితం కాకుండా, డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలి. జీవిత నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, మానసిక ఆరోగ్యం పై తరగతులు నిర్వ హించాలి. ఒత్తిడిని ఎదుర్కొనే పద్ధతులు, సానుకూల దృక్పథంతో జీవితాన్ని ఎలా చూడాలో నేర్పించాలి. డ్రగ్స్ మహమ్మారిని ఎదుర్కోవడానికి సమా జంలోని ప్రతి ఒక్కరూ కుటుంబాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వం, పోలీసులు, మీడియా, మరియు సమాజం యువత ఒకటిగా నిలబడాలి ఇది కేవలం చట్టపరమైన సమస్య కాదు, సామాజిక, మానసిక, నైతిక సమస్య. ఐక్యతతో, నిబద్ధతతో పోరాడితేనే ఈ మహమ్మారిని అంతం చేయగలం మన యువత శక్తిని సరైన దిశలో మళ్ళించి, వారి బంగారు భవిష్యత్తును నిర్మించగలిగితేనే దేశం పురోగమిస్తుంది. రండి, "మత్తు వద్దు భవిష్యత్తు ముద్దు" అనే నినాదాన్ని నిజం చేద్దాం, బలమైన, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామని ప్రతి ఒక్కరూ కోరారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ సబ్ కోర్ట్ జడ్జ్ కవిత దేవి, అదే విధంగా జ్యుడిషియల్ కోర్ట్ జడ్జ్ ఖలీల్ మరియు జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్, ఏరియా ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ శేషు, జహీరాబాద్ పట్టణ, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు శివలింగం, హనుమంతు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోపాల్, మరియు ఆయా స్టేషన్లకు సంబంధించిన ఎస్సైలు, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలకు శంకుస్థాపన





**దోమ జూన్ 27 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ళ పథకం ద్వారా అర్హులైన పేదలకు ఇళ్ళు మంజూరు చేసి లబ్ధిదారులకు ఇటీవల ఇళ్ళ పట్టాలు పంపిణీ చేయడంతో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలకై మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో లబ్ధిదారులు మూలింటి శ్రీనివాస్, బైండ్ల తిరుమలయ్య, భూమి పూజ, మార్కింగ్ చేయడం జరిగింది. ఈ సంద ర్భంగా వారు స్థానిక ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ళ పథకం పేదవారికి వరం లాంటిదని,గ్రామంలో ఇళ్ళు లేని నిరుపేదలందరికీ విడతల వారిగా ఇళ్ళు మంజూరు అవుతాయని,ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ఎస్సీ ఎస్టీ లకు ఇంటి నిర్మాణానికి 6 లక్షలు, బిసిలకు 5 లక్షల రూపాయలు ఇస్తుందని తెలిపారు.అదేవిధంగా ఇళ్ళు నాణ్యతో నిర్మించుకోవాలని గ్రామ పంచాయితీ సెక్రటరీ సూచించారు.ఈ కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి రవీందర్ రెడ్డి,మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.ఆనంద్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి పర్యాటకులకు రూ. 6కోట్లతో త్రాగునీటి వసతి

**– శంకుస్థాపన చేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్**





**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 27(ప్రజాజ్యోతి):** అనంతగిరి స్వదేశీ దర్శన్ ప్రాజెక్టులో భాగంగా అనంతగిరి గుట్టపై పర్యాటకులకు త్రాగునీటి వసతి కల్పించడానికి రూ. 6 కోట్లతో నూతన త్రాగునీటి సరఫరా పథకంనకు వికారాబాద్ పురపాలక సంఘం పరిధిలోని కద్చర్ల గుట్టపై రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ మండలానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మరమ్మతుపనులు త్వరగా పూర్తి చేయాలి

**– అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**





**వికారాబాద్ ప్రతినిధి జూన్ 27 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ ఏరియా ఆసు పత్రిలో మరమ్మతుపనులను త్వరి తగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్య అధికారులకు సూచించారు. శు క్రవారంసాయంత్రం పట్టణ కేంద్రంలోని ఏరియా ఆసు పత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆసుపత్రి అవసర విభాగాలను ఏర్పాటు చేసుకొని ప్రజలకు వైద్య సేవలను అందించే విధంగా ఆసుపత్రి తీర్చిదిద్దుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారుల కు సూచించారు. ఆసుపత్రిలో మరమ్మత్తులు పంచాయతీ రాజ్ ఇఇ ఉమేష్ కుమార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం శివారెడ్డి పెట్ లో గల గోదామును జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పరిశీలించారు. నిరుపయోగంగా ఉన్నగోదాము కు సంబందించి మరమ్మత్తు పనులను పూర్తి చేసి ఉపయోగములోకి తీసుకు రావాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్ డిఆర్డిఏ శ్రీనివాస్, పిఆర్ఇఇ ఉమేష్, డాక్టర్ జ్యోత్స్న, తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్‌లో ఘనంగా చిత్రక ఫ్యాబ్రిక్స్ బోటిక్యూ ప్రారంభోత్సవం




**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 27 (ప్రజాజ్యోతి):** నాగార్జున సాగర్ జాతీయ రహదారి తుర్కయంజాల్ లోని హోండా షోరూం ప్రక్కన శుక్రవారం చిత్రక ఫ్యాబ్రిక్స్ అండ్ బోటి క్యు ను హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి చిత్రక ఫ్యాబ్రిక్స్ అండ్ బోటి క్యు నిర్వాహకులు తేజస్విని, సుకన్య, నరసింహారెడ్డిలతో కలసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ తుర్కయంజాల్ పరిసర ప్రాంతాల మహిళలు యువతులకు నాణ్యతతో కూడిన వస్త్రాలను అందరికీ అందుబాటు ధరల్లో అందించేందుకు నిర్వాహకులు తుర్కయంజాల్ లో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.అనంతరం నిర్వాహకులు తేజస్విని సుకన్య నరసింహారెడ్డి మాట్లాడుతూ నాణ్యతతో కూడిన ఫ్యాబ్రిక్స్ బోటి క్యు వస్త్రాలను సరసమైన ధరలకు అందించడం తమ ప్రత్యేకత అన్నారు.ఈ అవకాశాన్ని తుర్కయంజాల్ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి,టిపిసిసి కార్యదర్శి కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్,బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా రూరల్ అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్,నోముల దయానంద్ గౌడ్,కోషిక ఐలయ్య,బిజెపి పార్టీ నాయకులు బచ్చిగళ్ళ. రమేష్,పాండాల శ్రీధర్,బద్దం రవీందర్,గంగని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మార్గదర్శకాలు తప్పనిసరి

**– ఇండ్ల నమూనాలను పరిశీలించిన మున్సిపల్ అధికారులు**
**– లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లిస్తాం**
**– తాండూర్ హౌసింగ్ డిప్యూటీ డీఈ కలిమో దీన్**





**తాండూర్ జూన్ 27 ప్రజాజ్యోతి :** తాండూర్ సబ్ డివిజన్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని తాండూర్ సబ్ డివిజనల్ గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ డిఈ కలిమో దీన్ చెప్పారు. శుక్రవారం రోజు తాండూర్ మున్సిపల్ వార్డు అధికారులు, గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ డిఈ కలిమో దీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా మొదటి విడతగా (పైలట్ ప్రాజెక్టు కింద) తాండూరు మండలం చెనిగేశ్పూర్, పెద్దేముల్ మండలం మంబాపూర్, యాలాల మండలం తిమ్మాయిపల్లి, బషీరాబాద్ మండలం కాసిం పూర్ గ్రామాలను పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేయడం జరిగింది అన్నారు.మంజూరైనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేఘవంతంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ముక్యంగా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ పరిధిలో కూడా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయనుండడంతో మున్సిపల్ పరిధిలోని వార్డు అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నమూనాలను పరిశీలించిన తదుపరి ఇండ్ల నిర్మాణ పురోగతి విధానాన్ని వివరించడం జరిగిందన్నారు.

ప్రభుత్వ సూచనల ప్రకారం గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో కూడా ఒకే విధమైన ఇండ్ల నిర్మాణం ఉంటుందన్నారు. ఇండ్లు మంజూ రైన లబ్ధిదారులు ముందుగా ఇందిరమ్మ ఇల్లు సర్టిఫికెట్ తో పాటు బ్యాంకు, ఆధార్ కార్డులో ఒకే రకమైన అడ్రస్ పేర్లు ఉండే విదంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు . అంతే కాకుండా గ్రామ పంచాయతీ కార్యదర్శి సలహా మేరకు అన్ని పత్రాలను సరి చేసుకోవాలని చెప్పారు. పెద్దేముల్ ఇంచార్జి ఎంపీడీవో రతన్ సింగ్ తో కలిసి మండలంలోని రుద్రారం, గోపాల్ పూర్, తింసన్ పల్లి గ్రామాలలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను పరిశీలించామన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో పాల్గొని పలు సూచనలు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## మంతట్టి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసిన హౌసింగ్ ఏఈ షేక్ హుస్సేన్ అన్సారీ

**బషీరాబాద్ జూన్ 27 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండలం మంతట్టి గ్రామంలో శుక్రవారం రోజు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు మంగలి అరుణమ్మ భర్త శ్రీనివాస్ వారి ఇంటి స్థలంలో హౌసింగ్ ఏఈ షేక్ హుస్సేన్ అన్సారీ,ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ తలారి సురేష్ పంచాయతీ కార్యదర్శి అమృత్, ఆధ్వర్యంలో ఇంటి నిర్మాణానికి ముగ్గులు పోసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్స్ తలారి సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. ఆ మాట ప్రకారమే ఈరోజు గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇండ్లు కట్టుకోలేని స్తోమత లేని గ్రామీణ పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న బృహత్ పథకం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం అని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన



**ఇందిరమ్మ గ్రామ కమిటీ మెంబర్ తలారి సురేష్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అడిగిన వెంటనే మా గ్రామానికి 30 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగింది అదేవిధంగా నారాయణపూర్ మంతటి బీటీ రోడ్డుకు నిధులు మంజూరు చేసినందుకు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి మంతటి గ్రామం తరపు నుంచి ప్రత్యేక ధన్యవాదాలు అని ఇందిరమ్మ ఇళ్ల కమిటీ మెంబర్ తలారి సురేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్స్ ఎన్ అంజిలప్ప ,జి మోహన్ రెడ్డి, ఎన్ భూలక్ష్మి, మాలశిరీష, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ మొగులప్ప, శ్రీనివాస్, నరేష్,రాజు, జి నరేందర్, పి అంజిలప్ప, పి జగ్గప్ప, ఎన్ మహేష్, ఎం రాజు, నర్సింలు, గణేష్, పెంటప్ప, గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలి




**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 27 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రజానాట్యమండలి రంగారెడ్డి జిల్లా సమితి సమావేశం అబ్దుల్లాపూర్మెట్ మండల్ రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ 2 సిపిఐ ఆఫీస్‌లో శుక్రవారం రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ముచ్చపోతు రాము అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, ప్రజానాట్యమండలి జిల్లా ఇంచార్జ్ ముత్యాల యాదిరెడ్డి, అబ్దుల్లాపూర్మెట్ మండల సహాయ కార్యదర్శి అజ్మీర్ హర్సింగ్ నాయక్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి డి వేణుగోపాల చారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పల్లె నరసింహ మాట్లాడుతూ సమగ్ర సాంస్కృతిక విధానం ప్రకటించాలని రాష్ట్రస్థాయి కళాకారుల సదస్సు జరుగుతుందని పల్లె నరసింహ తెలిపారు.ఈనెల 30న జరిగే సదస్సులో కవులు కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని, ఉద్యమ కళాకారులకు సారథిలో ఉద్యోగాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిల్లల చదువులకు ప్రయాణాల్లో రాయితీలు ప్రకటించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో కళాకారులకు కోట ఇవ్వాలని క్రీడాకారుల మాదిరిగా కళాకారులకు సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు,ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా కళాకారుల తీర్మానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈనెల 30న జరిగే సదస్సులో రంగారెడ్డి జిల్లా కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్యాల యాది రెడ్డి మాట్లాడుతూ కళాకారులు తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రథమ పాత్ర పోషించారని భారత కమ్యూనిస్టు పార్టీ ఏ పోరాటంలో నైనా కళాకారుల పాత్ర ముందుంటుందని ప్రజా నాయకుడు ఏ మీటింగ్ పెట్టి మాట్లాడాలన్నా ముందుగా కళాకారులు తమ పాటలతో ప్రజలను ఉర్రూతలూగించి కూర్చోబెట్టిన తర్వాతే నాయకుని ప్రసంగం ఉంటుందని కొనియాడారు. తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారులకు ఎల్లవేళలా వారికి సంబంధించిన డప్పులు, బట్టలు, చీరలు, గజ్జలు రకరకాల వస్తువులు తీసుకోవడానికి ప్రజానాట్యమండలి ఇన్చార్జిగా నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వాగ్దానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పగడాల మహేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు డి భాస్కర్, కోలాట బృందం నాయకులు అడిమాయ్య, శ్రీకాంత్, సావిత్రి, మంగ, శైలజ, మల్లేష్, మరియు కళాకారులు, కళాభిమానులు పాల్గొన్నారు.

## నేడు పెద్ద అంబర్ పేట్ నూతన ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ భవనం ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 27 (ప్రజాజ్యోతి) :** రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట్ నూతన ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ భవనాన్ని కుంట్లూరు రోడ్డులోని సూర్య నగర్ కాలనీలో నేడు ఉదయం 10 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని స్టేషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జంగం ధన్వంత్ రెడ్డి తెలిపారు. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి ఎస్.ఉజ్వల రెడ్డి,రంగారెడ్డి జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ సి నారాయణ రెడ్డి ఆహ్వానం మేరకు ఎక్సైజ్ పర్యాటకం సాంస్కృతిక పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభిస్తారని, విశిష్ట అతిధులుగా విశిష్ట అతిథులుగా తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇండస్ట్రీస్ కామర్స్ శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, సమాధ్యక్షులుగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రిన్సిపల్ సెక్రటరీ రెవిన్యూ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సయ్యద్ అలీ మూర్తాజా రిజ్వి సయ్యద్ అలీ మూర్తాజారిజ్వి, ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ హరి కిరణ్, డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ శానవాజ్ ఖాసీం, డిప్యూటీ కమిషనర్ దశరథ, అసిస్టెంట్ కమిషనర్ కిషన్, శాసనమండలి సభ్యులు తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## సిపిఐ మహేశ్వరం మండల సహాయ కార్యదర్శిగా దార్ల.బ్రహ్మాచారి



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 27 (ప్రజాజ్యోతి) :** సిపిఐ మహేశ్వరం, కందుకూరు మండలాల మహాసభ శు క్రవారం మహేశ్వరం నియోజకవర్ మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని ఎస్విజే ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యదర్శి పాలమాకుల జంగయ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి,రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు,మహేశ్వరం నియోజకవర్గం కార్యదర్శి బి దత్తు నాయక్ విచ్చేసి మహేశ్వరం మండలం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.మహేశ్వరం మండలం కార్యదర్శిగా పి. దేవేందర్ గౌడ్,గత 30 సంవత్సరాలుగా సిపిఐ పార్టీలో సామాన్య కార్యకర్తగా అడుగుపెట్టి సిపిఐ పార్టీకి తన వంతు సేవలందించిన దార్ల.బ్రహ్మాచారి సేవలను గుర్తించిన సిపిఐ నాయకులు మహేశ్వరం మండలం సిపిఐ సహాయ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు.నూతన కమిటీలో 21 మంది కౌన్సిల్ సభ్యులు,9 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ మహేశ్వరం మండలం సహాయ కార్యదర్శి గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన దార్ల. బ్రహ్మాచారి మాట్లాడుతూ సిపిఐ పార్టీ నాయకులు తన సేవలు గుర్తించి తనపై నమ్మకంతో తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నెరవేర్చుతానని అన్నారు. మహేశ్వరం మండలంలో సిపిఐ పార్టీ కార్యకర్తలను ఏకం చేసి సిపిఐ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.తన ఎన్నికకు సహకరించిన సిపిఐ నాయకులు పాలమాకుల జంగయ్య, ఆందోజు రవీంద్ర చారి, పానుగంటి పర్వతాలు, బి.దత్తు నాయక్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, జూన్ 27 (ప్రజాజ్యోతి):** శేరిలిం గంపల్లి నియోజకవర్గం శేరిలింగంపల్లి డివిజన్‌లో గల ఆదర్శనగర్, ప్రశాం తినగర్, బాపునగర్‌లలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఇంజనీరింగ్ విభాగం అధికారులు, స్థానిక నాయకులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొ రేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీ లించారు. సీసీ రోడ్డు పనులను పరిశీలిం చడంతో పాటు స్థానికంగా పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.డివిజన్ లో డ్రైనేజ్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించమని బస్తీలలో డ్రైనేజీ సమస్య ఉన్న చోట ప్రజలకు ఇబ్బంది కలగకుండా పరిష్కరించాలని,ఆ తర్వాతే సీసీ రోడ్డు పనులను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.కార్పొరేటర్ మాట్లాడుతూ.. సీసి రోడ్డు పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెలుకురావాలని అధికారులకు సూచించారు. నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేపట్టాలన్నారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ద్యేయంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, ఆదర్శ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, అడ్వకేట్ శ్రీనివాస్, నర్సింహారెడ్డి, రమేష్, అశోక్, పవన్ దుర్గా మాత టెంపుల్ కమిటీ మెంబర్స్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**– షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ – 15, 21వ వార్డుల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం**





**నందిగామ, జూన్ 27(ప్రజాజ్యోతి) :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పట్టణంలోని 15, 21వ వార్డులలో మున్సిపల్ సాధారణ నిధులు 25 లక్షల రూపాయల విలువ గల సిసి రోడ్డు పనులకు శుక్రవారం భూమి పూజ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల చేతుల్లో అభివృద్ధికి నోచుకోని అన్ని ప్రాంతాలను యుద్ధ ప్రాతిపాదికన అభివృద్ధి చేయాలని ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. గతంలో కూడా ఎన్నికల ముందు,ఎన్నికల తరువాత పర్యటించిన క్రమంలో నా దృష్టికి వచ్చిన అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజీ, విద్యుత్తు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అధికార యంత్రాంగం కలిసికట్టుగా ముందుకు వెళ్తుందని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అట్టడుగు వర్గాలకు అండగా ఉండాలని అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, స్థానిక కాంగ్రెస్ నాయకులు అగ్గనూర్ బస్వం, జ్ఞుమద్ ఖాన్, మహమ్మద్ ఇబ్రహీం, రాజేందర్ రెడ్డి, అందే మోహన్ ముదిరాజ్, మహబూబ బేగం, కొప్పునూరి ప్రవీణ్, మురళీ మోహన్ (అప్పి), మన్నే రవి, జగదేశ్,వాసు, యదయ్య, మహబూబ్, బచ్చలి నరేష్, శ్రీహరి గౌడ్,శ్రీశైలం గౌడ్, బలరాజ్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మెహముదా బేగం, కట్ట వెంకటేష్ గౌడ్, మాధువలు యాదవ్,మంగ అశోక్,రవితేజ, దిలీప్, లింగారెడ్డి గూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ ఆధ్వర్యంలో మహానంది అవార్డుల ప్రధానం

కరీంనగర్ బ్యూరో, జూన్ 27, (ప్రజాజ్యోతి)
మా తెలంగాణ ఆల్ మ్యారేజ్ బ్యూరో ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం అసోసియేషన్ 3వ వార్షికోత్సవం సందర్భంగా మా తంబ మహానంది అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం కరీంనగర్ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమంలో మొదటగా ఉదయం బోనాల ఉత్సవం స్థానిక వెంకటేశ్వర ఆలయం నుండి పెద్ద ఎత్తున మహిళలు




అసోసియేషన్ సభ్యులు ర్యాలీగా డబ్బు చప్పులు, నాట్యాలతో ఊరేగింపుగా బోనాలతో శివాలయం లో అమ్మవారికి బోనం సమర్పించడం జరిగింది. అనంతరం శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయ ఫంక్షన్ హాల్ లో మహానంది అవార్డుల ప్రధాన ఉత్సవం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ముఖ్య అతిధుల నడుమ అవార్డు గ్రహీతలకు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎసిపి గంగాధర్ హాజరై అవార్డు గ్రహీతలకు వారి చేతుల మీదుగా అవార్డు లు ఇవ్వడం జరిగింది. అంగరంగ వైభవంగా జరిగిన ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి పెద్ద ఎత్తున సభ్యులు,ప్రజలు హాజరైనారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యఅతిథులు అందరికీ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఏసిపి గంగాధర్, జిల్లా బిజెపి ఇంచార్జ్ దుబాల శ్రీనివాస్, స్థానిక మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చల్లా శంకర్, స్థానిక కార్పొరేటర్ నరసన్న, మరియు అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ రాదండి వెంకటేష్, రాష్ట్ర అధ్యక్షులు కనపర్తి మురళి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్ది మహేష్, రాష్ట్ర సలహాదారు కారంగుల చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్య నిర్వహణ అధికారి కంకణాల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి జక్కని మచ్చయ్య, గౌరవ అధ్యక్షులు గంద్ర నరసింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడెపు సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు బో డ్ల మారుతి, ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి శ్రీనివాస్, తదితరులు మీ

## విలేకరులపై దాడి అప్రజాస్వామికం

**- జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నేతల ఖండన**

రామగిరి, జూన్ 26 (ప్రజాజ్యోతి) :
ఇటీవల ములుగు జిల్లా జర్నలిస్ట్ శ్రీకాంత్ రెడ్డి (ఆంధ్రజ్యోతి), మంచిర్యాల జిల్లా మందమ్మర్రి విలేకరి వేణు (సూర్య పత్రిక)లపై జరిగిన దాడి ఘటనలు ప్రజాస్వామ్య విలువలకు పూర్తిగా విరుద్ధమని పెద్దపల్లి జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, మీడియా స్వేచ్ఛపై జరుగుతున్న దాడులను తక్షణమే ఆపాలని వారు శుక్రవారం సెంటినరీ కాలనీలో




నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వాన్ని, పోలీసులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఐజేయూ జిల్లా సహాయ కార్యదర్శి జ్యోతుల ప్రవీణ్ కుమార్, ఈసీ సభ్యుడు చింతం కిరణ్ కుమార్ మాట్లాడుతూ, విలేకరులు నిష్పక్షపాతంగా తమ విధిని నిర్వహిస్తుంటే వారిపై శారీరక దాడులు చేయడం, బెదిరింపులకు దిగడం వంటి చర్యలు ప్రభుత్వ పాలన వైఫల్యానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. ఇటువంటి దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులెవరో గుర్తించి చట్ట ప్రకారం శిక్షించాలని, ప్రభుత్వాన్ని, పోలీసులను వారు కోరారు. ఇప్పుడు మౌనంగా ఉంటే, రేపు మిగిలిన విలేకరులపై కూడా ఇదే విధంగా దాడులు జరుగుతాయనీ, ఇది పత్రికా స్వేచ్ఛపై మూకుమ్మడి దాడిగా మేము చూస్తున్నామని వారు తీవ్రంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఐజేయూ కమిటీ అన్ని మండల యూనిట్లను, విలేకరులను సంఘీభావంతో నిలవాలని, అవసరమైతే ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చింది. విలేకరుల హక్కులను కాపాడుకోవడం, వారి భద్రత కోసం పోరాడటం మీడియా సంఘాల%ఎశ్రీ% కర్తవ్యం అని స్పష్టంగా పేర్కొన్నారు.,

## రోడ్డు పనులను అడ్డుకున్న రైతులు

కోనరావుపేట:జూన్.27(ప్రజా జ్యోతి) కోనరావుపేట మండలం మంగళపల్లిలో రైతులు రోడ్డు పనులను అడ్డుకున్నారు.సుద్దాల క్రాస్ రోడ్డు నుండి మంగళపల్లి వరకు చేపట్టిన తారు రోడ్డు పనుల్లో భాగంగా చేపట్టిన కల్వర్టు పనులను మంగళపల్లి రైతులు అడ్డుకున్నారు.సుద్దాల, మంగళపల్లి గ్రామాల మధ్య ఉన్న కల్వర్టు ను తొలగించి గతంలో కంటే భారీగా లోతులో భారీ పైపులను వేయడం వల్ల తమ పంట పొలాలు కొట్టుకుపోతాయని రైతులు వాపోయారు.గతంలో ఉన్న కల్వర్టు వల్ల భారీ వర్షాలతో తమ పంటలు నష్టపోయామని మరింత లోతులో భారీ పైపులను వేయడం వల్ల తమ పంటలు చేతికి రాలేవని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న కల్వర్టు మాదిరిగా నిర్మిస్తే వర్షాకాలంలో వరద నీరు మంగళపల్లి బతుకమ్మ కుంట నుండి మారుపాక చెరువులోకి వెళ్తాయని అన్నారు. అలా కాకుండా కాంట్రాక్టర్ కల్వర్టు పనులతో సుమారు 40 ఎకరాల్లో పంటలు నీళ్లలో కొట్టుకపోతాయని రైతులు వాపోయారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందించి రైతులకు నష్టం జరగకుండా కల్వర్టు పనులను చేపట్టాలని కోరారు.



# రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

**9రోజుల్లో 9వేల కోట్ల రైతు భరోసా నిధులు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది**

**కేవలం కొడిమ్యాల మండలంలో సుమారు12వేల మంది రైతులకు 13కోట్ల రైతు భరోసా నిధులు**

**రైతు భరోసా విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

కొడిమ్యాల,జూన్ 27,(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని,తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం



గతంలో ఎన్నడూ లేని విధంగా రైతుల ఖాతాల్లో తొమ్మిది రోజుల్లో రూ. 9వేల కోట్ల నిధులు జమ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని రైతు భరోసా విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నాడు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి బస్టాండ్ నుండి అంగడి బజార్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 9 రోజుల్లో 9వేల కోట్ల రైతు భరోసానిచ్చి రైతన్నకు,వ్యవసాయానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.కేవలం కొడిమ్యాల మండలంలోనే సుమారుగా 12వేల మంది రైతులకు సుమారుగా 13కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు జమచేయడం జరిగిందని పేర్కొన్నారు. 25లక్షల రైతాంగానికి 21వేల కోట్ల రుణమాఫీ చేసిందని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వ్యవసాయ రంగానికి లక్ష కోట్లకు పైగా ఖర్చు పెట్టిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు.గతంలో పాలించిన బీఆర్ఎస్ 8లక్షల కోట్లు అప్పు చేసినప్పటికి ఏ ఒక్క సంక్షేమ పథకం ఆగిపోవద్దనే ఉద్దేశ్యంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత కరెంటు,సన్న రకం వడ్లకు 500బోనస్ కల్పించిందని అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా60వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని,ఖాళీగా ఉన్న 2లక్షల ఉద్యోగాలను పూర్తి స్థాయిలో భర్తీ చేస్తామన్నారు.రానున్న రోజుల్లో ఎన్నికల్లో వాగ్దానం చేసిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటి అమలు చేసి రాబోయే ఎన్నికల్లో ప్రజల మద్దతు కోరుతామని తెలిపారు.రైతును రాజును చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు పోతుందని పేర్కొన్నారు.ప్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగరావు,ఏయంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,చొప్పదండి ఏయంసి ఛైర్మన్ కొత్తూరి మహేష్,ఏయంసి డైరెక్టర్ బర్ల లింగయ్య,నాయకులు చిలివేరి నారాయణ,ముత్యం శంకర్,గాజుల అజయ్,గోల్కొండ రాజు,గాజుల శంకర్,తాళ్లపెల్లి అంజయ్య,కమలాకర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, అంతడుపుల జలెందర్,చిర్ర చింటూ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమార్కుల కబంధహస్తాల్లో ప్రభుత్వ భూములు

- **అమ్యమ్యాలు తీసుకున్న అధికారుల అండ**
- **ఫిర్యాదులు చేసిన ఫలితం శూన్యం**
- **శనిక్కుంట లో మినీ స్టేడియం ఏర్పాటుకు వినతి**

చొప్పదండి, జూన్ 27 ( ప్రజా జ్యోతి):

చొప్పదండి పట్టణంలో కోట్లాది రూపాయల విలువ వేసే ప్రభుత్వ భూములు కబ్జాకు గురైనాయి. వీటిపై పట్టించుకునే నాథులే కరువయ్యారు. బ్రాహ్మణ కుంట, శనక్కుంట, కుడి చెరువు, రాముని చెరువు ఇలా కాదేది కబ్జాకు అనర్హం అన్నట్టుగా అక్రమార్కులు కబ్జాలు చేశారు. కుడి చెరువులో కొందరు చెరువులోకి చొచ్చుకు వచ్చి గృహ నిర్మాణాలు చేశారు. బ్రాహ్మణ కుంటలో సైతం శిఖం భూమిని కబ్జా చేసి ప్లాట్లు చేసి కోట్ల రూపాయలు సంపాదించారు. దీనిపై సంబంధిత రెవెన్యూ అధికారులకు, నీటిపారుదల శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసిన చర్యలు శూన్యం. కంచే చేను మేసినట్లుగా అధికారులే అండగా ఉండి కబ్జాదారులకు మద్దతు పలకడంతో చర్యలు తీసుకోవడం లేదు. ఎన్నిసార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన, హైదరాబాద్ వెళ్లి ప్రజా పాలనలో దరఖాస్తులు సమర్పించిన ఇంతవరకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇదేవిధంగా రాముని చెరువు కూడా కబ్జాకు గురైంది. ఎవరికి అందినంత వారు అక్రమంగా ఆక్రమించుకొని వ్యవసాయం చేసుకుంటున్నారు. ఇదేవిధంగా 42 ఎకరాల విస్తీర్ణం ఉన్న శనక్కుంట కూడా కబ్జాల పాలయింది. ఎవరికి వారే ఎవరికి వీలైనంత వారు ఆక్రమించుకున్నారు. అక్రమ కబ్జాలపై రెవెన్యూ అధికారులు కానీ, నీటిపారుదల శాఖ అధికారులు గానీ స్పందించిన



దాఖలాలు అసలే లేవు. పైగా వాళ్లే అండగా ఉండి లక్షల రూపాయల అమ్యమ్యాలు తీసుకొని ప్రోత్సహించినట్లు తెలుస్తోంది. మాది ఇన్నేళ్ళ రాజకీయ చరిత్ర మాది అన్నేళ్ల రాజకీయ చరిత్ర అంటూ డబ్బాలు కొట్టుకునే నాయకులు కూడా అక్రమార్కులకు అండగా ఉండడం శోచనీయం. ప్రభుత్వ ఆస్తులను కాపాడే బాధ్యత ఆ నాయకులకు లేదా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పైగా వాళ్లే అక్రమార్కులకు అండగా నిలవడం ఏంటి అని నిలదీస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కుడిచెరువుపై ఏర్పాటు చేయవలసిన మినీ ట్యాంక్ బండ్ రేవల్లికి తరలినట్లు ఆరోపణలు ఉన్నాయి. కుడి చెరువు శిఖం భూమి అక్రమ ఆక్రమణదారులే ట్యాంక్ బండ్ ఏర్పాటు కాకుండా అడ్డుపడ్డట్లు అప్పట్లో ఆరోపణలు వినిపించాయి. ఎట్టకేలకు కుడి చెరువు పై మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటు అయినప్పటికీ రేవెల్లి స్థాయిలో లేదని పలువురు విమర్శిస్తున్నారు. రుక్మాపూర్ లో కూడా లెదర్ పార్క్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పలువురు కబ్జారాయుల్లు కబ్జా చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు కబ్జాలపై దృష్టి సారించి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతున్నారు.
మినీ స్టేడియం ఏర్పాటు చేయండి
42 ఎకరాల విస్తీర్ణమున్న శనెక్కుంట ను కబ్జాదారుల నుండి కాపాడి మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం ఉన్న జెడ్పిహెచ్ఎస్ (బాలురు) గ్రౌండ్ నే ఆటపాటలకు, సభలు సమావేశాలకు, వాకింగ్ ట్రాక్ కు ఉపయోగిస్తున్నారు. అయితే స్థలం సరిపోవటం లేదు. శనిక్కుంట అయితే గ్రౌండ్ విశాలంగా ఏర్పాటు చేసుకోవచ్చని, పార్కు కూడా ఏర్పాటు చేయవచ్చునని, దేవాలయాలకు సమీపంలో ఉన్నందున ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

# మోటారు సైకిళ్ల దొంగల ముఠా అరెస్టు

- **వాహన తనిఖీల్లో ఆరుగురు పట్టివేత**
- **నిందితుల నుండి 33 మోటార్ సైకిళ్లు స్వాధీనం**
- **కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం**

కరీంనగర్ క్రైం,జూన్ 27,ప్రజాజ్యోతి:

కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడిన ఆరుగురు దొంగలను అరెస్ట్ చేసి,వారి నుండి మొత్తం 33 బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం తెలిపారు.శుక్రవారం కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం వివరాలను వెల్లడించారు,కరీంనగర్ టూ టౌన్ పరిధిలోని పద్మనగర్‌లో టూ టౌన్,సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా శుక్రవారం ఉదయం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా,రెండు మోటార్ సైకిళ్ళపై ట్రిపుల్ రైడింగ్ లో వెళ్తున్న ఆరుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు.వారిని అదుపులోకి తీసుకుని విచారించగా,వీరు కరీంనగర్ కమీషనరేట్ సిరిసిల్ల జిల్లా పరిధిలో మొత్తం రూ.12 లక్షల 27వేల రూపాయల విలువగల,33 మోటార్ సైకిళ్లను దొంగిలించినట్లు తేలింది.ఈ దొంగతనాలకు సంబంధించి మొత్తం ఆరు పోలీస్ స్టేషన్లలో 22 కేసులు నమోదు చేసినట్లు పోలీస్ కమీషనర్ వెల్లడించారు.పట్టుబడిన నిందితులలో పంతుల నవీన్ (24),పెంటి బాలు (24),పెద్ది నాగరాజు (29),చిందం సాయి ప్రసాద్ (24),తోట మధు (28),కుంబాల సురేష్ (35)లు ఉ






న్నారు,పోలీస్ స్టేషన్ల వారీగా కేసుల సంఖ్య,స్వాధీనం చేసుకున్న బైక్‌ల వివరాలు ఇలా ఉన్నాయి,కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ 06 కేసులలో 11 బైక్‌లు.కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ 08 కేసులలో 09 బైక్‌లు.కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ 01 కేసులో 01 బైక్.కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ 02 కేసులలో 02 బైక్‌లు,కరీంనగర్ కొత్తపల్లి పోలీస్ స్టేషన్ 03 కేసులలో 03 బైక్‌లు.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పోలీస్ స్టేషన్ 02 కేసులలో 02 బైక్‌లు.సరైన వివరాలు లేని 05 బైక్‌లు స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు.ఈ అరెస్టులతో మోటార్ సైకిల్ దొంగతనాలకు అడ్డుకట్ట పడిందని, ప్రజలు తమ వాహనాల భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమీషనర్ సూచించారు.ఈ నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన టౌన్ ఏసీపీ వెంకటస్వామి,టూ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి , సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ ఇన్స్పెక్టర్ వన్ టౌన్ జాన్ రెడ్డి త్రీ టౌన్,ఇతర సిబ్బందికి పోలీసు కమీషనర్ రివార్డు అందజేసి అభినందించారు.

## గ్రామపంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్టు

బీర్ పూర్, జూన్ 27, (ప్రజాజ్యోతి)
హైదరాబాద్‌లోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ముట్టడికి



పారిశుధ్య కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం పిలుపునిచ్చిన సందర్భంగా, గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించకపోవడంతో పాటు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం బహిరంగ సభకు తరలి వెళ్తున్న జీపీ కార్మికులను[illegible]ర్ పూర్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వం గత కొన్ని నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదని, తమ సమస్యల సాధన కోసం హైదరాబాద్ తరలి వెళ్తున్న తమను పోలీసులు అరెస్టు చేయడం తగదన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు బేతి లచ్చన్న , ఎం.డి నదీమ్, పుదూరి గంగాధర్, మంద రమేష్, గొర్ల గోపాల్, నర్సయ్య,[illegible]కాస్ [illegible]దితరులు ఉన్నారు.

## సూర్య దేవాలయం లో ఘనంగా కుంకుమ పూజలు

జగిత్యాల టౌన్, జూన్27, ప్రజాజ్యోతి:
జగిత్యాల పట్టణంలోని చింతకుంట సమీపంలో కొలువైన వున్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం 2025 జూన్ 27, జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, విదియ పర్వ దినం పురస్కరించుకొని,అమ్మవారికి కుంకుమార్చన,లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు.మాతలు అమ్మ వారికి ఒడిబియ్య%శీ%సమర్పించారు తదుపరి కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ లో ఒక్కరిని ఎంపిక చేసి వారికి



అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి శుక్రవారం అమ్మవారి ప్రసాధంగా మాతలకు సమర్పించబడతాయని తెలిపారు భక్తులు అందరు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించగలరని కోరారు.
ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, అర్చకుల,చిలుకముక్కు నాగరాజు, , మహిళా సమితి సభ్యులు జయశ్రీ, అన్నపూర్ణ 'తదితరులు పాల్గొన్నారు.

## పిఎం పోషన్ లను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి

జగిత్యాల టౌన్, జూన్ 27,ప్రజాజ్యోతి
"పీఎం పోషణ్ "తనిఖీ చేసిన డిఈఓ కె. రాము జిల్లాలోని పిఎం పోషణ్ అమలు గూర్చి అధికారులు అన్ని పాఠశాలలో తనిఖీ చేయవలసిందనే జిల్లా కలెక్టర్ సూచనల ప్రకారం శుక్రవారం రోజున జగిత్యాల కేంద్రంలోని బీసీ బాలికల కళాశాల హాస్టల్ నందు జిల్లా విద్యాధికారి శ్రీ కె రాము సందర్శించి అక్కడ ఉన్నటువంటి వంటగదిని ,వంట సరుకులు స్టోర్ రూం ను, వంట సరుకుల నాణ్యతను, విద్యార్థులు భోజనం చేసే హాలును



పరిశీలించారు .వంట నిర్వాహకులకు పలు ప్రశ్నలు వేసి వంట సరుకుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, తగు జాగ్రత్తలు వహించాలని, ఒకవేళ సరుకులు నాణ్యత లేనట్టు అయితే వాటిని ఉపయోగించవద్దని తెలిపారు. నూతన మెనూ ప్రకారమే భోజనం నిర్వహిస్తున్నారా లేదా అని విద్యార్థులను , నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు .భోజన సమయంలో విద్యార్థులచే కలిసి కూర్చుని భోజనం చేసి నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్ గదులు ,చుట్టూ ఉన్న పరిసరాలను కూడా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేటట్లు జాగ్రత్త వహించాలని సూచించారు.

### ఆరోగ్య మహిళా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కరీంనగర్ రూరల్,జూన్ 27,ప్రజాజ్యోతి:
మహిళలు ఆరోగ్య మహిళ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ అన్నారు.శుక్రవారం కరీంనగర్ రూరల్ మండలం ఎలాబోతారం గ్రామంలో నిర్వహించిన ఆరోగ్య మహిళ కేంద్రాన్ని డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక రక్తపోటు,షుగర్ వ్యాధి నిర్ధారణ అయిన వారు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా ఇస్తున్న మందులను వాడుకోవాలని అన్నారు.అనంతరం అక్కడే స్కూల్ ప్రాంగణంలో ఒక మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సుధా,పిఒ ఎంసిహెచ్ డాక్టర్ సన జవేరియా,జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి,చామనపల్లి వైద్యాధికారి డాక్టర్ మనోహర్,సిడిపిఓ సబిత వారి సిబ్బంది,జిల్లా అధికారులు,చామనపల్లి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



# జూన్29న ఉచిత మెగా వైద్య శిబిరం... డాక్టర్ కట్టా శివాజీ.

సత్తుపల్లి జూన్27(ప్రజా జ్యోతి).



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ 29న తారీఖున మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయుచున్నట్లు ఐ ఎం ఏ అధ్యక్షులు, సత్యవతి కంటి ఆసుపత్రి అధినేత డాక్టర్ కట్టా శివాజీ శుక్రవారం తెలియజేశారు. జూలై 1న డాక్టర్స్ డే సందర్భంగా సామాన్యులకు ఉచిత వైద్యం అందించే ధోరణిలో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయుచున్నాము అని,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఇతర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉచితంగా పరీక్షల నిర్వహించి, మందులు అందజేస్తామని అన్నారు. ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00గంటల వరకు జనరల్ మెడిసిన్,జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్స్,పీడియాట్రిక్స్, హస్తమాలజీ,డెర్మటాలజీ, డెంటిస్ట్,ఈ.ఎన్.టి వంటి ప్రముఖ వైద్యులు పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. కావున నియోజకవర్గంలోని ప్రజలందరూ,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# దివ్యాంగుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

నేలకొండపల్లి, జూన్ 27 ప్రజా జ్యోతి :

దివ్యాంగుల హక్కుల సాధన కోసం క్షేత్ర స్థాయి లో ఉద్యమించాలని భారత తెలంగాణ దివ్యాంగుల సమితి, టీడీ జేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య పిలుపునిచ్చారు. మండలం లోని పైనంపల్లి లో శుక్రవారం దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... దివ్యాంగులు ఎదుర్కుంటున్న ప్రధాన సమస్యల పై ఉద్యమాలకు సిద్ధం కావాలని



సూచించారు. గతంలో సంఘం చేసిన ఆందోళనలు స్ఫూర్తిదాయకం అన్నారు. ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం పథకంలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని పార్టీలు దివ్యాంగులకు సీట్లు కేటాయించాలని కోరారు. మండల కేంద్రం పోరాడి కార్యాలయం నిర్మాణం కోరకు స్థలం సాధించామని పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో భవనం నిర్మాణం కోరకు సమిష్టిగా కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, సంఘం జేఏసీ నాయకులు రామకృష్ణ, చారీ, వెంకటేశ్వర్లు, సైదా, బ్రహ్మం, సఫియా, రాము, భద్రయ్య, వెంకన్న, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో మరోమారు పట్టు సాధించాలి.

## సొసైటీ చైర్మన్ గూడవల్లి రాంబ్రహ్మం.

నేలకొండపల్లి, జూన్ 27 ప్రజా జ్యోతి :

స్థానిక సంస్థల ఎన్నికలలో నేలకొండపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ తో పాటు, ఎంపీటీసీ స్థానాలను కాంగ్రెస్ మరో మారు విజయం సాధించి పట్టు సాధించాలని సొసైటీ చైర్మన్ గూడవల్లి రాంబ్రహ్మం సూచించారు. మండల కేంద్రంలో మంత్రి క్యాంపు కార్యాలయం లో శుక్రవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు...నేలకొండపల్లి మేజర్ పంచాయతీ కాంగ్రెస్ కు కంచుకోట అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చేసిన అభివృద్ధి పనులను ఇంటింటా తిరిగి వివరించాలని సూచించారు. మేజర్ పంచాయతీ సర్పంచ్



పాటు, మూడు ఎంపీటీసీలు భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించేలా పని చేయాలని సూచించారు. ప్రతీ కార్యకర్త –సైనికుల్లా ముందుకు సాగాలని సూచించారు. ఇక నుంచి ప్రతీ రోజుకాంగ్రెస్ పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. వార్డుల వారీగా ముఖ్యలతో సమావేశం నిర్వహించి, ఎన్నికలకు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ గుడిపాటి ముక్కంటి, పార్టీ నాయకులు గుండా బ్రహ్మం, వీరభద్రం, కైలాసపు వెంకటేశ్వర్లు, రాంబాబు, రాయపూడి శ్రీనివాసరావు, తోట వాసు, గోవింద్, పొన్నగాని రాంభాస్కర్, కడియాల నరేష్, కొండలు, వెంకటేశ్వర్లు, బొబ్బూరి శ్రీనివాసరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నేడు భద్రాచలంలో సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపికలు

భద్రాచలం టౌన్, జూన్ 27(ప్రజాజ్యోతి):

శనివారం ఉదయము 8.00 గంటలకు జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహించబడును అని అథ్లెటిక్స్ కోచ్ గిరిప్రసాద్ తెలిపారు. ఈ ఎంపికలు 10, 12, 14 సంవత్సరాల లోపు బాల,బాలికలకు 60 మీటర్లు పరుగు పందెం, స్టాండింగ్ బ్రాడ్జామ్, లాంగ్ కిచౌలిన్ అంశాలలో ఎంపికలు ఉంటాయి అని, ఈ ఎంపికలలో ప్రతిభ చూపిన వారికి జులై ఆరవ తేదీ హనుమకొండలో జరుగు రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు పంపుతామని అన్నారు. జిల్లాలోని అథ్లెట్లు వివరాలకు 8522067157 సంప్రదించగలరని తెలిపారు



# ఈనెల 28న నేడు పి వై ఎల్ జిల్లా జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయండి

## జిక్కుల భరత్ పి వై ఎల్ రాష్ట్ర నాయకులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఖమ్మం జిల్లా జనరల్ కౌన్సిల్ జూన్ 27న (పగడాల వెంకన్న) నగర్ ఖమ్మం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది. నేడు అధికారంలోకి వచ్చే ముందు పాలకులు నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తామని ఉపాధి,అవకాశాలు కల్పిస్తామని,ఉద్యోగ క్యాలెండర్ ప్రకటిస్తామని యువతకు ఇచ్చిన హామీలను పాలకవర్గాలు విస్మరించారని పివైఎల్ రాష్ట్ర నాయకులు జిక్కుల భరత్ అన్నారు. ఖమ్మం నగరంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొనే మాట్లాడారు.కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని,యువతకు ఇచ్చిన హామీని విస్మరించరు,కుల మతాల మధ్య అంతరాలు పెట్టి యువతనే పేడదవోలు పట్టిస్తున్న పరిస్థితి నేడు కొనసాగుతున్నది. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగ




క్యాలెండర్ ప్రకటించి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందు.ఉద్యోగ నోటిఫికేషన్ ప్రకటించకపోవడం అనేది చాలా దుర్మార్గమైనది.రాష్ట్రంలో యువతకు మత్తులో మునిగి తేలుతూ డ్రగ్స్ కు అలవాటు పడి యువత మొత్తం కూడా చెడు అలవాట్లకు పాటుపడుతున్నారని, వారిని కాపాడాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వాలు మీద ఉన్నదాన్ని వారు అన్నారు ఇప్పటికైనా దేశంలో రాష్ట్రంలో లక్షలాదిమంది నిరుద్యోగులు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉన్నది ఇప్పటికైనా రాష్ట్రంలో కేంద్రంలో అధికారం ఉన్న ప్రభుత్వాలు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని రేపు జరగబోయే పి వై ఎల్ జిల్లా జనరల్ కౌన్సిల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలను చర్చించి భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించుకుంటామని వారన్నారు .కావున జనరల్ కౌన్సిల్లో యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్న జయప్రదం చేయాలని వారు కోరారు

ఈ కార్యక్రమంలో పి వై ఎల్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రమేష్ ధరణ్ నగర అధ్యక్ష కార్యదర్శులు అశోక్ రవీందర్ నాయకులు చందు శివలాల్ రవి పాల్గొన్నారు.

# సామ్రాజ్యవాద అధిపత్యం, దోపిడీ కోసమే అమెరికా దాడులు

- మతతత్వ రాజకీయాలు దేశ భవిష్యత్తుకు ప్రమాదం.
- హామీల అమలుకు విస్తృతంగా పోరాటాలు చేయాలి
- నిధులు లేక దివాళా తీసిన గ్రామ పంచాయతీలు
- స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి.

వైరా జూన్ 27 ప్రజాజ్యోతి:

అమెరికా సామ్రాజ్యవాద ఆధిపత్యం, ప్రపంచ సహజ వనరుల దోపిడీ కోసం యుద్ధాలను ప్రోత్సహించి అంతర్జాతీయంగా ఉద్రిక్తతలకు పెంచుతుందని, ఇరాన్ ను ధ్వంసం చేసి పశ్చిమాసియాపై ఆధిపత్యం సాదించి చమురు వనరులను దోచుకుని ప్రపంచంపై పెత్తనం చేయాలని అమెరికా కుట్ర చేస్తుందని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు విమర్శించారు. శుక్రవారం వైరా మండలం గన్నవరం గ్రామంలో సిపిఐ(ఎం) వైరా మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రారంభించి "పార్టీ రాజకీయ తీర్మానం" పాఠ్యాంశం బోధించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ అమెరికా, ఇజ్రాయిల్ దాడులకు ఇరాన్ బయపడి లొంగకుండా ఎదురుతిరిగి ఉధృతంగా దాడులు చేయడంతోపాటు, ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనలు జరగడంతో సామ్రాజ్యవాదులు కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్నారని అన్నారు. బిజెపి మతతత్వ రాజకీయాలు భారత దేశం భవిష్యత్తుకు పెను ప్రమాదంగా మారాయని, మతం ముసుగులో అదికారంలోకి వచ్చిన బిజెపి దేశ సంపదను కార్పొరేట్లకు దోచి పెడుతుందని, మతోన్మాదం పెంచుతూ రాజకీయాలు చేస్తున్న బిజెపిని ఓడించడమే ప్రధాన ఎజెండా పార్టీ శ్రేణులు పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలులో విఫలం చెందిందని, రుణమాఫీ, రైతు భరోసా అందరికి అందలేదని, ఇందిరమ్మ ఇండ్లు, కూలీలకు 12,000, మహిళలకు 2,500, పెన్షన్లు 4 వేలు ఇవ్వాలేదని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం రానున్న కాలంలో విస్తృతంగా పోరాటాలు చేయాలని అన్నారు. 18 నెలలుగా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపక పోవడం వలన నిధులు లేక గ్రామ పంచాయతీలు దివాళా తీసాయని, పారిశుధ్యం పనులకు డబ్బులు లేక గ్రామాలు విలవిల ఆడుతున్నాయని అన్నారు. సెప్టెంబర్ 30లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలి హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో పార్టీ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మధ్యాహ్నం "మతం- మతోన్మాదం" పాఠ్యాంశం జిల్లా అకడమిక్ సేల్ సభ్యులు బోడపట్ల రవీందర్ బోధించారు.బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నం చేస్తుందన్నారు. మతోన్మాదం రెచ్చగొడుతూ మనుషలను ఉన్మాదులుగా మార్చుతుందని, ముస్లింలు, క్రైస్తవులు, కమ్యూనిస్టులను దేశ ద్రోహులుగా, శత్రువులుగా సృష్టిస్తున్నారని అన్నారు. తూము సుధాకర్, మండల నాయకులు శీలం వెంకటరెడ్డి, కారుమంచి జయరావు, బాజోజు రమణ, చిత్తారు నాగరాజు, చిత్తారు లక్ష్మణ్, కిలారు శ్రీనివాసరావు, శీలం విష్ణువర్ధన్ రెడ్డి, బాణాల వెంకట్రావమ్మ, జగ్రీపోతుల




మతోన్మాదం, ప్రజల సమస్యలపై విసృతంగా రాజీలేని పోరాటాలు చేయాలని అన్నారు. రాజకీయ శిక్షణా తరగతులకు పార్టీ వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. తరగతులు ప్రారంభ సూచికగా పార్టీ జెండాను సీనియర్ నాయకులు వనమా చిన్న సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ వైరా డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు, పుష్పరాజ్యం, మేడా శారాబంది, గుడిమెట్ల మోహనరావు, సీనియర్ నాయకులు, పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య, నర్వనేని చిన్న సత్యనారాయణ, మాగంటి సుందరమ్మ, రుద్రాక్షుల వెంకటాచారి, కారుమంచి పాల్, కారుమంచి సుధాకర్, బాణాల కృష్ణమాచారి, గరిడేపల్లి సుబ్బారావు, షేక్ మజీద్ బి, షేక్ రేహానా, షేక్ బిలాల్, షేక్ జినిమియా, నల్లమోతు రాజాబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆపద మిత్ర, వాలంటీర్స్ అవగాహన సదస్సు

## కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక 46 డివిజన్ జూబ్లీ క్లబ్ నందు ఆపదమిత్ర వాలంటీర్స్ తో శుక్రవారం



అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ గత సంవత్సరం వచ్చిన మున్నేరు వరద కారణంగా ఎప్పుడు లేని విధంగా ఎన్నో కుటుంబాలు తీవ్ర అవస్థలు పడ్డాయని ఈసారి అటువంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు జాగ్రత్తలు చేపడుతుందని అందులో భాగంగా శుక్రవారం డివిజన్ పరిధిలో వర్షాకాలం వానలు అధికంగా కురిసి ఒకవేళ మళ్లీ మున్నేరు వరద ఉప్పొంగి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడితే తీసుకోవాల్సిన చర్యల గురించి ఆపద మిత్రులు మరియు డివిజన్ లోని వాలంటీర్స్ తో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం సూచనల ప్రకారం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సహాయకరంగా ఉండాలని వాలంటీర్లకు సూచించారు. ఆపద మిత్రులు వరదల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో శిక్షణ తీసుకొని సిద్ధంగా ఉన్నారని వివరించారు . ఈ కార్యక్రమంలో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం సభ్యులు పాల్గొని ప్రజలు ఒకవేళ వరదలు వచ్చినచో ప్రాణ రక్షణకు అదే విధంగా ఆస్తి రక్షణకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలో ఏ విధమైన జాగ్రత్తలు పాటించాలో సవివరంగా వివరిస్తూ చూపించారు. అదేవిధంగా అధికారులకు వర్షాకాలం దృశ్యా మురుగునీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న కాలువలని శుభ్రపరచాలని, విద్యుత్ తీగలకు తాకుతూ ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని కార్పొరేటర్ సూచించారు. ప్రజారోగ్యం దృశ్యా ఫాగింగ్ మరియు బ్లీచింగ్ అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరదల ప్రత్యేక అధికారి టిపియస్ తేజస్విని, టిపిబిఓ ప్రవీణ్, వార్డ్ ఆఫీసర్ ఉపేందర్, జవాన్ శ్రీనివాస్ , ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# డిగ్రీ పరీక్ష ఫలితాలలో శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

భద్రాచలం టౌన్,జూన్ 27(ప్రజాజ్యోతి):

కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన 6వ సెమిస్టర్ డిగ్రీ పరీక్ష ఫలితాలలో







భద్రాచలం పట్టణానికి చెందిన శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యంత మెరుగైన ప్రతిభను కనబరిచారు.ఉత్తమ ఫలితాలు సాధించిన 6వ సెమిస్టర్ విద్యార్థుల్లో ప్రథమ స్థానంలో జెట్టిబోయిన స్నేహలత 9.01 బి.యస్.సి. (యమ్ పి.సియస్), ద్వితీయ స్థానంలో చిటికెన సాగరిక 8.59 (బి.కామ్), తృతీయ స్థానంలో భవనం అరవింద్ రెడ్డి 8.46 బి.యస్.సి. (బి. జడ్. సి), ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు,ఓగిరాల సోనీ సరయు 8.59 (యం సి సియస్), డి. అఖిల 8.13 (బి. జడ్ సియస్), ఎమ్. మౌనిక 8.03 (బి జడ్ సియస్), పి కావ్య 7.92 (బి జడ్ సి ఎస్), గాలిబోయిన ప్రియాంక 8.50 (బి. కామ్), గుడిపల్లి హేమలత 8.44 (బి. కామ్), బారి అనూష 8.39 (బి. కామ్), కర్ణం మౌనిక 8.23 (బి. కామ్), మాధవరపు పవన్ సాయి కృష్ణ 8.09 (బి. కామ్), సోడి. సన్నీ 7.91 (బి. కామ్) తదితర విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టరులు కందుల రవికుమార్, సిద్దార్థ శ్రీనివాసరావు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలాజీ సింగ్, వైస్ ప్రిన్సిపాల్ డి.నరేష్ కుమార్, అకడమిక్ ఇంచార్జ్ బి.రఘు, అధ్యాపక,అద్యపకేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

# సమగ్రకుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలి

భద్రాచలం టౌన్, జూన్ 27(ప్రజాజ్యోతి):

సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని శుక్రవారం మండల తహశీల్దార్ డి.జగదీశ్వర ప్రసాద్ కి టీఎస్ యుటిఎఫ్ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి,



జిల్లా కార్యదర్శి ఎస్.విజయ్ కుమార్ మాట్లాడుతూ గత సంవత్సరం నవంబర్ నెలలో ప్రభుత్వ ఆదేశానుసారం మండలంలో 25 మంది ఉపాధ్యాయులు సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్నారని, ఆ సమయంలో 5 రోజులు ప్రభుత్వ సెలవు దినాలలో పనిచేసిన కాలానికి గాను సీసీల్స్ మంజూరు నిమిత్తం అవసరమైన అటెండెన్స్ సర్టిఫికెట్ లను ఇప్పించాలని మండల తాసిల్దార్ ని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొమరం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రమేష్ చంద్, సీనియర్ నాయకులు రాజా శ్రీనివాస్, మండల కార్యదర్శి సైదులు, సీనియర్ ఉపాధ్యాయులు శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన ఆ పరేషన్ల కి నెలవు గా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి

కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 27 ప్రజా జ్యోతి

పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో గత ఇరవై రోజుల క్రితం పాల్వంచ మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన చైతన్య ప్రకాష్ అనే వ్యక్తి తాపి పనులు చేస్తూ మూడవ అంతస్తు నుండి జారీ కింద పడగా దవడ బొక్క చితికి విరిగిపోయింది. దీంతో చైతన్య ప్రకాష్ చికిత్స నిమిత్తం పాల్వంచ ఆసుపత్రి కి రాగా డా వంశీ కృష్ణ పరిశీలించి ఆపరేషన్ చేసి విరిగిన దవడ బొక్కను శస్త్రచికిత్స చేసి ప్లేట్స్ పెట్టి అతికించి భవిష్యత్తులో నమలడానికి ఇబ్బంది లేకుండా పూర్తి స్థాయిలో చికిత్స అందించారు. శుక్రవారం దవడకి పెట్టిన అర్చ్ బార్స్ తీసేసి పరీక్షించి ఇంటికి పంపించారు. ప్రభుత్వ ఆసుపత్రి లో ఇంత మంచి చికిత్స చేసినందుకు చైతన్య పాల్వంచ వైద్యులకు,వైద్య సిబ్బంది కి ధన్యవాదాలు తెలిపారు ,జిల్లాలో ఇలాంటి ఆపరేషన్ ప్రభుత్వ ఆసుపత్రి లో చేయడం అరుదు అని చెప్పవచ్చు, సుమారు లక్ష రూపాయలు విలువైన ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేసి రోగిపై భారం పడకుండా ఇతర ప్రాంతాలకు పంపకుండా స్థానికంగానే చికిత్స చేసిన వైద్యుడు డా వంశీ కృష్ణ , ఆసుపత్రి సూపరింటెండెంట్ డా రామ్ ప్రసాద్ , పాల్వంచ ఆసుపత్రి సిబ్బంది ని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివ రావు,జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్, డీసి హెచ్ ఎస్ రవి బాబు అభినందించారు.

# ధర్మ సంరక్షణ కోసమే వేద విద్య

## మహంత్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి త్వరలో మరో నాలుగు పాఠశాలలు

**జహీరాబాద్, జూన్ 27( ప్రజా జ్యోతి న్యూస్ )**
ఝురాసంగం సనాతన ధర్మ సంరక్షణ కోసమే వేద విద్యాలయాలను కొనసాగిస్తున్నామని, తల్లిదండ్రులు వారి పిల్లలకు వైదిక, హిందూ సాంప్రదాయ, ధర్మాలను నేర్పించాలని బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతులు వైరాగ్య శిఖా మణి అవధూత గిరి మహారాజ్, మహంత్ డాక్టర్. సిద్దేశ్వరానందగిరి మహారాజ్ అన్నారు. శుక్రవారం ఆశ్రమ వైదిక పాఠశాలలో 2025 సంవత్సరానికి మొదటి విడతగా 35





ఎంపికైన విద్యార్థులకు లింగ దీక్ష, చేసి విద్యా సంవత్సరాన్ని ప్రారంభించారు. అన్ని వర్గాల వారికి వేద విద్యను అందిస్తున్నామన్నారు. పిల్లలకు వైదిక హిందూ సాంప్రదాయాలు, ధర్మాలను నేర్పించడం ద్వారానే భవిష్యత్ తరాలకు సనాతన ధర్మాన్ని అందించగలం" అని ఆయన పేర్కొన్నారు. ఇది కేవలం అక్షర జ్ఞానం మాత్రమే కాకుండా, ధార్మిక విలువలను, సంస్కృతిని పరిరక్షించే ఒక బృహత్తర యజ్ఞమని సిద్దేశ్వరానందగిరి మహారాజ్ వివరించారు. త్వరలో నారాయణఖేడ్, బుదేరా, హైదరాబాద్ తదితర ప్రాంతాలలో వైదిక పాఠశాలలను ప్రారంభించి, వేద విద్యను మరింత మంది చిన్నారులకు వేద జ్ఞానం అందించే ప్రణాళికలున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, నందిని శ్రీ గిరి మాత, తెలుగు రాష్ట్రాల భక్తులతో పాటు మహారాష్ట్ర కర్ణాటక కు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కావడంతో ఆశ్రమ పరిసరాలు సందడిగా మారాయి.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం : చిట్కుల శివారెడ్డి

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం

**గజ్వేల్ ప్రజాజ్యోతి జూన్ 27:**
కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిట్కుల శివారెడ్డి అన్నారు శుక్రవారం గజ్వేల్ లో కాంగ్రెస్ పార్టీ శివారెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ పార్టీకే సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా అమలు చేస్తూ ప్రజల ఆదరణ అభిమానాలు పొందుతున్న కాంగ్రెస్ పార్టీ



గజ్వేల్ నియోజక వర్గంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు, ప్రజా నాయకుడు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో సిద్దిపేట జిల్లా మొత్తం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగిస్తుందని అన్నారు,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం భారత దేశంలో అగ్రగామిగా నిలుస్తుందని, యువతకు ఉద్యోగాలు కల్పించడం,రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,రైతు భరోసా నిధులు పంపిణీ,సన్న వడ్లకు 500 బోనస్,200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ బిల్,సన్న బియ్యం పంపిణీ ఇలా ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజాదరణ పొందుతున్న కాంగ్రెస్ పార్టీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని అన్నారు.

# అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు

## – డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి

**జగదేవపూర్: జూన్ 27(ప్రజాజ్యోతి)**
ప్రజా పాలనలో నిరుపేదలందరికీ సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లు అందిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే జిల్లా డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పీర్లపల్లి, మందాపూర్, దౌలాపూర్, పలుగుగడ్డ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గజ్వేల్ ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పి పేదలకు ఎక్కడ ఇల్లు నిర్మించి ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ



మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అదే విధంగా రైతు రుణమాఫీ చేయడంతో పాటు రైతు భరోసా అందించి రైతు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందన్నారు. ఇండ్ల నిర్మాణం చేసుకునే ప్రతి పేదోడికి ఇల్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్నారని తెలిపారు. ఎక్కడైనా ఇల్లు వచ్చిన లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోకపోతే అర్హులైన నిరుపేదలకు వాటిని బదిలీ చేసి నిర్మించుకునేలా చేస్తామన్నారు. ప్రతిపక్ష హోదా ఉన్న మాజీ సీఎం కేసీఆర్ ప్రజలను కలవకపోవడం వారి బాధలను సమస్యలను తెలుసుకోకపోవడం విచారకరమన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సమస్యలను తీర్చే కాంగ్రెస్ నాయకులను సర్పంచులుగా ఎంపీటీసీలుగా గెలిపించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాంరెడ్డి, ఎంపీ ఓ ఖాజా మొయినుద్దీన్, ఏవో వసంతరావు, హౌసింగ్ ఏఈ విశాఖ, మాజీ ఎంపిటిసి మహేందర్ రెడ్డి, కరుణాకర్, బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు మధుసూదన్ రెడ్డి, నరసింహారెడ్డి, అజీజ్, రాము, గాల్ రెడ్డి, చిరంజీవి, నర్సింలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మిక సంఘం నాయకుడు మృతి


**నడిగూడెం ,జూన్ 27, ప్రజా జ్యోతి:**
నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన గీత కార్మిక సంఘం నాయకులు కుక్కడపు పున్నయ్య(76) గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. పున్నయ్య మృతి పట్ల గీతా కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు,జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూత్కూరు వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రణబోతు రామిరెడ్డి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం తెలిపి నివాళులర్పించారు.



# ఆవుల రాజిరెడ్డిని విమర్శించే స్థాయి మండల నాయకులది కాదు

- **తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది బిఆర్ఎస్**
- **గత పది సంవత్సరాలలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ అని బిఆర్ఎస్**
- **కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఆరోపణలు**
- **సునీత రెడ్డికి రాజకీయ బిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ**
- **మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాసరావు**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 27:**
నిస్వార్థ ప్రజా సేవకుడు ఆవుల రాజిరెడ్డిని పదవి లేకుండా గత ఐదు ఆరు సంవత్సరాలుగా ప్రజాసేవ చేస్తూ గ్రామాల్లో దేవాలయకులకు శుభాలకు అశుభాలకు సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని నిస్వార్థ సేవ చేస్తుంటే వారిని విమర్శించే నైతిక హక్కు కౌడిపల్లి మండల బిఆర్ఎస్ నాయకులకు లేదని స్థాయిని మించి ఎవరు మాట్లాడారు గుర్తు ఎరగాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాసరావు ఆరోపించారు. శుక్రవారం మండల పరిధిలోని ధర్మసాగర్ గేటు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడారు. ఒక వ్యక్తిని విమర్శించే ముందు తమ స్థాయిని గుర్తుపెట్టుకోవాలని బిఆర్ఎస్ నాయకులను ఎద్దేవా చేశారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ధనిక రాష్ట్రాన్ని ఈరోజు బీద రాష్ట్రంగా చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది అన్నారు. ఆవుల రాజిరెడ్డి నర్సాపూర్ నియోజకవర్గానికి ఆపద్బాంధవుడుల అట్టడుగున ఉన్న కాంగ్రెస్ పార్టీని నెంబర్ వన్ స్థానానికి తెచ్చిన గొప్ప నాయకుడని అలాంటి మహోన్నతమైన వ్యక్తిని విమర్శించడం సరికాదన్నారు. చెల్లని రూపాయి అని సునీత రెడ్డిని విమర్శించిన బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఎలా కట్టబెట్టిందని దుయ్యబట్టారు. సునీత రెడ్డికి రాజకీయ బిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తుంచుకోవాలన్నారు. సమావేశాలలో మైకులు లాక్కోవడం కత్తెరలు గుంజుకోవడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలవదని అది కేవలం బిఆర్ఎస్ నాయకులకు అలవాటైందని ఎద్దేవా చేశారు. గడిచిన 10 ఎండ్లలో ఏ ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇయ్యని బిఆర్ఎస్ ప్రభుత్వం గురించి గొప్పలు చెప్పడం సిగ్గుచేటు అన్నారు .స్వయంగా సర్పంచులు నష్టపోయామని పలుమార్లు నిరసనకు దిగినప్పటికీ నేడు వాళ్ళ మనస్సాక్షిని చంపుకొని ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తుందన్నారు జిల్లాలో 9,000 ఇందిర ఇండ్లు మంజూరయ్యాయని. వాటికి మొదటి దశ బిల్లు విడుదలైందన్నారు. ప్రస్తుతం 3500 ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు 9



రోజులలో 9,000 కోట్ల రైతు భరోసా ను వేసి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించింది అన్నారు. అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీకి తెలుసునని పబ్లిక్ సిటీ చేసుకోవడం బిఆర్ఎస్ పార్టీ నైజం అని అన్నారు. నిస్వార్థ నాయకుడు మదన్ రెడ్డి కాదని చెల్లని రూపాయికి టికెట్ ఇచ్చి కెసిఆర్ ను నమ్మిన మదన్ రెడ్డిని విస్మరించారని అన్నారు. కెసిఆర్ అప్పట్లో మంత్రి పదవి ఇచ్చి ఉంటే నేడు వారి పరిస్థితి ఏంటి అని బిఆర్ఎస్ పార్టీ పెట్టకపోతే హరీష్ రావు పొజిషన్ ఏ విధంగా ఉండేదని అన్నారు. నాడు సామాన్య కార్యకర్తలుగా ఉన్న వారు నేడు కోట్లకు పరిగెత్తారని తెలంగాణ రాష్ట్ర%శీ% పేరుతో సర్వం దోపిడీ చేశారని ధ్వజమెత్తారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని సర్పంచ్ ,ఎంపీటీసీ, జెడ్పిటి స్థానాలు క్వీన్ స్లీప్ చేస్తామని అన్నారు. మండల నాయకులు స్థాయిని మించి కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. బిఆర్ఎస్ పాలనలో మట్టి మాఫియా, భూమాఫియా ఇలా ఎన్నో అక్రమ సంపాదనలు సంపాదించి తెల్ల బట్టలు ధరించి నేడు నీతులు చెప్తే నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఫోన్ ట్యాపింగ్ చేసే నీచమైన అలవాటు ఉందన్నారు. నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఓడిన నైతికంగా మేమే గెలిచామని అన్నారు బిజెపితో కుమ్మక్కై అడ్డదారిలో గద్దెనెక్కారన్నారు. బీసీ బంధు దళిత బంధు అని బిఆర్ఎస్ నాయకులకు కట్టబెట్టారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని రాబందుల్లాగా దోచుకుతిని నేడు నీతులు మాట్లాడతారా. టిఆర్ఎస్ నాయకుల్లారా స్థాయిని మించి మాట్లాడితే ఖబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ,జిల్లా పార్టీ జనరల్ సెక్రెటరీ సయ్యద్ పాషా, మండల జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ రెడ్డి,మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు కోర్ర శ్రీనివాస్ నాయక్ ,సీనియర్ నాయకులు అనుమవోల్ల రాములు,సత్యగౌడ్ బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,వీర గౌడ్,చార్ల శ్రీనివాస్ గౌడ్,రాజు,బాల గౌడ్,పామ్ శేఖర్,సారా లక్ష్మీనారాయణ గౌడ్, పద్మ బలరాజ్, దేవులపల్లి గ్రామ అధ్యక్షుడు కొడపాక లక్ష్మణ్ ,ఉపాధ్యక్షులు క్యాడం శ్రీనివాస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామాంజనేయులు,సలాఉద్దీన్, పర్వతాలు,శంకర్ నాయక్,సత్యనారాయణ ,పోచయ్య, తదితరులు పాల్గొన్నారు

# హుస్నాబాద్‌లో మంత్రులకు అడుగడుగున జననీరాజనం

- **50 పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రం ప్రారంభం**
- **150 పడకల ఆసుపత్రి నిర్మాణంకు శంకుస్థాపన**
- **హుస్నాబాద్ నుండి కొత్తపల్లి నాలుగు వరుసల రహదారికి శంకుస్థాపన**
- **హుస్నాబాద్ కు 50 సీట్ల మెడికల్ పీజీ సెంటర్ మంజూరు**
- **హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్న మంత్రులు**

**హుస్నాబాద్, జూన్ 27 (ప్రజా జ్యోతి):**
హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు శుక్రవారం పర్యటించారు. హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. హుస్నాబాద్ నియోజకవర్గ చిరకాల స్వప్నం అయిన 50 సీట్లు తో కూడిన మెడికల్ పీజీ సెంటర్ ను మంత్రి దామోదర రాజనర్సింహ మంజూరు చేశారు. హుస్నాబాద్ కి పీజీ మెడికల్ సెంటర్ మంజూరు పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. పీజీ మెడికల్ సెంటర్ వల్ల హుస్నాబాద్ హాస్పిటల్ హబ్ గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తారు. అంతకుముందు హుస్నాబాద్ నియోజకవర్గం బస్వాపూర్ గ్రామానికి చేరుకున్న మంత్రులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నేతలు ఘన స్వాగతం పలికారు. బస్వాపూర్ నుండి హుస్నాబాద్ వరకు 15 కిలోమీటర్ల వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆద్యంతం జరిగిన ర్యాలీ మంత్రుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. హుస్నాబాద్ వీధుల గుండా సాగిన ర్యాలీ హాస్పిటల్ వరకు జరిగింది.

**పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన:**

హుస్నాబాద్ లో 82 కోట్ల రూపాయలతో 150 పడకల ప్రభుత్వం వైద్యశాలకు మంత్రులు శంకుస్థాపన చేశారు. అనంతరం 11.50 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన 50 పడకల మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. హాస్పిటల్ లో నూతనంగా నిర్మించిన ఆపరేషన్ థియేటర్, ఐసీయూ, ఎన్ బిఎస్ యూ, ఓపీ బ్లాక్, పోస్ట్ నెటల్ వార్డు, ఫార్మసీ, ల్యాబ్, ప్రసూతి విభాగాలకు ప్రారంభించారు. 77.20 కోట్ల రూపాయలతో కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు ఉన్న రెండు వరుసల రహదారిని నాలుగు వరుసల రహదారిగా అభివృద్ధి పరుచుటకు (ప్యాకేజీ –2) కు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ లు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ బాలుర ఉన్నత



పాఠశాలలో జరిగిన సభలో పాల్గొని మాట్లాడారు. అనంతరం హుస్నాబాద్ నియోజకవర్గంలో మహిళా సంఘాలకు మంజూరైన 71.30 కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు చెక్కులను అందిస్తుందని రాష్ట్ర మంత్రులు వెల్లడించారు.

**హుస్నాబాద్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం: మంత్రి పొన్నం ప్రభాకర్**

చిరకాలంగా ఎదురు చూస్తున్న హుస్నాబాద్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కేబినెట్ మంత్రుల సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి చేసుకుంటున్నామని శాతవాహన యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ కాలేజి తరగతులు హుస్నాబాద్ లో ఈ సంవత్సరం నుండి ప్రారంభం అవుతున్న సందర్భంగా సంతోషాన్ని వ్యక్తం చేశారు. 82 కోట్ల రూపాయలతో 150 పడకల ఆరోగ్య కేంద్రానికి, 77.20 కోట్ల రూపాయలతో రాజీవ్ రహదారి కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు రెండు వరుసల రహదారుల నుండి నాలుగు వరుసల రహదారి కి ఫేజ్ 2 కు శంకుస్థాపన చేసుకున్నామన్నారు. 11.50 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన 50 పడకల మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించుకున్నామని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. తనని గెలిపించిన హుస్నాబాద్ గౌరవాన్ని పెంచుతున్నాని హుస్నాబాద్ ను అభివృద్ధిలో అన్ని రంగాల్లో ముందుంచుతానన్నారు. హుస్నాబాద్ కి వచ్చిన మంత్రులు హుస్నాబాద్ అభివృద్ధికి అభయం ఇవ్వాలని కోరారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు అభివృద్ధి, ఇంజినీరింగ్ కాలేజీ, టూరిజ్ ప్రాజెక్ట్ లు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయనీ తెలిపారు.

**హుస్నాబాద్ కు 50 సీట్ల మెడికల్ పీజీ సెంటర్: వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

హుస్నాబాద్ కు 50 సీట్ల మెడికల్ పీజీ సెంటర్ ను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు. తెలంగాణ గొంతు తెలంగాణ హక్కును పార్లమెంట్ లో యావత్ దేశానికి వినిపించిన వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని కొనియాడారు. గత 16 నెలల్లో హుస్నాబాద్ అభివృద్ధి ను చూస్తే పొన్నం ప్రభాకర్ ఏ ఒక్క శాఖ ను వదలరు నా హుస్నాబాద్ అని అభివృద్ధిని ఇక్కడికి తీసుకొస్తారని తెలిపారు. నా ప్రజల ఆరోగ్యం నా బాధ్యత నా ప్రభుత్వం బాధ్యత అని హుస్నాబాద్ కు పొన్నం ప్రభాకర్ హాస్పిటల్ తెచ్చారన్నారు. సమాజంలో మార్పు రావాలంటే విద్య,



వైద్యం, నైపుణ్యం ఉండాలన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో 16 నర్సింగ్ కాలేజీలు మంజూరు చేశామని అంతర్జాతీయ స్థాయిలో మన ఆడ బిడ్డలు నర్స్ లు, డాక్టర్ లు ఉండాలని కోరుకున్నారు. ఒకప్పుడు హుస్నాబాద్ నక్సల్ ప్రాంతం, కమ్యూనిస్ట్ ప్రాంతం కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రాంతంగా మారిందని తెలిపారు. గత 50 సంవత్సరాల్లో ప్రభుత్వ ఆసుపత్రిలో బెడ్ల సంఖ్య పెరగలేదు కాని ఇప్పుడు అదనంగా మాత శిశు హాస్పిటల్ లో కలిసి 250 పడకలు వచ్చాయని హుస్నాబాద్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

**తెలంగాణ ను అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు తీసుకెళ్తున్నాం: వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**


రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం నుండి ఆర్థిక విధ్వంసం ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నామని తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తున్నామని తెలంగాణ ను అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు తీసుకుపోతున్నామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం వ్యవసాయం కోసం లక్ష కోట్లు ఖర్చు చేసిందని 40 వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాలో వేసిందని పేర్కొన్నారు. నెల రోజుల్లో సిద్దిపేట జిల్లాలో ముఖ్యమంత్రి చేత ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయిల్ ఫామ్ పంట వల్ల రైతులు ఆర్థికంగా స్థిరత్వం ఉంటుందని తెలిపారు. తెలంగాణ భూములు ఎడారి భూములు కాదని పంటలు పండే పుణ్యభూమి దక్కన్ పీఠభూమి గా అభివర్ణించారు. హార్టికల్చర్ పంటలు పండించాలని ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని పేర్కొన్నారు. హుస్నాబాద్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

**హుస్నాబాద్ అభివృద్ధికి అండగా ఉంటాం: రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి**

హుస్నాబాద్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కొనియాడారు.77 కోట్లతో హుస్నాబాద్ నుండి సుందరగిరి వరకు ఫేజ్ 2 కింద రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామన్నారు. సుందరగిరి నుండి కొత్తపల్లి వరకు 80 కోట్లతో నాలుగు వరుసల రహదారికి వారం రోజుల్లో మంజూరు అవుతుందని దానికి పది రోజుల్లో పనులు ప్రారంభం అయ్యేలా చూస్తామన్నారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించామన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు వేగంగా పూర్తి చేసి త్వరలోనే పంట పొలాలకు సాగు నీరు అందిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రజలు కలలు కన్నా హుస్నాబాద్ అభివృద్ధికి మేము తమంత అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ హేమావతి, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## మంజీరా డ్యామ్‌కు పగుళ్లు..!

ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన హామీ ఇచ్చారు. ఈ వదంతుల నేపథ్యంలో రాహుల్ బొజ్జా శుక్రవారం నేరుగా మంజీరా బ్యారేజీని సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించారు. డ్యామ్ నిర్మాణాన్ని, దాని పటిష్టతను అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, డ్యామ్ భద్రతపై నిపుణులతో కూడిన సేఫ్టీ కమిటీ ఇచ్చిన నివేదికలో ఎక్కడా పగుళ్ల ప్రస్తావన లేదని తేల్చి చెప్పారు. ప్రతి ఏటా వర్షాకాలానికి ముందు డ్యామ్‌కు చిన్నపాటి మరమ్మతులు చేపట్టడం సాధారణ ప్రక్రియ అని రాహుల్ బొజ్జా వివరించారు. ప్రస్తుతం జరుగుతున్నవి కూడా అలాంటి సాధారణ మరమ్మతులే తప్ప, డ్యామ్‌కు ఎటువంటి ప్రమాదం వాటిల్లలేదని ఆయన పేర్కొన్నారు.



## ఏనుగుల బీభత్సం

శబ్దానికి భయపడి ఓ ఏనుగు అటూ ఇటూ పరుగులు పెట్టడంతో చుట్టుపక్కల ఉన్న భక్తులు భయాందోళనకు గురయ్యారు. ప్రాణ భయంతో భక్తులు పరుగులు తీయగా తొక్కిలసలాటకు దారి తీసింది. అయితే, చివరకు మావటి ఆ బయపడిన ఏనుగును అదుపులోకి తేవడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. అహ్మదాబాద్‌లో జరుగుతున్న జగన్నాథుడి యాత్రలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ సమయంలో పెద్ద శబ్దాలకు మూడు ఏనుగులు అదుపు తప్పాయి. అందులో ఓ ఏనుగు భక్తుల మీదకు దూసుకురావడంతో భయాందోళనతో అక్కడ ఉన్న ప్రజలు పరుగులు తీశారు. ఏనుగులను చూసిన వెంటనే ప్రజలు అప్రమత్తమై వాటికి దారి ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఆలయం ప్రాంగణంలో జరిగిన తొక్కిసలాటలో కొందరు భక్తులు గాయపడ్డారని సమాచారం. అహ్మదాబాద్ రథయాత్ర మార్గంలో ఖాడియా ప్రాంతం ఉంది. ఏనుగులు అదుపు తప్పిన సోషల్ మీడియాలో వీడియో వైరల్ అయింది. డీజే శబ్దానికి ఒక ఏనుగు భయపడి పరిగెత్తడం ప్రారంభించింది. ఆ ఏనుగును చూసి మిగిలిన రెండు ఏనుగులు పరుగులు తీశాయి. యాత్రలో మరికొన్ని ఏనుగులు ఉన్నాయని, అవి సక్రమంగానే ఉన్నాయని సమాచారం. మొత్తం ఏనుగుల్లో మూడు ఏనుగులు ఖాడియా వీధుల్లో పరిగెత్తడంతో భక్తుల మధ్య తొక్కిసలాటకు దారితీసిందని తెలిపారు. ఖాడియా వీధుల్లో ఏనుగులు అదుపుతప్పడం, దాంతో భక్తుల మధ్య తొక్కిసలాట జరిగిన ఘటనలో ముగ్గురు నుంచి నలుగురు భక్తులు గాయపడినట్లు సమాచారం. వారిలో ఒకరు మీడియా ప్రతినిధి ఉండగా, మిగతా వారు భక్తులు. అదృష్టవశాత్తూ ఎవరికీ తీవ్ర గాయాలు కాలేదని... ఏనుగులు భక్తుల దగ్గరకు



వచ్చేలోపు వారిని రక్షించారు. జగన్నాథ యాత్రలో ముందుగా గజరాజులు నడుస్తాయి. వారితో పాటు మావటి, అటవీ శాఖ అధికారులు ఉంటారు. అయితే భారీ శబ్దాలతో ఏనుగులు అదుపు తప్పి అటూ ఇటూ పరుగులు తీశాయి. వెంటనే అటవీ శాఖ అధికారులు, మావటి అప్రమత్తమయ్యారు. బృందం వద్ద ట్రాంక్విలైజర్‌తో పాటు ఇతర కంట్రోల్ చేసే పరికరాలు ఉన్నాయి. వారు వెంటనే ఏనుగులను అదుపులోకి తేవడంతో దాదాపు 15 నిమిషాల పాటు రథయాత్ర తిరిగి ప్రారంభమైంది. గాయపడిన వారిని 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. ఉదయం 6 గంటలకే హారతి కార్యక్రమంతో రథయాత్రకు సంబంధించిన పూజలు మొదలవుతాయి. మధ్యాహ్నం 2.30 నుంచి 3.30 వరకు "చెహరా పహారా" ఆచారం పాటిస్తారు. రథయాత్రలో ముఖ్యమైన ఆచారం ఇది. చెహరా పహారా అంటే స్థానిక భాషలో ఊడ్చటం అని అర్థం. జగన్నాథుడితో పాటు, బలభద్రస్వామి, సుభద్ర రథాల ముందు పూరీ రాజు బంగారుచీపురుతో శుభ్రం చేస్తాడు. ఈ ప్రక్రియ పూర్తైన తర్వాత రథయాత్ర ప్రారంభమవుతుంది. భక్తులు ఉత్సాహంగా రథయాత్రలో పాల్గొంటారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967